ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 327, పేజీలు : 12 వెల : 6.50

బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్ది రెడ్డి 3లో

'అయోధ్య' వేడుకలకు వామపక్షాలు దూరం 9లో

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

**అందుకే క్రీడలు, వ్యాయామాన్ని ప్రోత్సహిస్తున్నాం**

**'ఆడుదాం ఆంధ్ర' మెగా ఈవెంట్‌ను ప్రారంభించిన సిఎం జగన్**

**గుంటూరు జిల్లా నల్లపాడులో ఉత్సాహభరితంగా సాగిన క్రీడలు**

**దశలవారీగా అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమం: సిఎం**



మంగళవారం క్రీడాజ్యోతిని ప్రదర్శిస్తున్న సిఎం జగన్, మంత్రి రోజ



**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం క్రీడలు, వ్యాయమాన్ని ప్రోత్సహిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. 'ఆడుదాం ఆంధ్రా' పేరిట దేశంలో అతి పెద్ద ఆటలు,క్రీడల పోటీ( మెగా టోర్నమెంట్)నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమం ద్వారా రెండు ప్రధాన ఉద్దేశాలను అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ప్రతి ఊర్లోను వ్యాయమం, క్రీడలు ప్రతి మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.ఆరోగ్యం సరిగ్గా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడల అవసరం ఎంతో ఉందన్నారు.క్రమం తప్పకుండా వ్యాయమం చేస్తే రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంటాయన్నారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు. క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడాప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు ≫2



విజయవాడలో మంగళవారం ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం 2లో

**ఆందోళన కొనసాగించాలని నిర్ణయం, సంక్రాంతి తరువాత మళ్లీ చర్చలు!, నేడు ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడి**



## పిసిసి చీఫ్‌గా షర్మిల?

**జనవరి 1న ప్రకటించే అవకాశం**

**వైఎస్సార్‌టిపి విలీనంపై కూడా అదే రోజు ప్రకటన**

**నేడు సోనియా, రాహుల్, ఖర్గేతో రాష్ట్ర కాంగ్రెస్ నేతల భేటీ**

**హైదరాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను నియమించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. దీనికి సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే తెలంగాణలో పాగావేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఏపిపై దృష్టిసారించింది. అందులో భాగంగానే ఏపిలో పరిస్థితులపై దృష్టిసారించింది. తన ఉనికిని కాపాడుకోవడంతో పాటు సత్తాచాటాలని ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అంతేకాకుండా వచ్చే లోకసభ ఎన్నికల్లో సత్తాచాటడమే లక్ష్యంగా వ్యూహరచన చేస్తుంది. దక్షిణ భారతదేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ మినహాయించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఉంది. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. కేరళ, తమిళనాడులో ఇండియా కూటమికి సంబంధించి పార్టీలు ఉన్నాయి. ఏపిలోనే పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. రాష్ట్ర విభజన ముందు హస్తం హవా కొనసాగగ, ప్రస్తుతం దారుణంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో కొంత మేరకు మార్పు తీసుకుని వచ్చేందుకు, వైఎస్ వారసురాలిగా షర్మిలకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇప్పటికే జాతీయ స్థాయిలో పలు సంస్థాగతంగా మార్పు తీసుకుని రాగా, ఇటీవల ఇంచార్జ్‌లను మార్చారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఇంచార్జ్‌గా మణికంఠాకూర్‌ను నియమించారు. తాజాగా షర్మిలను ఏపి అధ్యక్షురాలుగా నియమించి ఏపిలో అధికారం హస్తగతం చేసుకోవాలని చూస్తుంది. కాగా బుధవారం ఏపి కాంగ్రెస్ నేతలతో ఏఐసిసి సమావేశం నిర్వహించనుంది. సోనియాగాంధీ, ఏఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గేతో పాటు రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్, ఏపికి సంబంధించి పిసిసి చీఫ్ రుద్రరాజు, కొత్త ఇంచార్జ్ మణికం ఠాకూర్‌తో పాటు పలువురు నేతలో సమావేశం కానున్నారు. వచ్చే ఎన్నికలపై చర్చించనున్నారు. అయితే ఏపిలో నేతలతో చర్చించి, ఆ తరువాత షర్మిల విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. వైఎస్ వారసురాలిగా షర్మిలను వాడుకోవాలని కాంగ్రెస్ భావిస్తుంది. అయితే షర్మిల మాత్రమే తెలంగాణవైపు మొగ్గు చూపుతుంది. అంతేకాకుండా వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ విలీన ప్రకటన వెలువడనుంది. కొత్త సంవత్సరం రోజునే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంపై ఇప్పటికే షర్మిలతో చర్చించినట్లు తెలిసింది. విలీన, అధికారికంగా ప్రకటనలు వెలువడటమే మిగిలి ఉంది.

**షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే స్వాగతిస్తాం: అధ్యక్షులు రుద్రరాజు**

వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించబోతున్నారన్న వార్త ఏపిలో హల్‌చల్ సృష్టిస్తుంది. ఈ నేపథ్యంలో ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పందించారు. షర్మిల ఏపి కాంగ్రెస్‌లోకి వస్తే ఆహ్వానిస్తామన్నారు. పార్టీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము శిరసావహిస్తామన్నారు.

## టిటిడి ఉద్యోగులకు రేపు ఇళ్ల స్థలాలు

**జార్ఖండ్ దేవఘర్‌లో వెంకన్న ఆలయం**

**ఫిబ్రవరిలో మఠాధిపతులు, పీఠాధిపతులతో సదస్సు**

**జీయంగార్ల మఠాలకు ఆర్థిక సహకారం పెంపుదల**

**కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులకు రూ.20వేలు వేతనం**



మంగళవారం అన్నమయ్య భవన్‌లో టిటిడి బోర్డు సభ్యుల సమావేశ దృశ్యం

**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలను, దర్శనభాగ్యాన్ని జార్ఖండ్ రాష్ట్ర ప్రజలకు చేరువచేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఆధ్యాత్మిక క్షేత్రం జార్ఖండ్‌రాష్ట్ర ప్రభుత్వం దేశఘర్‌లో ఆ ప్రభుత్వం కేటాయించిన వంద ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు టిటిడి ఆమోదించింది. మొదటిదఫాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న 3,518మంది ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు 28వతేదీ గురువారం పంపిణీ చేయడానికి పాలకమండలి నిర్ణయించింది. శ్రీవారి దర్శనం కోసం సుదూరప్రాంతాలనుండి తిరుపతికి చేరుకునే యాత్రికులు బస్సులు, తమ వాహనాలను అలిపిరిలో పార్కుచేసి తిరుమలకు రావడానికి వీలుగా 7.31కోట్ల రూపాయలతో వంటషెడ్లు, మరుగుదొడ్ల బ్లాక్‌లు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, శాశ్వత క్యూలైన్ల ఏర్పాటుకు టెండర్లు ఖరారుచేయడానికి ఆమోదించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మంలు పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించారు. ఈ నిర్ణయాలను ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మధ్యాహ్నం మీడియాప్రతినిధులకు వివరించారు. టిటిడిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. మొదటిదఫాగా 28వతేదీ 3,518మందికి పంపిణీ చేస్తున్నామన్నారు. రెండవదఫాగా 2024 జనవరి మొదటివారంలో 1,500మందికి ఇళ్ళస్థలాలు పంపిణీ చేయనున్నామన్నారు. మూడవదఫాలో తిరుపతి జిల్లా ఏర్పేడు పాగాలి వద్ద 350 ఎకరాల భూమికోసం కలెక్టర్‌ను కోరామన్నారు. సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా రానున్న ఫిబ్రవరిలో దివ్యక్షేత్రం తిరుమలలో దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతుల సదస్సు నిర్వహించ నున్నామన్నారు. వందల సంవత్సరాలుగా తిరుమలేశుని ఆలయంలో స్వామివారి అర్చక కైంకర్యాలను పర్యవేక్షిస్తున్న పెద్ద జీయర్‌మఠంకు 60లక్షలు రూపాయలు, చిన్నజీయర్ మఠంకు 40లక్షల రూపాయలు ఆర్థిక సహకారం పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికుల కష్టాన్ని గుర్తించిన ధర్మకర్తల మండలి 10వేల రూపాయలు వేతనం పెంచాలని స్వామివారి వాహనాలను భుజాలపై మోస్తున్న వాహనమోతదారులు, ఉగ్రాణం కార్మికులను స్కిల్డ్‌కేటగిరిగా గుర్తించి తగిన వేతనం పెంచడానికి తీర్మానించారు. కల్యాణకట్టలో పనిచేస్తున్న పీస్‌రేట్‌క్షురకులకు 2023 మార్చి 13వతేదీ జిఓ 110 మేరకు నెలకు 20వేల రూపాయలు కనీస వేతనంగా చెల్లించేందుకు ఆమోదం తెలిపారు.

**పలు అభివృద్ధి పనులకు బోర్డు ఆమోదం**

తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఔటర్‌రింగురోడ్డులో గోగర్భ మ్‌డ్యామ్ కూడలివరకు శాశ్వతంగా క్యూలైన్లు నిర్మాణానికి 14.47కోట్లరూపాయలతో టెండరు ఖరారుకు టిటిడి బోర్డు ఆమోదించింది.తిరుపతిలో గోవిందరాజస్వామి రెండవ సత్రం స్థానంలో జిఎస్‌టిగాకుండా 209.65కోట్లతో అచ్యుతం వసతి సముదాయం, కోదండరామస్వామిసత్రం మూడవసత్రం స్థానంలోశ్రీపథం 209.65కోట్ల రూపాయలుతో వసతిసము దాయాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.

## ఎన్నికల బదలీలపై ఇసి ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో పర్యటించి, స్థానిక అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులతో,జిల్లా కలెక్టర్లు,ఇతర సంబంధిత ఉన్నతాధికారులతో కీలక చర్చలు జరిపింది. ఎన్నికల నిర్వహణ సన్నద్ధం కావాలని సూచించింది.ఇదే క్రమంలో అధికారుల బదిలీలకు సంబంధించి కీలకాదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగానే మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంతజిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందిన సీఈసీ పేర్కొంది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి** 2లో



మంగళవారం సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

## పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు,ఇంజినీరింగ్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సిబ్బంది మంగళవారం నిరవధిక సమ్మెను ప్రారంభించారు.వారు విధులను బహిష్కరించి ఆయా పుర,నగరపాలక సంస్థల పరిధిలో జాతీయరహదారులపై బైఠాయింపులు, కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ అమలు చేయాలంటూ మంగళవారం నుంచి సమ్మెకు పిలుపును ఇచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 50వేలమంది సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రోడ్లెక్కారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీతం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేసారు.మంగళగిరిలో బలవంతంగా చెత్తను తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తుండగా కార్మికులు అడుకున్నారు.ట్రాక్టర్‌లోని చెత్తనురోడ్డుపై పడేసి నిరసన తెలిపారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ తమకు ఉద్యోగ భద్రత, పనికి తగిన వేతనం ఇస్తామని ఆయనకు ఓట్లు వేసి గెలిపించినట్లు పారిశుద్ధ్య కార్మికసంఘం(సిఐటియు) నేతలు వ్యాఖ్యానించారు. సీఎం జగన్ తమకిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని వారు వ్యాఖ్యానించారు.పురపాలక,నగరపాలక సంస్థల్లో సమీప గ్రామాలను విలీనం చేసారు.అయితే అందుకు తగినట్లు కార్మికుల సంఖ్యను పెంచాలన్న తమ డిమాండ్‌ను ప్రభుత్వం ≫2

## అగ్రస్థాయిలో విశాఖ డెయిరీ

**కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా ప్రశంస**

**ఆడారి తులసిరావుకు పద్మశ్రీ ఇవ్వాలని కేంద్ర మంత్రికి సూచించిన డిప్యూటీ సిఎం**




**విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త:** డైరీరంగంలో విశాఖ డైరీకి మించిందిలేదని కేంద్ర సంవర్థక పాడీ పరిశ్రమల , మత్స్య శాఖ కేంద్ర సహాయ మంత్రి పర్షోత్తమ్ రూపాల అభిప్రాయపడ్డారు. మంగళవారం విశాఖడైరీ కిమ్స్ హాస్పిటల్ నందు క్యాన్సర్ విభాగానికి ముఖ్యఅతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో డైరీ రంగం అభివృద్ధి చెందనప్పటికీ విశాఖ డైరీ మాత్రం రైతుల అభ్యున్నత కోసం వారి పిల్లల విద్యకోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. డైరీ రంగాన్ని ఆడారి తులసిరావు ఎంతో ఉన్నత స్థానానికి తీసుకువెళ్ళారని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మనుషులకే కాకుండా పశువులకు కూడా మొబైల్ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా 350 అంబులెన్స్‌లను ఆంధ్రప్రదేశ్ కు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల రైతుల ఆరాధ్య దైవం ఆడారి తులసిరావు ని కొనియాడారు. ఆడారి తులసిరావు పద్మశ్రీ ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కోరారు. తండ్రి బాటలోనే ఆడారి ఆనంద్‌కుమార్ కూడా ప్రయాణం సాగిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్‌సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రైతుల అభ్యున్నత కోసం విశాఖ డైరీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వసలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి, ఎంపీ సత్యవతి, ఎలమంచిలి మున్సిపల్ ఛైర్మన్ పిల్లరమాకుమారి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డైరీ ఎండీ ఎస్.వి.రమణ, కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు, డైరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం** 2లో

## విశాఖలో తొలి కోవిడ్ మరణం

**మాస్కులు విధిగా వాడాలంటున్న వైద్యశాఖ**

**జ్ఞానాపురం , డిసెంబరు 26, ప్రభాతవార్త:** విశాఖలో తొలి కరోనా మరణం నమోదైంది. కెజిహెచ్ ఆసుపత్రిలో కోవిడ్‌కు చికిత్స తీసుకుంటూ మరణించిన సమాచారం నగరమంతా పాకడంతో భయందోళనలు ఏర్పడుతున్నాయి. రెండు రోజుల క్రితం కరోనా పాజిటివ్‌తో కెజిహెచ్ ఆసుపత్రిలో చేరిన మహిళా రోగి మృత్యువాత పడినట్టు వైద్యవర్గాలు వెల్లడించాయి. కోవిడ్ పాజిటివ్‌తో ఈ నెల 24వ తేదీన ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అయితే ఈ రోగికి అత్యుత్తమ చికిత్స అందించినప్పటికీ ఆశించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. మంగళవారం తెల్లవారు జామున 3.09 గంటలకు రోగి ఆరోగ్యం క్షీణించడంతో రోగి మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కెజిహెచ్‌లో మరో రెండు కేసులు చికిత్స తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఊపిరితిత్తుల ఆసుపత్రిలో మరో రోగి కోవిద్‌తో చికిత్స తీసుకుంటున్నట్టు వైద్యులు పేర్కొన్నారు.కెజిహెచ్ ఆసుపత్రిలో నిత్యం అనేక మంది జ్వరాలు, గొంతు నొప్పి, జలుబు వ్యాదులతో వస్తున్నారని, అనుమానితులకు కోవిడ్-19 ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు ఆర్‌ఎంఓ డాక్టర్ అరుణ తెలిపారు. రోగులు, వారి బందువులు కూడా ఆసుపత్రిలో మాస్కులు ధరించి ఉండటం శ్రేయస్కరం అని డాక్టర్ అరుణ తెలిపారు. కోవిడ్ లక్షణాలతో భాదపడుతున్న వారుబయట మందులు వాడి రోగం ముదరకుండా వైద్యులను సంప్రదించాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావు తెలిపారు.



క్రీడాకారిణితో ముచ్చటిస్తున్న సిఎం జగన్

# ఆటలతోనే అందరికి ఆరోగ్యం

చేసామని మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉం టుంది.మీ 'ఆడుదాం ఆంధ్రా ' పేరిట ప్రభుత్వం ఒక మెగా స్పోర్ట్స్, గేమ్స్ ప్రోగ్రామ్‌ను గ్రామ సచివాలయ స్థాయి నుంచి నగర ప్రాంతాల వరకు దశలవారిగా తొలిసారిగా నిర్వహిస్తుంది.క్రికెట్,వాలీబాల్,కబడ్డీ ,ఖోఖో, బాడ్మిం టన్ సింగిల్స్, డబుల్స్‌లను నిర్వహిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాల స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడా సంబరాలు 'ఆడుదాం,ఆంధ్రా-2023" గుంటూరు జిల్లా నల్లపాడు లయోలా పబ్లిక్ స్కూల్‌లో సీఎం జగన్ లాంఛనంగా కంప్యూటర్ మీట నొక్కి ప్రారంభించారు.పోటీల ప్రారంభసూచనగా ఆయన గాలిలోకి బెలూన్లు ఎగురవేసారు.క్రీడాకారులతో ప్రమాణం చేయించారు.క్రీడా జ్యోతిని వెలిగించారు.క్రీడాకారులకు ఆయన క్రికెట్,బ్యాడ్మింటన్, వాలీబాల్ బెసిక్ కిట్లను అందించారు.ఆయన క్రీడా సాంస్కృతిక శాఖా మంత్రి కలిసి, బాడ్మింటన్,క్రికెట్ ఆటలను ఆడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపే దుకు ప్రతి క్రీడాకారునికి స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్ ప్రధానమైనదన్నారు. ఇది ఎంతో అత్యంత అవసరమన్నారు.మన క్రీడాకారులను చేసిన ప్రమాణానికి కట్టుబడి ఉండాలన్నారు.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం స్థాయిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్‌లుగా మన యువత మారాలన్నారు.ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్,వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామ,మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్రస్దాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్ని కాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మా ్యచ్‌లు,175 నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 వేట్ల 312,చివరిగా రాష్ట్ర స్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మా ్యచ్‌లు నిర్వహిం చనుంది.ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.మనం రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు.మంచి ఆరోగ్యం ఉండాలంటే వా ్యయామం అవసరమన్నారు.ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు.అందుకు ఆటలు సహకరిస్తా యన్నారు. మనం ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో వ్యాయమం,క్రీడలను ప్రమోట్ చేయగల మన్నారు,క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబం ధాలను వృద్ది చేయడంతో పాటు,మనం రాష్ట్రానికి దేయుర్పిన బాధ్యతను గుర్తు చేస్తాయ న్నారు.మన క్రీడాకారులు బాడ్మింటన్,హాకీ, ఆర్చరీ,క్రికెట్,కబడ్డీ,చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు.ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదా యకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందన్నారు.ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్స హిస్తామన్నారు.ఈ మెగా టోర్నమెంటులో ప్రఖ్యాత క్రీడా సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు.క్రికెట్ సంబంధించి చెన్నయ్ సూపర్ కింగ్స్ ముందుకొచ్చింది.ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తోందన్నారు.నియోజకవర్గ స్థాయి నుంచి మనం ఆడే ఆటను చూసేందుకు వీళ్లంతా ప్రొఫెషనల్ లెవెల్లో పాల్గొంటున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు పోయేందుకు తోడుగా ఉంటూ అడుగులు వేయిస్తారన్నారు. బ్యాడ్మింటన్‌కు సంబంధించి తనతో పాటు కిడంబి శ్రీకాంత్ ఉన్నాడన్నారు.పీవీ సింధుకూడా అందులో భాగం కావడానికి ముందుకు వచ్చిందన్నారు.వీళ్లకు మన రాష్ట్రంలో ఒకటి విశాఖలో ల్యాండ్,ఇంకొకటి తిరుపతిలో ఇచ్చామన్నారు.బ్యాడ్మింటన్ అకాడమీస్ కూడా అక్కడ వీళ్ళు స్థాపించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోం దన్నారు. ఇదే రీతిలో అన్ని ఆటలకు భాగస్వాములు ముందుకు వచ్చారన్నారు.ఈ మెగా ఈవెంట్‌కు 34.19 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.అదే విధంగా 88.66లక్షల మంది ఈ పిల్లలకు తోడుగా నిలబడేందుకు,ప్రేక్షకులుగా ఎంకరేజ్ చేసేందుకు ముందుకొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.మొత్తంగా 1.22 కోట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమంలో సీఎం జగన్ చాలా హుషారుగా పాల్గొన్నారు.ఆయన క్రికెట్ బ్యాటింగ్ చేసారు.క్రీడా శాఖా మంత్రి ఆర్కే రోజాకు ఆయన క్రికెట్ బ్యాటింగ్ విధానం చూపించారు.సీఎం జగన్ బాడ్మింటిన్, వాలీబాల్ ఆటలను లాంఛనంగా ఆడిపిల్లలను ఉత్తేజ పరిచారు.

# ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్న అం గన్‌వాడీ సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం మం గళవారం సాయంత్రం సచివాలయంలోని రెండో బ్లాక్‌లో సీఐటీయూ.ఏఐటీయూ అంగన్‌వాడీ సంఘాల ప్రతినిధులతో మంత్రులు బొత్స సత్యనారాయణ, సీఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి తదితరులు ఈ చర్చల్లో పాల్గొన్నా రు.గ్రాట్యుటీ అమలు చేయాలని,వేతనాలు పెంచాలని అం గన్‌వాడీ సంఘాలు డిమాండ్ చేసాయి. ప్రస్తుతం వేతనాలు పెంచే పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది.1.64లక్షల మందికి వేతనాలు పెంచేందుకు ప్రభుత్వ వద్ద నిధులు లేవని, సార్వత్రిక ఎన్నికల తరువాత ఆలోచిద్దామని మంత్రులు కమిటీ తెలిపింది. గ్రాట్యూటీ అమలు కోసం హైకోర్టు ఉత్తర్వులు తెచ్చుకోవాలని మం త్రుల కమిటీ సూచించింది. సంక్రాంతి పండుగ తరువాత ఈ అంశంపై మరో సారి చర్చిద్దామని, అప్పటి వరకు సమ్మె విరమించాలని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు గ్రాట్యుటీ అమలు చేసే వరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని అం గన్‌వాడీ సంఘాలు తేల్చి చెప్పాయి.సమావేశం ముగిసిన తరువాత మంత్రి బొత్స సత్యనా రాయణ మీడియాతో మాట్లాడారు.మాది మహిళా పక్షపాత ప్రభుత్వ మన్నారు. వేతనాలు పెంపునకు కొంత సమయం కావాలని చెప్పాం,పండుగ తరువాత మరోసారి చర్చిద్దామని సూచించామన్నారు. మా విజ్ఞప్తుల పట్ల అంగన్వాడీలు సానుకూల రీతిలో ఉన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల సమయం కోరుతున్నామ న్నది సరికదన్నారు.ప్రభుత్వంతో చర్చలు విఫలమ వడంతో తమ ఆందోళనలు కొన సాగించాలని నిర్ణయించినట్లు సమావేశం ముగిసిన తరువాత అంగన్‌వాడీ సంఘాలు తెలిపాయి.15 రోజులుగా సమ్మె కొనసాగ ుతుందన్నారు. ఇప్పటికే నాలుగుసార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపాం, ఫలితంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి ఎమ్మెల్యేలు నివాసాలను ముట్టడిస్తామన్నారు. సీఎం హోదా తీసుకుని మా డిమాండ్లు నెరవేర్చాలన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.



పోలీసులు వెలికి తీసిన డంప్‌లోని మందుపాతర్లు

# ఒడిశాలో మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

## 17 మందుపాతరలు వెలికితీసిన పోలీసులు

**చింతూరు డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లా కలిమేలా పోలీసు స్టేషన్ పరిధిలోని కుర్మానూరు అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను సోమవారం పోలీసులు వెలికితీశారు.దాదాపు 17 మందుపాతర్లను డంప్‌లో భద్రపర్చిన మావోయిస్టులు దాదాపు 10సంవత్సరాల ఈ డంప్‌ను పాతిపెట్టి ఉంచి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ డంప్‌లో మొత్తం 15కేజీల బరువున్న మందుపాతర 1,3 కేజీల బరువున్న టిఫిన్ బాంబులు 5,8కేజీల బరువున్న ఐఇడి 1,6కిలోల ఐఇడి1,జిలెటిన్ స్టిక్స్ కట్టలు,డిటోనేటర్లు,ఒక గ్యాస్ సిలెండర్,40 మీటర్ల వైరు,నాటు తుపాకీ,తుపాకి తూటాలు,గ్రేనేడ్లు5,ఇతర సామాగ్రి మొత్తం భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్నారు.దాంతో జిల్లా యస్.పి.కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డంప్ నుంచి వెలికితీసిన మందుపాతరలు,పేలుడు సామాగ్రిని ప్రదర్శించారు.

# ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయండి సిఐడికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నారై యశస్వి పాస్‌పోర్టును విడుదల చేయాలని సిఐడిని ఆంధ్రప్రదేశ్ ఏపీ హైకోర్టు ఆదేశించింది.సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారని యశస్విపై సీఐడీ కేసు నమోదు చేసారు.ఇటీవల హైదరాబాద్‌లో ఆయనను అరెస్ట్ చేసి 41ఏ నోటీసులు ఇచ్చింది.ఈ క్రమంలో యశస్వి పాస్‌పోర్టు ను సీఐడీ స్వాధీనం చేసుకుంది.దీంతో తన పాస్‌పోర్టును ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు యశస్వి పిటిషన్ దాఖలు చేసారు.తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం యశస్వి పాస్‌పోర్టు ఇవ్వాలని సీఐడీని ఆదేశించింది.పాస్ పోర్టును స్వాధీనం చేసుకునే పరిధిలోను,నిందితుని వృత్తి కార్యకలాపాలను అడ్డగించే రీతిలో ఆయనపై కేసులు లేనందున ఆయనకు విదేశీ ప్రయాణాల విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని యశస్వి తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.యశస్వి సామాజికంశాల్లో సున్నిత పరిస్థితులు కల్పించే దిశలో వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనల విన్న తరువాత కోర్టు యశస్వికి పాస్‌పోర్టును తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది.విదేశాల్లో ఉంటున్న యశస్వి ఇటీవల తన అనారోగ్యం దృష్ట్యా ఇండియా వచ్చారు.ఆయనను సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టారనే అభియోగంపై సిఐడి పోలీసు వర్గాలు అదుపులోకి తీసుకున్నాయి.బెయిల్‌పై విడుదలైన తరువాత ఆయన పాస్ట్‌పోర్టును రిలీజ్‌చేయకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.

# పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మె

పట్టించుకోవడం లేదన్నారు.పెరిగిన పని ఒత్తిడి మేరకు వేతనమైనా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఆరోగ్యభత్యం పునరుద్దరిం చాలవారు కోరుతున్నారు.కార్మికుని కనీస వేతనం ఇవ్వాలన్నారు.విజయవాడలో పారిశుద్ధ్యకార్మి కులు ధర్నా చౌక్‌లో వద్ద ఆందోళన చేసారు. నగరంలో భారీ ర్యాలీని వారు నిర్వహించారు. సమస్యలను పరిష్కరించేంత వరకు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కొనసాగుతుందని సీఐటీయు నాయకులు వెల్లడించారు. గుంటూరు, ఏలూరు. కాకినాడ, రాజమండ్రి, విశాఖ,కాకినాడల్లో పారి శుద్ధ్యకార్మికులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 221400
2nd Prize Rs.7000/- 68034
3rd Prize Rs.3500/-
00998 10099 14413 16785 19581
24431 24522 29458 61960 93129
4th Prize Rs.200/-
0346 0565 0937 1949 2364 2758 2820
3853 6264 6883
5th Prize Rs.100/-
0021 3351 4015 4293 4299 5185 7572
8316 9517 9618
6th Prize Rs.50/-
0052 2079 3232 4891 6331 7731 9023
0156 2192 3237 4899 6596 7766 9075
0215 2211 3286 5043 6622 7826 9119
0391 2270 3322 5060 6664 7956 9156
0395 2282 3472 5151 6859 7996 9234
0442 2626 3492 5177 7032 8147 9369
0485 2670 3544 5199 7058 8386 9408
0632 2712 3795 5541 7077 8469 9686
0890 2724 3868 5797 7146 8478 9734
0898 2928 3995 5809 7224 8588 9815
0916 2990 4099 5946 7323 8630
1582 3002 4330 5949 7493 8828
1596 3040 4469 6015 7497 8900
1801 3145 4762 6056 7525 8909
1812 3161 4841 6203 7529 8928

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 165316
2nd Prize Rs.7000/- 24828
3rd Prize Rs.3500/-
01136 25106 40678 52049 53333
59786 81266 84673 91206 96239
4th Prize Rs.200/-
0011 1650 3851 3900 4967 5178 5461
5598 7163 7876
5th Prize Rs.100/-
1359 3747 5960 6000 6886 6910 6994
8595 9159 9578
6th Prize Rs.50/-
0007 1502 2999 4331 6207 7582 8590
0129 1595 3035 4388 6222 7633 8804
0153 1637 3061 4417 6435 7682 8903
0235 1714 3094 4482 6496 7708 8979
0320 1943 3154 4512 6501 7879 9342
0383 2038 3256 4554 6533 7974 9504
0434 2110 3293 4586 6573 8106 9641
0684 2128 3308 4774 6694 8165 9742
0698 2205 3656 4874 6748 8280 9771
0750 2222 3816 5158 6811 8301 9787
0827 2400 3829 5197 6918 8352
0926 2463 3925 5247 6957 8418
0987 2670 4013 5584 7078 8487
1275 2703 4166 5875 7360 8536
1489 2854 4185 6130 7430 8545

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 877238
2nd Prize Rs.7000/- 32475
3rd Prize Rs.3500/-
01697 15091 29173 36742 37334
46390 56731 60919 91803 98528
4th Prize Rs.200/-
0570 0976 2884 3454 4058 4136 7538
9395 9522 9991
5th Prize Rs.100/-
0982 1594 2363 3912 4586 4632 4836
6633 6641 7649
6th Prize Rs.50/-
0027 1729 3101 4915 6773 8417 9396
0149 1775 3167 5023 7161 8497 9399
0260 1838 3521 5147 7262 8502 9437
0359 2246 3600 5288 7391 8578 9487
0564 2282 3679 5302 7539 8586 9529
0616 2305 3719 5308 7560 8607 9531
0736 2479 3919 5579 7572 8665 9575
0782 2608 4052 5624 7720 8753 9700
0860 2639 4150 5847 7729 8978 9835
0974 2658 4241 5881 7849 9012 9887
1382 2719 4461 5909 8165 9021
1416 2915 4615 6033 8242 9036
1454 2931 4662 6192 8260 9060
1505 3022 4783 6239 8295 9207
1620 3080 4787 6417 8326 9352

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 775260
2nd Prize Rs.7000/- 12057
3rd Prize Rs.3500/-
23108 35573 45526 58026 62114
74849 78645 90447 91793 98993
4th Prize Rs.200/-
0479 1703 2508 3165 3306 4222 4323
5363 5732 7636
5th Prize Rs.100/-
0009 0165 0953 1032 3274 3413 5810
6414 7524 8810
6th Prize Rs.50/-
0027 1815 2854 4343 6112 7472 8948
0112 1869 2912 4404 6141 7552 8972
0390 1919 3143 4650 6146 7596 9017
0432 2047 3216 4662 6311 7619 9044
0491 2075 3264 4663 6326 7630 9201
0773 2092 3402 4731 6366 7742 9223
1020 2147 3441 4841 6557 7799 9243
1065 2205 3495 5023 6563 7910 9318
1210 2523 3673 5420 6680 7912 9693
1285 2570 3799 5502 6739 7963 9943
1357 2587 3837 5582 6750 8182
1382 2595 3852 5633 6757 8480
1581 2644 3938 5692 6880 8491
1719 2673 4059 5812 7225 8664
1772 2697 4266 5821 7385 8869

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 417450
2nd Prize Rs.7000/- 52761
3rd Prize Rs.3500/-
08881 26592 26645 31201 40282
66660 66762 89671 93016 93110
4th Prize Rs.200/-
0757 1904 2825 3326 4099 4758 5434
6788 6893 7827
5th Prize Rs.100/-
1465 3637 4121 4218 5411 5584 5779
7924 8113 9967
6th Prize Rs.50/-
0217 0985 2665 4055 6659 7921 9000
0320 1036 2814 4144 6709 7980 9161
0397 1190 2903 4516 6814 8125 9273
0440 1283 3007 4570 6832 8144 9353
0498 1292 3031 4576 6891 8197 9510
0569 1328 3046 5016 6895 8306 9623
0576 1737 3150 5075 6972 8354 9626
0588 1834 3181 5468 7026 8668 9632
0590 1887 3210 5677 7100 8779 9744
0628 1902 3218 5829 7241 8811 9986
0698 1943 3372 5857 7458 8858
0730 2106 3511 6057 7623 8901
0959 2327 3725 6142 7691 8902
0960 2332 3799 6233 7776 8914
0965 2509 3940 6409 7881 8971

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 681196
2nd Prize Rs.7000/- 91318
3rd Prize Rs.3500/-
03585 14073 19292 25944 32932
37461 38999 44493 46925 79971
4th Prize Rs.200/-
0544 2519 3317 3572 3782 4457 5756
6584 7761 7869
5th Prize Rs.100/-
2545 2731 4111 4661 5195 5306 5364
9429 9658 9939
6th Prize Rs.50/-
0041 1985 3292 4551 5890 7702 9203
0076 2163 3305 4584 5923 7864 9247
0083 2190 3444 4647 5983 7962 9469
0162 2198 3471 4675 6138 7972 9501
0188 2210 3623 4869 6424 8077 9652
0202 2229 3696 4939 6446 8239 9737
0521 2231 3720 5041 6457 8301 9790
0555 2308 3823 5166 6558 8308 9829
0704 2535 3831 5189 6839 8475 9878
0866 2630 4006 5420 6927 8476 9930
1093 2634 4197 5425 6976 8603
1407 2711 4219 5526 7165 8644
1543 2945 4264 5617 7308 8672
1805 2948 4450 5661 7579 8781
1962 3144 4506 5806 7637 8923

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132735
2nd Prize Rs.7000/- 81388
3rd Prize Rs.3500/-
00715 08913 08925 25225 26893
41372 55001 61734 80382 95622
4th Prize Rs.200/-
4108 4284 4534 5003 5073 5298 6601
9603 9746 9824
5th Prize Rs.100/-
0093 0889 1866 2323 2910 3393 5505
5679 6182 9583
6th Prize Rs.50/-
0068 1807 3479 4972 6602 7894 8821
0357 1865 3545 5119 6789 7979 9004
0400 1928 3610 5140 6797 8003 9234
0621 2111 3943 5203 6798 8011 9334
0628 2284 3952 5269 6826 8017 9419
0684 2286 3958 5339 6889 8139 9510
0823 2352 4079 5543 6997 8207 9523
1013 2417 4181 5841 7021 8211 9533
1052 2515 4380 5957 7087 8262 9649
1056 2596 4485 5964 7175 8399 9735
1089 2726 4490 5999 7519 8476
1101 2752 4567 6226 7577 8497
1121 2757 4676 6457 7698 8611
1287 3371 4925 6487 7794 8628
1405 3421 4957 6527 7875 8708

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 965261
2nd Prize Rs.7000/- 55901
3rd Prize Rs.3500/-
05508 19998 20529 25674 48401
64081 66784 75014 80002 93108
4th Prize Rs.200/-
0661 2271 4194 4509 5984 7886 8020
8796 9354 9825
5th Prize Rs.100/-
0126 0238 1514 1731 2134 3350 5176
6897 9674 9717
6th Prize Rs.50/-
0004 1836 3006 4793 6246 7857 9176
0045 1847 3382 4880 6296 7915 9310
0093 1932 3449 5171 6549 8167 9312
0249 2053 3509 5250 6569 8203 9489
0279 2119 3540 5257 6837 8349 9520
0473 2140 3733 5326 7042 8357 9531
0550 2167 3762 5431 7107 8390 9636
0573 2168 3984 5534 7341 8441 9691
1040 2255 4043 5561 7362 8525 9710
1182 2329 4226 5614 7435 8592 9951
1212 2446 4260 5749 7441 8699
1240 2616 4602 5750 7574 8923
1296 2837 4608 5856 7655 8979
1714 2882 4742 6002 7734 9088
1776 2992 4781 6113 7836 9116

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 836494
2nd Prize Rs.7000/- 29229
3rd Prize Rs.3500/-
02124 08677 16480 16801 19160
39650 50773 56805 68026 88453
4th Prize Rs.200/-
0348 2916 2950 3893 5108 5567 6983
7238 7601 9805
5th Prize Rs.100/-
0902 3814 5838 5896 6163 6359 8173
8187 9073 9460
6th Prize Rs.50/-
0064 1384 2561 4718 5918 7761 9028
0070 1447 3116 4737 6038 7986 9140
0075 1478 3139 4920 6078 7992 9144
0085 1598 3278 4960 6082 8059 9238
0144 1601 3308 4970 6529 8222 9426
0303 1626 3488 5012 6693 8272 9713
0357 1657 3540 5167 6698 8311 9761
0436 1663 3607 5249 6727 8356 9823
0475 1766 3734 5263 7000 8533 9878
0645 1829 3736 5306 7012 8576 9955
0824 1935 3832 5348 7153 8709
0828 1947 3852 5541 7283 8924
0868 2162 3947 5621 7416 8939
0921 2215 3983 5741 7452 8959
1003 2477 4619 5774 7469 9007

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 935365
2nd Prize Rs.7000/- 47920
3rd Prize Rs.3500/-
28570 29161 41915 51013 71241
72128 72775 73146 85063 85740
4th Prize Rs.200/-
0634 2321 3127 3293 4148 5126 5509
6738 6920 9476
5th Prize Rs.100/-
0779 1035 1579 1604 3248 4596 4654
4942 6872 8808
6th Prize Rs.50/-
0012 1329 3081 4196 6077 7418 8883
0114 1388 3112 4430 6112 7439 9069
0139 1395 3180 4534 6167 7567 9124
0145 1465 3208 4613 6244 7789 9180
0156 1486 3220 5159 6255 7859 9213
0189 1505 3435 5193 6317 8172 9290
0232 1560 3651 5374 6423 8200 9291
0389 1766 3695 5430 6459 8220 9385
0423 1830 3793 5452 6804 8264 9478
0584 1838 3816 5511 6825 8273 9934
0752 1946 3896 5564 6907 8329
0882 2397 3918 5609 6966 8488
1051 2579 3986 5666 7068 8649
1128 2582 3998 5897 7111 8855
1220 2875 3999 5982 7387 8863

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 347705
2nd Prize Rs.7000/- 93621
3rd Prize Rs.3500/-
14639 25856 36703 47343 47986
58180 69237 69657 71999 82626
4th Prize Rs.200/-
1500 2800 3289 3367 6704 8086 8520
8555 8816 9818
5th Prize Rs.100/-
2533 2980 4493 5983 7175 7391 7908
7984 8991 9432
6th Prize Rs.50/-
0054 1342 3166 4943 6513 7291 8504
0275 1682 3530 4962 6689 7341 8845
0418 1749 3549 5356 6750 7367 9204
0426 1752 3569 5460 6794 7400 9212
0612 1796 3620 5501 6826 7451 9327
0715 1929 3760 5576 6899 7516 9443
0912 2068 3798 5765 6965 7615 9459
0938 2134 3825 5794 6982 7722 9531
0977 2167 3863 5846 7003 7742 9620
0992 2337 3990 5889 7060 7759 9986
1151 2368 4019 6138 7112 7803
1166 2523 4119 6169 7132 7968
1173 2791 4225 6210 7135 8024
1293 2975 4270 6453 7253 8080
1302 3036 4806 6461 7260 8457

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 946257
2nd Prize Rs.7000/- 79955
3rd Prize Rs.3500/-
13575 24532 35762 46607 57650
68639 79161 81672 92245 92833
4th Prize Rs.200/-
0268 1539 2001 3586 4029 7136 7348
7932 8480 9182
5th Prize Rs.100/-
0294 0296 1598 2075 2297 3393 6017
6804 7017 9736
6th Prize Rs.50/-
0303 1750 3137 4761 6137 7891 9274
0360 1768 3159 4913 6299 7945 9325
0504 1773 3447 5003 6507 7958 9391
0562 1784 3449 5144 6530 8011 9443
0598 1844 3610 5197 6534 8173 9531
0718 1871 3723 5236 6642 8179 9549
0739 2059 3725 5293 6763 8316 9667
0786 2257 3962 5400 6854 8367 9778
1011 2606 4103 5501 6923 8556 9948
1072 2610 4232 5566 6958 8786 9953
1178 2649 4282 5571 7101 8793
1200 2656 4386 5655 7310 8800
1287 2855 4457 5773 7320 9077
1384 3122 4470 5828 7471 9200
1749 3126 4710 6085 7682 9250

# ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారుతోంది: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** పోరాడితే పోయేదమీ లేదు. .బానిక సంకెళ్ల తప్ప.. ఆంధ్రప్రదేశ్ ఉద్యమాంధ్రప్రదేశ్‌గా మారిం దని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. పాదయాత్రలో నోటికొచ్చి నట్టు హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే అందరినీ మోసం చేశారన్నారు.. అంగన్‌వాడీలు, మునిసిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, త్వరలో వలం టీర్లు.. తమ న్యాయమైన డిమాండర్ల పరిష్కారం కోసం రోడ్లెక్కి నిరసన తెలపాల్సి న దుస్థితి నెలకొందన్నారు.. మునిసిపల్ కార్మికుల సమ్మెకు కూడ టిడిపి పూర్తి మద్దతు తెలిపాయో అలాగే సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న మునిసిపల్, ఆశా వర్కర్లకు మద్దతు తెలపాలని పిలుపు ఇస్తున్నానని లోకేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పొగమంచు ప్రమాదాలు మధ్యప్రదేశ్‌లో ఒకే కుటుంబం మృతి

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో రెండు ఘోర రోడ్డుప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గుణాలోని జాతీయ రహదారిపై మంగళవారం పొగమంచు కమ్ముకోవడంతో స్పీడ్‌గా వచ్చిన ఒక ట్రక్కు ముందున్న కారును బలంగా ఢీకొట్టింది. దీనితో కారులోప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన నలుగురుప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవగా వారిని బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. దాదాపు 40 టన్నులతోకూడిన తుక్కుతో వెళుతున్న ట్రక్కు కారును ఓవర్‌టేక్‌చేసే ప్రయత్నంలో అదుపు తప్పి కారుపై దైసుకువెళ్లింది. మృతులు రాజ్‌గఢ్‌జిల్లాకు చెందిన దంపతులు, వారి ఇద్దరు కుమార్తెలుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలుచేపట్టారు.

# హిమాచల్‌లో బిజెపికి నమో టీస్టాల్స్ బూస్ట్!

**హరీర్‌పూర్(హెచ్‌పి), డిసెంబరు 26:** రాష్ట్రంలోని హమీర్‌పూర్‌జిల్లాలో భారతీయ జనతా యువమోర్చా కార్యకర్తలు మొత్తం ఐదు నియోజకవర్గాల్లోకూడా నమో టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచడం లక్ష్యంగా ఇందుకోసం తమ స్టాల్స్‌కు వచ్చే ప్రజలకు వీటిని వివరించే లక్ష్యంతో వీటిని ఏర్పాటుచేసినట్లు చెపుతున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకోసం నమో టీస్టాల్స్ ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. నవీనభారతావని రూపశిల్పి ప్రధాని నరేంద్రమోడీ పేరిట ఈ టీస్టాల్స్ ఏర్పాటవుతున్నాయి. హమీర్‌పూర్‌లోని గాంధీచౌక్, ఇంద్రపాల్‌చౌక్, భోరంజ్‌లోని మెయిన్‌మారెనకట్, బాద్సా ర్‌బజార్; సుజన్‌పూర్ బజార్‌లలో ఈ టీస్టాల్స్‌ను ఏర్పాటుచేసారు. గప్‌షప్ ఔర్‌చాయ్ సందేశంతో ఈ టీస్టాల్స్ ఏర్పాటయ్యాయి. ప్రధాని మోడీ అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలు, వెనుకబడిన తరగతులకు అందిస్తున్న ప్రయోజనాలను వివరిస్తున్నట్లు బిజెవైఎం నేతలు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నమో టీస్టాల్స్ కీలకపాత్రపోషిస్తాయని చెపుతున్నారు. ఈ టీస్టాల్స్‌లో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం,బిజెపి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ టీస్టాల్స్ ద్వారా విస్తృతప్రచారంచేయాలని నిర్ణయించినట్లు బిజెవైఎం నాయకులు చెపుతున్నారు. 2014లో కూడా బిజెపి చాయ్‌పే చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించి దేశవ్యా ప్తంచేసింది. పార్టీ సీనియర్ నాయకులు, ప్రధాని అభ్యర్థి మోడీ కూడా కొన్ని వందలాదికేంద్రాల్లో చర్చాకార్యక్రమాలు నిర్వహించారు.

# నైజీరియాలో బందిపోట్ల విధ్వంసం, దుర్ఘటనలో 160 మంది మృత్యువాత, 300మందికిపైగా తీవ్రగాయాలు

**అబుజ,డిసెంబర్ 26:** సెంట్రల్ నైజీరియాలో బందిపోట్లు రెచ్చిపోయారు. గ్రామాల్లో తుపాకులు పట్టుకుని విధ్వంసం సృష్టించారు. ఈ దుర్ఘటనలో 160 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. మతం, జాతిపరమైన విభేదాలు, ఘర్షణలతో సెంట్రల్ నైజిరియా గత కొన్నేళ్లుగా అట్టుడికిపోతుంది. సెంట్రల్ నైజీరియాలో ఆయుధాలతో బంధిపోట్లు గ్రామాలపై విరుచుకుపడి కనిపించిన వారినల్లా కాల్చివేసి నరమేధం సృష్టించారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు 160 పైగా మంది మృత్యువాతపడినట్లు స్థానిక ప్రభుత్వం ఒక ప్రకటనలో విడుదల చేసింది. బండిట్స్‌గా పిలిచే సైనిక గుంపులు.. కొన్ని తెగలకు చెందిన ప్రజలను లక్ష్యంగా చేస్తూ దాడులు చేస్తున్నారు. ఇక మధ్య నైజీరియా, వాయువ్య నైజీరియాలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ఉంటాయి. ఇళ్లలోకి చొరబడి ప్రజలను తీవ్ర చిత్రహింసలు పెట్టాయి. ఈ క్రమంలోనే జరిగిన కాల్పుల్లో మొదట 16 మంది మృతి చెందినట్లు వార్త లొచ్చాయి. అయితే ఆ తర్వాత మరింత రెచ్చిపోయిన బంధిపోట్లు.. మారణకాండను సృష్టించారు. నిన్నటి రోజు కూడా దాడులు కొనసాగడంతో మృతుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. దీంతో మొత్తం 160మంది మృత్యువాత పడ్డారు. ఈ దుర్ఘటనలో 300 మందికి గాయాలు కాగా, వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.కొన్నేళ్లుగా ఈ ప్రాంతాల్లో మతపరమైన, సామాజిక పరమైన విభేదాల వల్ల ఘర్షణలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సాయుధ మూకలు కాల్పులకు తెగబడ్డాయి. వాయు, మధ్య నైజీరియాలోని అటవీప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకుని సంచార జాతులకు చెందిన కొన్ని సాయుధ మూకలు గ్రామాలపై దాడులుచేసి దోపిడీలకు పాల్పడుతూ ఉంటాయి. స్థానికులను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ ఉంటాయి.2009 నుంచి ఇప్పటివరకు అనేకసార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకోగా వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

## వారం - వర్జ్యం

తేది : 27-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి పూర్తి, ఆరుద్ర రా.11.25,
వ.ఉ.7.08-8.49,
దు.ఉ.11.46-12.30
శుభసమయం ఉ.5.30-6.10, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆశించిన ఋణాలు లభిస్తాయి. ముఖ్యమైన పనులలో జాప్యం చోటు చేసుకుంటుంది.

**వృషభం:** మధ్యవర్తిగా వ్యవహరించి ఒక శుభకార్యాన్ని సానుకూల పరుస్తారు.

**మిథునం:** ధనాదాయ మార్గాలు కలిసి వస్తాయి. మేలు కలిగించే ఉత్తర్వులను అందుకోగలుగుతారు.

**కర్కాటకం:** మీ సలహాలు, సూచనలు సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు తీసుకుంటారు.

**సింహం:** మీలోని ప్రతిభాపాటవాలకు తగిన విధంగా అవకాశాలు అందివస్తాయి.

**కన్య:** ప్రతిష్ఠాత్మకమైనటువంటి సంస్థలలో సభ్యత్వం లభిస్తుంది. సొంత నిర్ణయాలు లాభిస్తాయి.

**తుల:** జ్యోతిష్యం, వాస్తు వంటి సనాతన సాంప్రదాయ విద్యలపైన మక్కువ చూపుతారు.

**వృశ్చికం:** అలంకార సామాగ్రి, గృహోపకరణ సామాగ్రి వ్యాపారస్తులకు అనుకూలం.

**ధనుస్సు:** సర్దుకుపోయే వ్యక్తిత్వం వలన లబ్ధిని పొందుతారు. పాత ఋణాలు తీరుస్తారు. వస్తు లాభం.

**మకరం:** ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. సమర్థతను పాటిస్తారు.

**కుంభం:** లక్కీడ్రాలు, స్పెక్యులేషన్స్ వంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. వాహన యోగ సూచన.

**మీనం:** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు. శక్తిని మించి వాగ్దానాలు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## దర్శనానికి తరలివచ్చిన భక్తులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం స్కంద షష్టి, కృత్తిక కావటంతో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.

**నాలుగు చెరుగులా ఆధ్మాత్మికత:** పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమార స్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్ కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోప తండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# దివంగత వంగవీటి రంగాకు సిఎం జగన్మోహనరెడ్డి నివాళి

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ తూర్పు నియోజకవర్గ పూర్వ శాసనసభ్యుడు, దివంగత వంగవీటి మోహనరంగా వర్దంతి సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి నివాళిని అర్పించారు. ఆ మేరకు ఆయన "ఎక్స్" సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసారు. వంగవీటి రంగా అసాధారణ వ్యక్తిత్వంగల మహానేత అన్నారు. ఆయన త్యాగం ఎన్నటికి మరువలేని దన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం రంగా చేసిన సేవలు మరువలేనివన్నారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆయన అత్యంత సన్నిహితంగా ఉన్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆమరణ దీక్ష చేస్తున్న ఆయనను అరాచకవాదులు హత్య చేయడం దారుణమన్నారు. ఈ ఘాతుకాన్ని ప్రజలు మరవ రన్నారు, రంగా ఆశించినట్లుగానే తమ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంఎల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పేర్నినాని, విజయవాడ నగర ఎంఎల్ఏలు మల్లాది విష్ణు, వెల్లంపలి శ్రీనివాస్ తదితరులు నివాళులర్పించారు.

# తిరుమల సమాచారం

## 20పేజీల భగవద్గీత పుస్తకాలు ఆవిష్కరణ



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మం పట్ల మానవీయ, నైతిక విలువలతో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు సరళమైన భాషలో సులభంగా అర్థమయ్యేలా 20పేజీలతో భగవద్గీత పుస్తకాలను టిటిడి ముద్రించింది. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఐదు భాషాల్లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడం, ఆంగ్ల భాషల్లో 20వేలు లెక్కల లక్షపుస్తకాలను ముద్రించి ఆయా రాష్ట్రాల్లో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఈ పుస్తకాలను మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు.

## ప్రజలకు శుభాలు కలగాలి: సినీనిర్మాత అంబికాకృష్ణ



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణా ఎమ్మెల్యే యశస్విని, సినీనిర్మాత అంబికాకృష్ణ వేర్వేరుగా మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## భక్తులకు అందుబాటులో 'గోవిందకోటి' పుస్తకాలు

- ఒక్కో పుస్తకం ధర రూ.111
- కోటినామాలు రాసిన వారికి విఐపి బ్రేక్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మవ్యాప్తికి యువత, చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత "గోవిందకోటి" రాయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక పుస్తకాలను ముద్రించింది. ఈ పుస్తకాలను మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ,జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఆవిష్కరించారు. రామకోటి తరహాలో గోవిందకోటి రాసిన వారికి వారి కుటుంబసభ్యులకు 6మందికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి సారధ్యంలోని బోర్డు నిర్ణయించింది. ఇందుకు అవసరమైన గోవిందకోటి పుస్తకాలను భక్తులకు టిటిడి ముద్రించింది. 200 పేజీలు ఉన్నఈ గోవిందకోటి పుస్తకం 111 రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కో పుస్తకంలో 39,600 వంతున 26 పుస్తకాల్లో 10,01,116సార్లు గోవిందనామాలు రాయాల్సి ఉంది.

వీరికి విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. 253 గోవిందకోటి పుస్తకాలలో కోటిసార్లు రాసిన 25ఏళ్ళలోపు వారికి వారి కుటుంబంతో కలసి ఒకసారి తిరుమలేశుని బ్రేక్ దర్శనం ,వసతి కల్పిస్తారు. అలాగే రాష్ట్రంలో ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తకప్రసాదంగా 20పేజీల భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేయడానికి ఆవిష్కరించారు.

## వెంకన్న దర్శనంతో ఆనందం

- కార్గిల్ వీరుడు నాయక్‌దీప్‌చంద్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణలో కార్గిల్‌యుద్ధంలో రెండు కాళ్ళుకోల్పోయి, వీరుడుగా నిలిచిన నాయక్‌దీప్‌చంద్ మంగళవారం తిరుమలకు విచ్చేశారు. ఆయన తనకు రెండు కాళ్ళు లేకున్నా దేశరక్షణలో ప్రాణాలు ఒడ్డి చివరకు కాళ్ళుపోగొట్టుకున్నారు. అయినా అతనిలో దివ్యాంగత్వం కనిపించక సాహసంతో వున్నారు. 1889 మిసైల్ రెజిమెంట్ యూనిట్‌లో పనిచేసిన నాయక్‌చంద్ కృత్రిమకాళ్ళతో తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శించు కున్నాడు.

టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లుచేసి తనకు స్వామివారి దర్శనం కల్పించారని ఆనందం వ్యక్తం చేశాడు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2022లో పలు సెక్షన్లకు వ్యతిరేకంగా ఏపీ హైకోర్టులో కర్నూలు జిల్లా కోర్టు న్యాయవాదుల సంఘం పిటిషన్ దాఖాలు చేసింది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాజ్యాంగంలో 300ఏ విరుద్దమని పిటిషన్ దాఖలు చేశారు. రెవెన్యూ అధికారులకు సుమోటోగా ప్రజల ఆస్తులపై విచారణ జరిపే అధికారం ఇవ్వడం వల్ల ఆస్తి హక్కులు కోల్పోయే అవకాశం ఉందని పిటిషనర్ పేర్కొన్నారు. వారసత్వ హక్కులను నిర్ణయించే అర్హత రెవెన్యూ అధికారులకు ఇవ్వడం న్యాయం వ్యవస్థ అధికారాలను తీసుకోవడమేనని, ఇది ఇండియన్ సాక్సెషన్ యాక్టుకు విరుద్ధం అని పిటిషన్ పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఇప్పటికే ఆందోళన చేస్తున్నారు. ఈ మేరకు హైకోర్టు సీనియర్ కౌన్సిల్ యలమంజుల బాలాజీ పిటిషన్ దాఖలు చేశారు.

# జాతి సమైక్యతను చాటిన సర్వధర్మ సమ్మేళనం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గజల్ శ్రీనివాస్
- జాతీయ సమైక్యతా పురస్కారం



గజల్ శ్రీనివాస్ కు జాతీయ సమైక్యతా పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న పీఠాధిపతి తాజ్‌బాబా

**అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీ బాబయ్య స్వామి ఉరుసు మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా పురస్కారాలు ప్రధానోత్సవంలో సర్వధర్మ సమ్మేళనం జాతి సమైక్యతను చాటింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ శ్రీ నివాస్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెనుకొండ దర్గా వంశపారపర్య పీఠాధిపతి తాజ్ బాబా అధ్యక్షతన దక్షిణ భారతదేశంలో సుప్రసిద్ధి గాంచిన పెనుకొండ హజరత్ బాబాఫక్రుద్దీన్ దర్గా 751వ ఉరుసు సందర్భంగా దర్గా సందల్ మహల్ సమీపంలో సర్వమత సమ్మేళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజల్ శ్రీనివాసుస్ పాల్గొన్నారు. తన గజల్స్ ద్వారా మానవులంతా ఒక్కటేనని కులం, మతం, జాతి వే రైనా మనం కొలిచే దేవుడొక్కడే అని ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పీఠాధిపతి తాజ్ బాబా మనందరికీ ఆదర్శమన్నారు. అనంత సాహిత్య అకాడమీ, యునైట్ టిప్పు సుల్తాన్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గజల్ శ్రీనివాస్‌కు జాతీయసమైక్యతా జీవన సాఫల్య పురస్కారాన్ని తాజ్‌బాబా అందించారు. ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్, డియస్‌పి హుస్సేన్ పీరా, శ్రీనివాసులు, తహశీల్దార్ నాగరాజు, ఉత్తమ సామాజిక కార్యకర్త జెఇ వెంకటస్వామి, విద్యాప్రధాత మొహిందర్ జీత్‌సింగ్, ఉత్తమ ఐక్య సిక్కు సామాజిక కార్యకర్త డాక్టర్ హేమలత, జనాబ్ హాజీ ఇబ్రహీం సాబ్, జనాబ్ ఎన్.ఆరిఫ్‌అలీ, మొహ్సిన్-ఇ-కయేనాథ్ ఫౌండేషన్, జనాబ్ మౌలానా సయీద్ బాఖావి, ఉత్తమ సామాజిక కార్యకర్త, ఇందాద్ తదితరులకు జాతీయ సమైక్యతా పురస్కారాలను అనంత సాహిత్య అకాడమీ అధ్యక్షులు జాబిలిచాంద్‌బాషా, ఆలిండియా టిప్పుసుల్తాన్ యునైటెడ్ అధ్యక్షులు ఉమర్ ఫరూక్, ఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి జై శంకర్ గురూజీ, మాజీ సర్పంచు శ్రీనివాసులు, తెలుగు, ఉర్దూ కవులు పాల్గొన్నారు.

# ధూర్జటి శ్రీకాళహస్తి మహాత్మ్యంకు వచన రూపం!

## కె.యస్ రామారావు కృషి సఫలీకృతం



ఈవో కెయస్‌రామారావు రూపొందించిన మహాకవి ధూర్జటి శ్రీకాళహస్తి మహత్మ్యవచనం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి అంటే ధూర్జటి మహాకవి శతకం గుర్తుకు వస్తుంది. అలాంటి పద్యకావ్యాన్ని పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో తీసుకురావాలని ఇక్కడ ఆర్‌డిఓగా పని చేసి ప్రస్తుతం విజయవాడ దుర్గామల్లేశ్వర ఆలయ ఇఓగా ఉంటూ శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.యస్.రామారావు యోచించారు. ఆయన ఆలోచనలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో పంచుకున్నారు. దాంతో ధార్మికత పై శ్రద్ద ఉన్న శాసనసభ్యుడు వెంటనే స్పందించారు. దాంతో పురాతన కాలం నాటి ధూర్జటి శతకానికి' వచన రూపం లభించింది.

**ధూర్జటి పద్యకావాన్నికి వచన రూపం:** శ్రీకాళహస్తీరుని మహాత్మ్యానికి తొలి తెలుగు గ్రంధం మహాకవి ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్మ్యం. ఇది పద్యకావ్యం. అతులిత మాధురీమహిమను తన పద్యాలలో నిలిపి అక్షరార్చన గావించిన మహాకవి, ముక్తికవి ధూర్జటి. ఈ పద్యకావాన్ని వచన రూపంలో తీర్చి దిద్ది సామాన్యులకు అందుబాటులో తీసుకురావటానికి ఇఓ కె.యస్.రామారావు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కృషి అభినందనీయం అన్నారు. ఈ వచన కావ్యం రూపకల్పనలో శ్రీకాళహస్తి క్షేత్ర పరిరక్షణ సమితికి చెందిన బ్రహ్మశ్రీ సింగరాజు ప్రకాశం శాస్త్రి, నాగరాజశెట్టి, రామకృష్ణ సహకారం తీసుకున్నారు. ఈ మహాకావ్యానికి వచన రూపం కల్పించుటకు బహుగ్రంధ కర్త విశ్రాంత తెలుగు అధ్యాపకులు పాలకోడేటి జగన్నాధరావును సంప్రదించారు. ఆయన అంగీకరించారు.

**భక్తులకు పుస్తక ప్రసాదం:** మహాకవి, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్ట దిగ్గాజాలలో ఒకరైన ధూర్జటి విరచితమైన పద్యకావ్యం 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'ను తెలుగులో అనువదించుటకు పాలకోడేటి జగన్నాధరావు అంగీకరించగా దానికయ్యే ఖర్చును శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి భరించి శివభక్తులకు 'పుస్తక ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించారు. 103 పేజీల తెలుగువచన గ్రంధంలో ఇష్ట దేవతా స్తుతి శ్రీకాళహస్తీశ్వర ప్రార్థన, జ్ఞాన ప్రసూనాంబ స్తుతి కాలభైరవ స్తుతి, దుర్గాస్తుతి, భక్తకన్నప్ప, మధురాపుర వర్ణన, శ్రీకాళహస్తిలో వేశ్యకన్యల వృత్తాంతాలను, సూర్యాస్తమయ వర్ణన, చంద్రోదయ వర్ణన చక్కగా పొందుపరచారు. ప్రతిఒక్కరికి అర్థమయ్యేరీతిలో వచన రూపంలో ధూర్జటి పద్యకావ్యానికి శ్రీకారం చుట్టారు. దీనిని శివభక్తులకు 'పుస్తక ప్రసాదంగా' అందిస్తున్నారు.

# ఆర్థిక బకాయిలు విడుదల చేయకుంటే దశల వారీ ఉద్యమం

- రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ

**చిత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న ఆర్థిక బకాయిలను సత్వరం చెల్లించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఉద్యమానికి శ్రీకారం చుడ్తామని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ స్పష్టం చేశారు. జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం యుటిఎఫ్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న పిఆర్‌సి, డిఎ, మెడికల్ రీఎంబర్స్ మెంట్, ఎపిజిఎల్ఐ, పిఎఫ్, సరెండర్ లీవు బకాయిలు 18 వేల కోట్ల రూపాయల చెల్లించాల్సి వుందన్నారు. సెప్టెంబర్ నెలలో అన్ని బకాయిలు చెల్లిసామని హామీ ఇచ్చిందని, డిసెంబర్ నెల పూర్తవుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి విడుదల చేయాలని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా పోరాటానికి పిలుపు ఇవ్వడం జరిగిందని ఈ మేరకు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాత తాలుకా కేంద్రాల్లో ఆరు గంటల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు ఎం. సోమశేఖం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్. మణిగండన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. రఘుపతిరెడ్డి, సహాధ్యక్షులు రెహనాబేగం, కోశాధికారి ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శులు రెడ్డప్ప నాయుడు, ఎ.కృష్ణమూర్తి, గాలి సురేష్, డి.ఏకాంబరం, బి.ఈశ్వర్ మహేంద్రా పాల్గొన్నారు.

# అవినీతిని వైఎస్సార్సీ వ్యవస్థీకృతం చేసింది: గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** వైసిపి అవినీతిని వ్యవస్థీకృతం చేసిందంటూ ఏపిసిసి ఛీఫ్ గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంలో దీర్ఘకాలం పనిచేసిన తహసీల్దార్‌స్థాయి వ్యక్తి వైసిపి ప్రభుత్వ అవినీతిని తెలియచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో ప్రశ్నిస్తోందన్నారు. ల్యాండ్, శ్యాండ్, లిక్కర్‌లతో కోట్లాది రూపాయల ముడుపులు వైసిపి పెద్దలకు అందుతున్నాయని రుద్రరాజు ఆరోపించారు. డిజిటల్ మనీ అంటూ ఆర్భాటం చేసే ప్రధాని మోడీకి వైసిపి ప్రభుత్వ అవినీతి, మోసాలు కనిపించడం లేదా అని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. తహసీల్దార్ స్థాయి వ్యక్తి చెప్పినవన్నీ నిజాలేనని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు వచ్చినపుడు దిక్కులేని పరిస్థితుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం సుమారు 11 లక్షల కోట్లు అప్పుల్లో వున్నాయన్నారు. కానీ సిఎం జగన్‌తో పాటు మంత్రులు, కొందరు ఎమ్మెల్యేలు మాత్రం చాలా ధనవంతులని ఎద్దేవా చేశారు. వ్యవస్థలో వున్న లోపాలు సరిచేయకుండా దానిని బయటకు చెప్పిన వ్యక్తుల్ని శిక్షించడం వల్ల ఉపయోగం లేదన్నారు. సిఎం జగన్ వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే అర్థమయ్యిందని, మెరుగైన పాలనకు అవినీతిని రూపుమాపాలంటే హస్తం గుర్తుకు అవకాశమిచ్చి ఓటేయాలన్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యరావ్ ఠాకూర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27న బుధవారం ఢిల్లీలో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందని 30 మంది ముఖ్యులతో జరిగే ఈ సమావేశంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంతోపాటు ఎన్నికల్లో విజయం సాధించడానికి కావాల్సి న చర్చలు జరుగుతాయన్నారు. మంగళవారం జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బూత్‌స్థాయిలో యూత్‌కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలన్నారు. ఏఐసిసి యూత్‌కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అధ్యక్షుడు కృష్ణ ఆళ్వార్ మాట్లాడుతూ యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు, ప్రత్యేకహోదా ఏమయ్యింది, విద్యావ్యవస్థ బలోపేతానికి తీసుకున్న చర్యలను రాష్ట్రంలోని యువతకు వివరించి మళ్ళా వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగాలని వైసిపికి సవాల్ విసిరారు. అనంతరం మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ, కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా వర్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, రక్ష రామయ్య, మమత నాగిరెడ్డి, నగరాధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, శివాజీ, ఖుషీదాబేగం, ఇమ్రాన్ పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇవ్వక .. ఆడుదాం ఆంధ్ర నా!? - సిఎం జగన్‌పై తెలుగుయువత ఆగ్రహం

**తిరుపతి,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగఅవకాశం కల్పించక, ఉపాధి లేక అవస్థలు పడుతుంటే....ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో ఆనందంగా "ఆడుదాం ఆంధ్ర"అంటూ క్రీడలు నిర్వహించడం సిగ్గుచేటని తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మండిపడ్డారు. పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అధికార దాహంతో అన్ని వర్గాల ప్రజలను ఆడుకున్నాడని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో వేలాదిమంది నిరుద్యోగయువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వందలపరిశ్రమలు రాష్ట్రాన్ని వదలిపోయాయని, రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధిలేక వలసకూలీలుగా యువత మారారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల జీవితాలను నాశనం చేస్తున్నారని విమర్శించారు. సాక్షాత్తు ఆ శాఖమంత్రి ఏ క్రీడలో ప్రావీణ్యం కలిగి ఉందో చెప్పాలని, ఆ శాఖను ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అన్ని వర్గాల వాళ్ళు న్యాయం కోసం, పనికి తగిన వేతనం కోసం ఆందోళన చేస్తుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం, సిఎం జగన్ ఆడుదాం ఆంధ్ర చేపట్టడం సిగ్గుచేటని విమర్శిస్తూ తెలుగుయువత నాయకులు రవినాయుడు, తోటవాసు, కరణం సందీప్, శ్రీనివాస్‌యాదవ్, రంజిత్, శ్రీరాంబేబి, లోకేశ్‌రాయల్ పోస్టర్లుఆవిష్కరించారు.



# బిసి కులాలకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి పెద్దిరెడ్డి

**మదనపల్లె, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** బిసి కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం అన్నమయ్యజిల్లా మదనపల్లెకు సమీపంలోని రామ్‌తులసి కళ్యాణ మండపంలో శ్రీభక్త కనకదాస్ 536వ జయంతి వేడుకలు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా అయిన కుప్పంలో ఇటీవలే కనకదాస్ విగ్రహావిష్కరణ చేయడం జరిగిందన్నారు. భక్త కనకదాస్ జయంతిని ప్రతి ఏటా జరుపుకోవాలన్నారు. తిమ్మప్పగా జన్మించి ఆయన భక్త కనకదాస్‌గా మారారన్నారు. కనకదాస్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కురబ కులంలో అంత గొప్ప వ్యక్తి పుట్టడం అదృష్టమన్నారు. భక్త కనకదాస్ విగ్రహ ఏర్పాటు, ఆవిష్కరణకు అన్ని విధాల తోడుగా ఉంటామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. 14ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు బిసిలకు చేసిందేమీ లేదన్నారు. 45సంవత్సరాల నా రాజకీయ జీవితంలో పేదల కోసం ఈ స్థాయిలో పనిచేసిన ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఐదేళ్ళ పాలనలో రెండు సంవత్సరాలు కరోనాతో కూరుకుపోయామని, మూడేళ్ళల్లో ఈ స్థాయిలో అభివృద్ధి చేసి చూపించడం జరిగిందన్నారు. మరో ఐదేళ్ళు ముఖ్యమంత్రిగా జగనన్న ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతారన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య మాట్లాడుతూ కురబలు నీతి నిజాయితీకి మారుపేరన్నారు. వైకాపా ప్రభుత్వానికి కురబలు ఎల్లవేలలా అండగా ఉంటారన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ వైకాపాను ఆదరించాలన్నారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కురబల సంక్షేమం కోసంఅనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాజకీయంగా కూడా కురబలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కురబలు అందరూ జగనన్నను ఆశీర్వదించాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డికి, రాజ్యసభ సభ్యులకు కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మేళా తాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కనకదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన కురబ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. సభ విజయవంతం కావడంతో కురబ సంఘం నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా హాజరైన అతిధులుగా కంబళ్ళు, మెమోంటోలతో జబ్బల కుటుంబీకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు చెందిన నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

వార్త

లక్షలాది ప్రజల జీవితాలను దుర్భర దారిద్ర్యానికి గురిచేసి, నాశనం చేసే అస్తవ్యస్త రాజకీయాలు ప్రమాదకరం.

-గోథే

# రాక్షసక్రీడకు అంతంలేదా?

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంతగా కొనసాగుతున్నా పాలకులు ర్యాగింగ్ కారకులైన వారిపై నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు ఆందోళనకు దిగి ధర్నాలు, నిరసనలు చేయడంతో చర్యలు తీసుకున్నా ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా ఉపసంహరించిన సంఘటనలు కోకొల్లలు. చాలా స్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్టప్రకారం శిక్షలు వేయించడంలో అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ర్యాగింగ్ భూతాన్ని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1997లో తీసుకువచ్చిన చట్టం నేటికీ కాగితాల్లోనే పరిమితమవుతున్నదేమోననిపిస్తున్నది. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి వీటి కారణంగా గతంలో నాగార్జున యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న ఒక విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఈసంఘటన బయటపడకుండా చేయగలిగినదంతా కొందరు అధికారులు చేయగలిగారు. కానీ తోటి విద్యార్థులు స్పందించి నోరు విప్పడంతో ఒక్కొక్కటి వెలుగుచూసింది. ఆలస్యంగానైనా ఆనాటి ప్రభుత్వం విచారణకు ఒక కమిటీని వేసింది. ఈ సందర్భంగా మృతి చెందిన విద్యార్థిని తాను ఏపరిస్థితిలో ఆత్మహత్య చేసుకుంటున్నదో తండ్రిని ఉద్దేశిస్తూ ఆమె రాసిన వ్యాఖ్యలు ఎంతటి పాషాణహృదయాలకైనా కన్నీళ్లు తెప్పిస్తాయి. ఆమె చివరిగా తన చావుకు కారణం ఎవరో వాళ్లకు తెలుసు. వాళ్లు తెలుసుకుంటే చాలు. ఇంకెవరిని నాలా బాధపెట్టకూడదు అని ఆ డైరీ రాసి కన్నుమూసింది. ఆ తర్వాత కూడా తెలుగు రాష్ట్రాల్లో ఈ ర్యాగింగ్ వికృత క్రీడ ఏమాత్రం ఆగడంలేదు. మొన్నశనివారం వరంగల్‌లో ఒక ప్రొఫెషనల్ కాలేజీలో ర్యాగింగ్ బయటపడింది. సస్పెన్షన్ లాంటి చర్యలు తీసుకున్నట్లు చెప్తున్నారు. అంతకుముందు కూడా అక్కడే సీనియర్ వేధింపులు భరించలేక పిజి చేస్తున్న విద్యార్థిని బలవంతపు మరణానికి పాల్పడింది. ఇలా అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దంలోనే ఆరంభమైనట్టు చెప్తారు. రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించు కొని కాలేజీలో అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృత క్రీడగా మారి పోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కు కొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడు కావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరింది. ఇప్ప టికే ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయా రు. అకారణంగా ఉజ్వల భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పో యిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికి స్వస్తి చెప్తున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తర్జన భర్జనలు చాలా జరిగాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన చట్టమే తీసుకువచ్చారు. ఆ చట్టప్రకారం వేధింపులకు గురి చేసినా ఆరునెలల జైలుశిక్షతో ప్రారంభమై అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయితే ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. అన్నింటి కంటే మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేగాక వారిని ఎక్కడ చేర్చుకోరాదని పటిష్టమైన చట్టమే చేశారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే మనసు పాలకులకు లేకుండాపోతున్నది. అందుకే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ రాక్షసక్రీడ పెరిగిపోతున్నది. సంఘటనలు జరిగినప్పుడు నాలుగైదు రోజుల పాటు అధికారులు, నేతలు హడావుడి చేయడం, ఆతర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ఎన్ని ర్యాగింగ్ కేసులు జరిగాయి? ఎన్నింటిలో సమర్థవంతమైన దర్యాప్తు జరిపి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి శిక్షలు వేయించగలిగారు? రికార్డులు పరిశీలిస్తే డొల్లతనం బయటపడుతుంది. కమిటీలు, దర్యాప్తులతో కాలక్షేపం చేయకుండా రాజకీయాలకు అతీతంగా ర్యాగింగ్‌పై పాల్పడేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ఈ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, కమిటీలు దర్యాప్తులు అన్నీ నిష్ప్రయోజనమే.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపొక్రేట్స్

# ప్రజావాక్కు



### పేలుడు పదార్థాల నిల్వ

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. గ్రానైట్, క్రషర్లు, తదితర మైనింగ్ నిర్వహణకు ఉపయోగించే పేలుడు పదార్థాల నిల్వచేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాల్సిన అవసరంఉంది. ఇక వరంగల్‌జిల్లా నల్లబెల్లిమండల కేంద్రంలో పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల నిర్వహణ ఆ నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో పేలుడు పదార్థాలను నిల్వ చేసేందుకు నియమనిబంధనలు పాటిస్తున్నారా?అనేది అధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

-కోగిల చంద్రమౌళి, వరంగల్‌జిల్లా

### సంక్షేమ పథకాలకు ధనమెక్కడిది?

సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడానికి సిద్ధపడుతూ ఉన్నాయి. దీనికి ధనం ఎవరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజానాయకులుకానేకాదు. బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, పేదవర్గాల వారు అంతకన్నా కానే కాదు. అత్యధిక సంపన్నులను కాపాడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే ఉంటాయి. వారి నుండి పార్టీ ఫండింగ్ పొందడానికి ఆయా రాజకీయ పార్టీలు వారికి తగిన విధంగా సహాయం చేస్తూ ఉంటాయి. వారు పన్నులు చెల్లించడం లేదనేది నిజం. పేద వర్గాల వారి పేదరికం డెఫినిషన్ మారిపోయింది. రిచ్ పీపుల్ ఏమి అనుభవిస్తున్నారో, ఎలాంటి వస్తువులు వాడుతున్నారో పేదవారు కూడా అలాంటివే వాడుతున్నారు.

వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### అందరికి విద్యనందించాలి

విద్యలేనివాడు వింత పశువు. కనుక విద్యను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలి. విద్య ఒకేలాగ ఉండదు. అది మారుతుంది. సమాజంతోపాటు విద్య మారుతుంది. కనుక విద్యకు ప్రతిప్రభుత్వం మొదటి స్థానంఇవ్వాలి. సిలబస్ కఠినంతరం చేయాలి. సిలబస్ సులభంగా ఉంటే విద్యపై నిర్లక్ష్యం ఉంటుంది. పాస్‌మార్కులు నలభైశాతం నిర్ణయించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### బాలికల చదువులపై ఆంక్షలు

ఆఫ్ఘానిస్థాన్ తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమ చదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది. రెండు దశాబ్దాలపోరాటం తర్వాతనాటో, అమెరికా సేనలు 2021సెప్టెంబర్‌లో ఆఫ్ఘానిస్థాన్ నుంచి నిష్క్రమించాయి. అనంతరం కొద్ది రోజులకే తాలిబన్ల కన్ను బాలికల చదువులపై పడింది. ఆరో తరగతి నుంచి చదవడానికి వీలు లేదని ఆంక్షలుపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు. తాలిబన్ల చర్యఉన్న చదువును చదవాలనే బాలికల ఆశలకు గొడ్డలిపెట్టు. యూనిసెఫ్ ప్రపంచ దేశాలు స్పందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆంధ్రకి గమ్యం ఆరోగ్య సమాజం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త క్రీడోత్సవం ఆడుదాం ఆంధ్ర. డిసెంబరు 26 నుండి ఫిబ్రవరి 10వరకూ వివిధ దశల్లో జరిగే ఈ ఆటల పండుగ దేశంలోనే వినూత్నం. రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ఆస క్తి ఉన్న పౌరులందరూ పాల్గొనే అవకాశం కల్పించిన ఆటల పోటీల ద్వారా లక్షలాదిమంది పాలు పంచుకోవడం బహుశా ఏ దేశంలోనూ జరిగి ఉండదు. ఆరోగ్య సమాజం ఏర్పాటు ధ్యేయం సాధనంలో ఈ కార్యక్రమం కీలకం కానుంది. మనదేశంలో క్రీడా సంస్కృతి రానురాను తగ్గిపోతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల తారతమ్యం లేకుండా త్వరితంగా మాయమవుతుంది. ఫలితంగా ఎంతో క్రీడా శక్తి నిరుపయోగంగా మారుతోంది. నూరు కోట్ల ప్రజలున్నా అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు వేళ్ల మీద లెక్కించే సంఖ్యలో ఉండడం దీనికి సాక్ష్యం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### రుణాలు మంజూరు చేయాలి

బడా వ్యాపారులను కాకుండా చిరువ్యాపారులను సముచిత రీతిలో ప్రభుత్వంఆదుకోవాలి. చాలామంది చిరు వ్యాపారులు, ఈ చిన్నవ్యాపారంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలాంటి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేస్తే, వారికి ఆర్థిక స్వావలంబన కలిగి ఆర్థికంగా బలపడతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'పత్రా'లలో ప్రజాభిమతం ప్రతిబింబించాలి

**ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం.**

**డాక్టర్ తిరునహరి శేషు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. తొలిసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తూ రాష్ట్ర శాసనసభలో చర్చకు పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి శ్వేత పత్రంలో బడ్జెట్‌లో కేటాయింపులు వాస్తవిక వ్యయం మధ్య అంతరం, రాష్ట్ర అప్పుల గురించి ప్రస్తావిస్తే రెండవ శ్వేత పత్రంలో మాత్రం విద్యుత్ రంగనష్టాల గురించి ప్రధానంగా ప్రస్తావించారు. అధికార పక్షం విడుదల చేసిన శ్వేతపత్రాలకు జవాబుగా ప్రతిపక్షం కూడా స్వేద పత్రం విడుదల చేసి తమ పాలనలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని ప్రభుత్వ శ్వేతపత్రాన్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేసింది. గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలన కాలంలో వివిధ మార్గాల ద్వారా పెద్దఎత్తున రుణాలను సేకరించడం వలన రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయిందని ప్రభుత్వం శ్వేత పత్రంలో ప్రధానంగా చూపించే ప్రయత్నం చేసింది. పది సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ బడ్జెట్, బడ్జెటేతర రుణాలు కలిపి ఐదు లక్షల 99వేల కోట్ల రూపాయలను సేకరించడం వలన రాష్ట్ర మొత్తం అప్పు ఆరు లక్షల 71 వేల కోట్ల రూపాయలుగా ఉందని ప్రభుత్వం చెబుతుంది. ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రరుణాలు 24.5శాతం పెరిగినాయి. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలోని మరొక కీలక అంశం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గత ప్రభుత్వం పది బడ్జెట్‌లను ప్రవేశపెట్టింది. బడ్జెట్‌లలో కేటాయింపులకి వాస్తవిక వ్యయానికి 20 శాతం అంతరం ఉందని ప్రస్తుతం చెబుతుంది. లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టినా వాస్తవిక వ్యయంలో మాత్రం తేడాలు ఉన్నాయి. పేద ప్రజలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినా ఖర్చు చేయలేదు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు కీలకమైన విద్య వైద్యరంగాలపై బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేతపత్రంలో పేర్కొంది. 13వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌కి దిగజారిపోయిందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. 10 సంవత్సరాలలో 14 లక్షల 80వేల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదనలు చేస్తే వాస్తవంగా ఖర్చు చేసింది మాత్రం 12లక్షల 24వేల కోట్లరూపాయలే ప్రభుత్వం విడుదల చేసిన రెండో శ్వేతపత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకి 1.14 లక్షల కోట్ల రూపాయల భారం ఉందని ప్రస్తుత ప్రభుత్వం చెప్తుంది. డిస్కముల నష్టాలు 62వేల కోట్ల రూపాయలు, విద్యుత్ సంస్థల అప్పులు 78వేల కోట్ల రూపాయలు, 28వేల కోట్ల రూపాయల బకాయిలతో విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీసిందని ప్రస్తుత ప్రభుత్వం తన శ్వేత పత్రంలో పేర్కొంది. గత ప్రభుత్వం బడ్జెట్ నిర్వహణలో విద్యుత్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో అప్పుల విషయంలో ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదని కొత్తగా




అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెప్తుంది. ప్రభుత్వ శ్వేత పత్రాల ద్వారా గత ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకి శాసనసభలో సమాధానాలు చెప్పిన గత ప్రభుత్వం ప్రస్తుత ప్రతిపక్షం నష్ట నివారణ చర్యలలో భాగంగా తమ పార్టీ కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో స్వేదపత్రం ద్వారా ప్రభుత్వ శ్వేతపత్రంలో వాస్తవాలఉ వక్రీకరించిందని మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టామని చెప్పే ప్రయత్నం చేసింది. మా పాలన పదేళ్ల ప్రగతి ప్రస్థానంలో విధ్వంసం నుండి వికాసం, సంక్షోభం నుండి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని నడిపించామని చెప్పే ప్రయత్నం ప్రతిపక్షం చేసింది. మాపై కోపంతో రాష్ట్రాన్ని విఫల రాష్ట్రంగా చిత్రీకరించి రాష్ట్ర ప్రతిష్ట దిగజార్చటం వలన పెట్టుబడులు ఎలా వస్తాయి? అంతర్జాతీయ సంస్థలు ఎలా పెట్టుబడులు పెడతాయని ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలోకి నెట్టే ప్రయత్నం చేస్తుంది. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం తక్కువగానే అప్పులు చేసిందని ఆఅప్పులతో, దరిదాపు 50 లక్షల కోట్ల రూపాయల సంపదను సృష్టించామని చెప్పుకునే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తుంది. విద్యుత్ కేంద్రాలు, మెడికల్ కాలేజీలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ నూతన హాస్పిటల్స్, కలెక్టరేట్ భవనాల నిర్మాణం, సచివాలయం గురుకులాలు, మౌలిక వసతుల కల్పన ఆధ్యాత్మిక సంపద పెట్టుబడులతో రాష్ట్రంలో సంపద సృష్టించామని రాష్ట్రాన్ని విధ్వంసం నుండి వికాసంవైపు నడిపించామని గత ప్రభుత్వం తన స్వేదపత్రంలో చెపుతుంది. మా పాలన కాలంలో తెలంగాణ రాష్ట్రం ఆదాయం 14 లక్షల కోట్ల రూపాయలకు పెరగటమే కాదు. మూడు లక్షల 17వేల రూపాయల తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణని మొదటిస్థానంలో నిలబెట్టామని స్వేద పత్రంలో చెప్పారు. తెలంగాణ నిర్మాణంలో మీరు చూపించిన స్వేదం కంటే మీ అప్రజాస్వామిక రాజరికపాలన పోవాలని ప్రజలు భావించారు. కాబట్టే మీకు ప్రతికూల ఫలితం ఎదురైంది. గత ప్రభుత్వం రూపొందించిన టి.ఎస్.ఐపాస్, ఐటి పాలసీ కొంతమేరకు తెలంగాణలో సంపద సృష్టికి దోహదపడిందేమో కానీ మెజార్టీ ప్రజల సంక్షేమం పట్ల మీ ప్రభుత్వవైఖరి ప్రజలలో వ్యతిరేకతను మూటకట్టిందనే చెప్పాలి. పెన్షన్, బీమా, బందులతోటే ప్రజాసంక్షేమం అనే మీ భావనను ఆత్మగౌరవం మెండుగా ఉన్న తెలంగాణ ప్రజలు తిరస్కరించారని ఇప్పటికైనా గత ప్రభుత్వం గుర్తించాలి. అదే మొండి వాదనతో భవిష్యత్తు రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మరు అనే విషయాన్ని కూడా గ్రహించాలి. అయితే అధికారపక్షం శ్వేతపత్రంలో ప్రతిపక్షం స్వేదపత్రంలో చెబుతున్న విషయాలను తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో ప్రచారాస్త్రాలుగా చెప్పినవే. వాటిపైన ప్రజలు తమ స్పష్టమైన తీర్పుని ఇచ్చారు అనే విషయాన్ని రెండు పక్షాలు గుర్తించాలి. గత ప్రభుత్వం భౌతిక సంపదను సృష్టించడానికి ఆరాటపడినంతగా మానవ సంపద, దాని మనుగడపై దృష్టి పెట్టలేదు అనేది వాస్తవం. సచివాలయం కూలగొట్టి కట్టడానికి చూపిన శ్రద్ధ పేదల ఇళ్లపథకం పట్ల చూపలేదు. యువతఉపాధి, ఉద్యోగాల పట్ల చూపలేదు. కాబట్టే గత ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి మార్పు కోరుకున్నారు. ఇప్పుడు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం కాదు. ప్రజల అభిమతం మేరకు ఆకాంక్షల మేరకు పాలన జరగాలి. కొత్తపాత్రలో రెండు పార్టీలు ఒదిగిపోవాలి. ప్రజల కోసం పనిచేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు ఎంతబలంగా పనిచేస్తే ప్రభుత్వాలు అంత బాధ్యతాయుతంగా పనిచేస్తాయి. కాబట్టి తెలంగాణ ప్రజలు తెలంగాణ కోసం పోరాడిన పార్టీని ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆదేశించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక అవకాశం ఇస్తూరాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబట్టే బాధ్యతను అప్పచెప్పారు. కాబట్టి రెండు పార్టీలు రెండు పక్షాలు ప్రజలకోసం బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆశిద్దాం. ●

# ఆన్‌లైన్ ఉన్నా..'లైన్ల'లో నిల్చోవాల్సిందేనా?

**ఫిరోజ్ ఖాన్**

ప్రజాపాలన పేరుతో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల వద్దకు వెళ్తామని తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వం చెప్పింది. ప్రతిరోజు ఉదయం ఒక గ్రామంలో 8-12 గంటల వరకు, మధ్యాహ్నం మరో గ్రామంలో 2-6 గంటల వరకు గ్రామసభలు నిర్వహిస్తామని పేర్కొన్నది. అక్కడే ఆరు గ్యారంటీల అమలుకు దారఖస్తులను స్వీకరించి, అర్హులను ఎంపిక చేస్తామని వెల్లడించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీళ్లు, నీడ సౌకర్యాలు కల్పిస్తామని, రద్దీని కంట్రోల్ చేయడానికి, తొక్కిసలాట జరగకుండా ఉండడానికి పోలీసులు ఉంటారని చెప్పింది. ప్రపంచమంతా ఆన్‌లైన్ మయం అయ్యాక ప్రజలను గంటల తరబడి లైన్లలో నిల్చోబెట్టి దరఖాస్తులను స్వీకరించాల్సిన అవసరం ఎందుకొస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది. ఆధార్ అప్‌డేట్‌ను అనధికారికంగా తప్పనిసరి చేయడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఒకరోజు టోకెన్ తీసుకోవడానికి, వారిచ్చిన తేదీ ప్రకారం వాటిని అప్‌డేట్ చేసుకోవడానికి రెండు రోజుల పాటు గంటల తరబడి లైన్లలో నిల్చుంటున్నారు. రేషన్ కార్డును కూడా అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో అక్కడకూడా అదే సమస్య ఎదురవుతున్నది. ప్రజలు రోజుల తరబడి పనులన్నీ విడిచిపెట్టి వీటి వెనుకాలే తిరగాల్సి వస్తున్నది. ఇప్పుడు సిక్స్ గ్యారంటీస్‌కు అర్హుల ఎంపిక పేరుతో ప్రభుత్వం మళ్లీ గ్రామసభలంటూ తేదీలు ఫిక్స్ చేయడం, గంటల తరబడి నిల్చునేలా చేయడం ప్రజలకు ఇబ్బందే. అర్హుల ఎంపికలో ఎలాంటి పక్షపాతం ఉండదని ఓవైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా 'కాంగ్రెస్' మార్క్ కనిపించేందుకే ప్రజాపాలన నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతున్నది. అర్హులను ఎంపిక చేసేటప్పుడు గ్రామ, మండల, జిల్లా పార్టీ నాయకులు అక్కడే ఉండేలా ఇప్పటికే గాంధీ భవన్ నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది. దీంతో పార్టీకి మైలేజ్ వస్తుందని ప్రభుత్వ పెద్దలు భావించినా, ఇక్కడే ప్రజలకు అసలు సమస్య ఎదురయ్యే అవకాశమున్నది. సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్‌ను ఆహ్వానించాలని చెప్పినా' పార్టీ మార్క్' కోసం వారి సూచనలు పరిగణనలోకి తీసుకోకపోయే ప్రమాదమున్నది. దీంతో కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు అధికారులపై పెత్తనం చెలాయించే అవకాశమూ కనిపిస్తున్నది. తద్వారా అర్హుల ఎంపికలో అక్రమాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. 64 స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. కానీ అదే సమయంలో 39 స్థానాలతో బిఆర్ఎస్, 8స్థానాలతో బిజెపి, 7స్థానాల్లో ఎంఐఎం గెలుపొందాయి. దీంతో సభలో ప్రతిపక్షం కూడా బలంగానే కనిపిస్తున్నది. ఇలాంటి సమయంలో పార్టీకి మైలేజీ తీసుకు రావడానికి ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర జరుగుతున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట ఓడిపోయిన అభ్యర్థులకు, పార్టీ నేతలకు ప్రాధాన్యత ఇస్తామని ఇప్పటికే పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. దీంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కాకుండా పార్టీకి పెత్తనం ఇచ్చినట్లవుతుంది. దీంతో ప్రజల నిర్ణయాన్ని ప్రభుత్వమే ప్రశ్నించినట్లవుతుంది. ప్రభుత్వ ఉద్దేశ్యాలు మంచివైతే పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి డెడ్‌లైన్ లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలి. పార్టీలతో సంబంధం లేకుండా, పక్షపాతంగా వ్యవహరించకుండా అర్హులను ఎంపిక చేయాలి. పార్టీనేతలకు ప్రాధాన్యతనివ్వడం తప్పుకాకపోయినా ప్రతిపక్షం పేరుతో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేల సూచనలను పట్టించుకోకపోతే ప్రజల ఎంపికను ప్రభుత్వం ప్రశ్నించినట్లే. ●

# కాశ్మీర్‌లో సహజ న్యాయానికి కత్తెర?

**నాదెండ్ల శ్రీనివాస్**

జమ్మూ-కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి హామీ ఇచ్చిన ఆర్టికల్ 370ను రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, కేంద్ర పాలిత ప్రాంతం స్థాయికి కుదించిన మోడీ ప్రభుత్వం చర్యలు సబబేనంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అయితే సుప్రీం కోర్టు తీసుకున్న ఈ చర్యలు జాతీయ సమైక్యతకు తీరని హానిని కల్గిస్తాయి. సుప్రీం కోర్టు తీర్పుతో అందరూ సృజనాత్మకంగా, కలిసికట్టుగా ఎదగడానికి వీలు కల్పించే సమాఖ్య చట్రానికి తూట్లు పడ్డాయి. ఒకే దేశం, ఒకే జాతి, ఒకే చట్టం పేరుతో జాతీయ స్థాయిలో భావోద్వేగాలు ప్రేరిపించి, భారతీయ సమాజాన్ని మొత్తంగా అతి తీవ్ర జాతీయవాదం వైపు, సైనికీకరణ మనస్తత్వం వైపు నడిపించడానికి ఆర్ఎస్ఎస్ సాగిస్తున్న ప్రయత్నానికి ఈ తీర్పు అండగా నిలబడుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 రద్దును సమర్థించిన సుప్రీం కోర్టు జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని నిరాకరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం రాజ్యాంగాన్ని తీవ్రంగా ఉల్లంఘించిన కార్యనిర్వాహకులను బాధ్యులను చేయడంలో సుప్రీం కోర్టు వైఫల్యాన్ని తేటతెల్లం చేసింది. అంతేకాక రాజ్యాంగం పట్ల ప్రజల విశ్వాసాన్ని కూడా సుప్రీంకోర్టు దిగజార్చింది. ఆర్టికల్ 370 జమ్మూ-కశ్మీర్‌కు సార్వభౌమాధికారాన్ని ఇవ్వలేదు, కానీ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో ఇది కీలకమైనది. ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగ రక్షణకల్పించడం అనేది సుప్రీంకోర్టు పేర్కొన్నట్లు కేవలం 'అసమాన సమాఖ్య' అంశం మాత్రమే కాదు, భారత దేశంతో కశ్మీర్ విలీన చరిత్రలో దాని మూలాలు ఉన్నాయి. ఆర్టికల్ 370 వంటి కొన్ని ప్రత్యేక హక్కులను కలిగి ఉన్న అనేక ఇతర రాష్ట్రాలు భారతదేశంలో ఉన్నాయి. కానీ దురదృష్టవశాత్తు సుప్రీం కోర్టు జమ్మూ, కశ్మీర్‌ను మాత్రమే అసమానత సమాఖ్య కేసుగా ప్రకటించింది. ఆపై అసమానతలను సరిదిద్దే పేరుతో, జమూకశ్మీర్ రాష్ట్ర హోదాను రద్దుచేసి, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించి కేంద్ర ప్రభుత్వ చర్యలను విస్మరించింది. జమ్మూ -కశ్మీర్‌ను రాష్ట్రంగా ఏర్పాటు చేసి నాలుగేళ్లు గడిచినా శాసనసభ ఎన్నికలు జరగకపోవడం మౌఖిక హామీ ఆధారంగా సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని నిర్దోషిగా ప్రకటించడం దురృష్టకరం. ఈచర్య రాజ్యాంగ ఔచిత్యాన్ని విస్మరించింది. రాజకీయ ప్రతిపక్షాన్ని, ప్రాథమిక హక్కులను అణచివేసే కశ్మీర్ లోయ నమూనా ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని తోసిపుచ్చేందుకు ఉపయోగించబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ముందుముందు మరింత పేట్రేగిపోతుంది. ఈ ఆర్టికల్ కశ్మీర్‌కు స్వతంత్ర హోదా కలిపిస్తుంది. రక్షణ, విదేశాంగ వ్యవహారాల్లో మినహా ఈరాష్ట్రానికి సంబంధించి ఏ చట్టం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఆరాష్ట్ర ప్రభుత్వ అనుమతితో మాత్రమే చేయాల్సి వుంటుంది. కానీ అలాంటి ప్రక్రియ యేదీ లేకుండా కేంద్రం ఏకపక్షంగా ఈ ఆర్టికల్‌ను రద్దుచేసింది. పైగా అక్కడ ప్రజా ప్రభుత్వమేదీ లేని సమయాన్ని, రాష్ట్రపతి పాలన ద్వారా తమనియంత్రణ కొనసాగుతున్న సమయాన్నీ ఒక అవకాశంగా తీసుకుని ఈ చర్యకు తెగబడింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేకుండా చేయడానికి సన్నాహంగానే అక్కడ రాష్ట్రపతి పాలన విధించి ఈ దుర్మా




ర్గానికి ఒడిగట్టింది. కానీ సుప్రీంకోర్టు ఇవేవీ పరిగణలోకి తీసుకోకుండా అక్కడ ప్రభుత్వమే లేనప్పుడు ఇక అనుమతులకూ, అభిప్రాయలకూ ఆస్కారమే లేదన్నట్లుగా వ్యవహరించడం న్యాయమేనా? ఈ ఆర్టికల్ ద్వారా కశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయి. అయితే ఇవన్నీ సుప్రీం ధర్మాసనం గమనంలో ఉన్నాయో లేవో తెలియదు గానీ ఇకపై దేశంలోని అన్ని రాష్ట్రాల వలనే జమ్మూ కశ్మీర్ కూడా అతి తన తీర్పులో వ్యాఖ్యానించింది. దీంతో 371 అధికరణం ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో పాటు దాఖలు పడిన హక్కులు కూడా కశ్మీర్‌లకు లేకుండాపోతాయా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. బ్రిటిష్ ఇండియా రూపుదిద్దుకున్న జాతీయ ఆకాంక్షలతో గానీ జాతీయోద్యమ ఆదర్శాలతోగానీ, రాజ్యాంగ రూపుకల్పనా ప్రక్రియతోగానీ ఏమాత్రం సంబంధం లేనిశక్తులు నేడు దేశాన్ని పాలిస్తున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భావనకు విరుద్ధంగా హిందూ రాష్ట్ర భావనను ప్రాచుర్యంలోకి తెచ్చిన సావర్కర్, హెగ్డేవార్ గోల్వాల్కర్ వంటి వారు అప్పట్లో తమ ప్రజల మద్దతును కూడగట్టుకోలేకపోయారు. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మౌలానా అబుల్ కలామ్ అజాద్, భగత్ సింగ్, కమ్యూనిస్టులు అనేక అంశాలలో భిన్నాభిప్రాయాలు కలిగి ఉన్నప్పటికీ స్వాతంత్ర్యానంతరం భారత దేశం ఒక ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద దేశంగా, ఆధునిక, నాగరిక శాస్త్రీయ వివేచనగల సమాజంగా వుండాలని గట్టిగా భావించారు. మహమ్మదాలీ జిన్నా, సావర్కర్ ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతాన్ని వారు గట్టిగా ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల విభజించి పాలించే కుటిల నీతిని ప్రతిఘటించారు. దేశ విభజన తప్పని పరిస్థితుల్లో జాతీయ నాయకత్వం విభజన గాయాలను త్వరితగతిన మాన్పే ప్రయత్నం చేసింది. స్వదేశీ సంస్థానాలలోని ప్రజా పోరాటాలను జాతీయోద్యమం గట్టిగా బలపర్చింది. సంస్థాన పాలకుల అభిప్రాయాల కంటే స్థానిక ప్రజల అభిప్రాయాలకే విలువ ఇవ్వాలని ఒక మౌలిక సూత్రానికి నాయకత్వం ప్రాధాన్యం ఇచ్చింది. 1935భారత చట్టం, 1947భారత స్వాతంత్ర్యచట్టం, రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలు, రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణలు నాటి పరిస్థితులను తేటతెల్లంచేస్తాయి. జాతీయోద్యమ నాయకత్వపు ఆలోచనలను, అవగాహనలను ఆ నేపథ్యంలో పరిశీలించాల్సి వుంటుంది. అయితే అప్పట్లో సమాజాన్ని ఒప్పించడంలో విఫలమైన హిందూ రాష్ట్రవాదులు అనంతర కాలంలో నిర్వహిస్తూ వచ్చారు. ముఖ్యంగా జమ్మూ-కశ్మీర్ విషయంలో జాతీయోద్యమ నేతల వైఖరులను వక్రీకరించారు. నేతలమధ్య లేనిపోని వైరుధ్యాలను సృష్టించారు. వారిని నేరస్థులుగా చూపించారు. 370 అధికరణాన్ని బూచిగా చిత్రీకరించారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా వుండటానికి 370అవకాశం కల్పించిన వాస్తవాన్ని తల్లకిందులుగా ప్రచారం చేస్తూ వచ్చారు. ఇప్పటికే 370ను రద్దు చేసిన కేంద్రం నేడు వేలాది మంది రాజకీయ నేతలను నిర్బంధించి, వార్తా, ప్రసారాల సాధనాలను చివరకు న్యాయస్థానాల్ని కూడా నియంత్రించి, కమ్యూనికేషన్ వ్యవస్థలను బంద్‌చేసి, కశ్మీర్‌లో నేడు అంతా సవ్యంగానే వుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వచర్యలు సమస్యను మరింత సంక్లిష్టం చేసింది. ప్రజల మనోగతాన్ని గౌరవించాలన్న జాతీయోద్యమ ఆదర్శాన్ని నేటిపాలకులు తుంగలో తొక్కారు. ప్రజాభిప్రాయాన్ని సైనిక బలం ద్వారా అణచడానికి చూస్తున్నారు. ఇటువంటి చర్యల ద్వారాసమస్య పరిష్కారంకాదు. ఆపేరుతో మరిన్ని భావోద్వేగాలను సృష్టించడం, నియంతృత్వాధికారాలను కేంద్రీకృతం చేసుకోవడం, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చడం లక్ష్యంగా పాలకులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. పాలకుల కుట్రలను, తప్పుడు ప్రచారాలను ఎదిరించి, భారత రాజ్యాంగ మౌలిక భావనలను రక్షించుకోవడం మనముందున్న తక్షణ కర్తవ్యం. ●

## జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన డిజిపి

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా పోలీస్ కేంద్రాన్ని రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఆయనకు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి పోలీస్ గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం జిల్లాలోని డిఎస్పీ, సి.ఐ, ఎస్.ఐ.లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని వివిధ విభాగాలను ఈ



సందర్భంగా డిజిపి పరిశీలించారు. అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా జిల్లాలోని నేర సంఘటనలు, వాటి విచారణ, కేసుల వివరాలను ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆయనకు తెలియజేశారు. దీంతో పాటు రాబోయే ఎన్నికలకు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.వి.మహేష్, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో డ్రైవర్‌మృతి



తెనాలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త: రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో డ్రైవర్ మృతిచెందారు.. వివరాలిలా ఉన్నాయి..తెనాలి-విజయవాడ రహదారిపై నందివెలుగు, కంచర్లపాలెం మధ్య మంగళవారం రాత్రి జరిగినరోడ్డుప్రమదంలో లారీ, టాటా ఏసీ వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ క్రమంలో టాటా ఏసీ వాహనంలో డ్రైవర్ తోట పవన్ అక్కడికక్కడే మృతిచెందాడు.. మృతుడు పవన్ నందివెలుగుకుచెందిన వ్యక్తిగా గుర్తించారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

పెదకాకాని,డిసెంబర్26,ప్రభాతవార్త: స్వర్గీయ వంగవీటి 35వ వర్థంతి సందర్భంగా పెదకాకాని రాధరంగ యువసేక,కాపుజనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏరా ్పటుచేసిన దుప్పట్లను రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి,పొన్నూరుశాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య సంయుక్తంగా పేద వృద్ధులకు మంగళవారం సాయంత్రము దుప్పట్లు పంపిణీ చేశారు.ముందుగా పెదకాకాని సెంటర్లో పూలమాలవేసి నివాళులర్పించారు.రాధా వర్థంతి సందర్భంగా వృద్ధపేదలకు దుప్పట్లు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎంపీ,ఎమ్మెల్యే తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపి,ఎమ్మెల్యేలు



పెదకాకాని,డిసెంబర్26,ప్రభాతవార్త: మండల కేంద్రమైన పెదకాకానిలో రూ.51లక్షలతో నిర్మించిన వివిధ కార్యక్రమాలను రాజ్యసభ సభ్యులు ఆళ్ళఅయోధ్యరామిరెడ్డి, పొన్నూరు శాసనసభ్యులు కిలారివెంకటరోశయ్యలు మంగళవారం ప్రారంభించారు, పంచాయితీకార్యాలయం వద్దరూ 35లక్షలతో నిరి ్మంచిన సచివాలయం-1,గౌడపాలెంలో రూ.11లక్షలతో నిర్మించినకమ్యూనిటిహాలు పలు సిసిరోడ్లనుప్రారంభించారు,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆడుదాం ఆంధ్ర అటలను కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గోళ్ళస్వరూపరాణి,ఎంపిపి శ్రీనావాసరావు,జడ్పిటిసి సభ్యురాలు గోళ్ళజ్యోతి,అధికారులు వైసిపినాయకులు పాల్గొన్నారు

## మహాత్మాగాంధీజీ,వంగవీటిరంగా విగ్రహాల ఆవిష్కరణ

పెదకాకాని,డిసెంబర్26,ప్రభాతవార్త:పెదకాకాని రాధారంగా మిత్రమండలి ఆద్వర్యంలో రంగా వర్థంతి సంధర్భంగా పెదకాకాని సెంటర్ వద్ద మహాత్మాగాంధీజీ,వంగవీటి రంగా విగ్రహాలను మంగళవారంఆవిష్కరించారు.ముందుగా ఆ విగ్రహాలకు పూలమాలనేసి నివాళులర్పించారు.అనంతరము అన్నదానం కార్యక్రమం నిర్వహిచారు.ఈ విగ్రహాలను బందెల ఉదయ్‌శంకర్,మండలినేని నాగబాల అవిష్కరించారు,ఈసందర్భంగా ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ వంగవీటి తనప్రాణాన్ని ప్రణంగా పెట్టిపేదల కోసం బడుగుబలహీనవర్గాల కోసం ఆమరణ నిరాహారదీక్షచేశారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలపాటి రాఘవ,గాదెరవి,బండారు తిరుమల,కోనప్రసాద్,అప్పారావు,శ్రీనివాసురావు,కోటిపల్లిరాజేష్,రాధకృష్ణ,తడవర్తి కోటేశ్వరావు,గుడి శివన్నారాయణ,శ్రీకాంత్ రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా వర్థంతి

గుంటూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త : పేదల పెన్నిధి,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,వంగవీటి మోహనరంగా వర్థంతి వేడుకలను పురస్కరించుకొని నగరంలోని నెహ్రునగర్‌లో రంగ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ గుంటూరునగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డేగల మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికై నిరంతరం శ్రమించి అహర్నిశలు కృషిచేసిన వంగవీటి జీవితం నేటి యువతకు ఎంతో



ఆదర్శమని ఆయన సేవలను కొనియాడారు.చనిపోయి దశాబ్దాలు గడిచినా మరపురాని ప్రజానేత రంగా అని డేగల కీర్తించారు.ఈ సందర్భంగా నగరంలోని నె హ్రునగర్ 1వలైన్,7వలైన్,కొత్తపేట శనక్కాయల ప్యాక్టరీ వద్ద గల రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పేదలకోసం జీవించి వారితో మమేకమై బతికిన రంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు.కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నసీర్,జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్,యర్రగోపు నాగేశ్వరరావు,తాడివాక సుబ్బారావు,పోతురాజు సునీత,మిరియాల గోపి,బొందలపాటి వెంకటరావు,డేగల వెంకటేశ్వరరావు,వేములకొండ శ్రీను,ఎద్దల రమేష్,పులిగడ్డ నాగేశ్వరరావు,పులిగడ్డ గోపి,గ్రంధి శ్రీనివాసరావు,బిట్రగుంట శ్రీనివాసరావు,సాయి,మల్లి,అరవపల్లి శ్రీను,సముద్రాల గణేష్,గొడుగు శంకర్,వాసు,నర్రా,సుబ్బయ్య,పోతురాజు, చంద్రశేఖర్,సుభాని, ముకుందరావు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

గుంటూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త : దీక్షాపరులకు 41రోజులు చద్ది కార్యక్రమం ముగింపు సందర్భంగా పడిపూజా నిర్వహణ - ముఖ్యఅతిధిగా పాల్గొన్న వేదా సీడ్స్ ఈడి తులసీ ధర్మచరణ్,వేదా సీడ్స్ గోరంట్ల గ్రామ మెయిన్‌రోడ్డు నందు గల శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో దీక్ష స్వీకరించిన స్వాములకు 41రోజుల చద్ది కార్యక్రమం మంగళవారంతో ముగింపు సందర్భంగా అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మచరణ్ హాజరై స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు,భక్తులకు చద్దిని వడ్డించారు.అనంతరం తులసీ ధర్మచరణ్ మాట్లాడుతూ మాల ధరించిన స్వాములక చద్ది ఏర్పాటు చాలా మంచి కార ్యక్రమం అని,నగరంలో చద్ది కార్యక్రమాలను మహా యజ్ఞంలా భావించి విజయవంతంగా నిర్వహిస్తున్నారని



అభినందించారు.శబరిమలకు ప్రయాణమయ్యే స్వాములు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,కరోన విజ ృంభణ నేపధ్యంలో మాస్కులు,శానిటైజర్లు తప్పనిసరిగా ఉపయోగించాలని కోరారు.కార్యక్రమంలో ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచలం మాణిక్యవేల్,కంచర్ల ఆంజనేయులు,ఆతుకూరి వెంకటేశ్వర్లు,సిహెచ్ కనకారావు,యర్రంశెట్టి సూరి,పులి శివకోటయ్య,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త





సిఎం జగన్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి



మంగళవారం 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో క్రికెట్ ఆడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి





## అభివృద్ధి పనులు మరింత వేగవంతం

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 26,ప్రభాతవార్త : గతంలో ఎన్నడూ లేని విధంగా గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,రానున్న కాలంలో అభివృద్ధి వేగవంతం చేయడానికి అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషిచేస్తామని వైద్య ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని అన్నారు.మంగళవార నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై నగర మేయర్, కమీషనర్,ఎమ్మెల్యే, అధికారులు,కార్పొరేటర్లతో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహించారు. మంత్రి రజని మాట్లాడుతూ



గత ప్రభుత్వాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని పెండింగ్ పనులు కూడా ప్రస్తుత ప్రభుత్వ హాయాంలోనే పూర్తిచేయడం జరిగిందని పేర్కొన్నారు.మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు మాట్లాడుతూ 2021లో వైసీపీ పాలకవర్గం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి పార్టీలకు,ప్రాంతాలకు అతీతంగా నగరం అంతటా కనీవిని ఎరుగని అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.పశ్చిమ నియోజకవర్గంలో 2019-20ఆరి ్థక సంవత ్సరం నుండి ఇప్పటివరకు 1303అభివృద్ధి పనులకు రూ.293.11కోట్ల నిధులతో మంజూరు కాగా ఇప్పటికే రూ.154.31కోట్ల 869పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు.వార్డు సచివాలయ కార్యదర్శులు ఎవరైనా అనధికార సెలవుల్లో ఉంటే వారిపై చర్యలకు నివేదిక ఇవ్వాలని డిప్యూటీ కమీషనర్‌ని ఆదేశించారు.వీధి దీపాల మరమ్మత్తులకు వర్క్ ఔట్ సోర్సింగ్ కు ప్రతిపాదనలు సిద్ ్ధం చేయాలని ఎస్ఈని ఆదేశించారు.తొలుత పశ్చిమ నియోజకవర ్గంలో అభివృద్ధి పనులపై వార్డుల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.సమావేశంలో అదనపు కమీషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి,ఎస్ఈ సుందర్రామిరెడ్డి,సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్,ఎంహెచ్‌ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్,అధికారులు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## విశేషంగా హోమాలు

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 26,ప్రభాతవార్త : సా ్థనిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్,శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సంయుక్తాధ్వర్యంలో లోకకళ్యాణం కాంక్షిస్తూ సహస్ర చండీహోమం పారాయణ,మహాగణపతి,దత్తాత్రేయ చండి,రుద్ర,నవగ్రహ అభిషేకాలు,మన్యసూక్త పారాయణ,హోమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా బొల్లేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 10నుంచి 12గంటల వరకు యాగశాల్లో శ్రీచండీ,లలితా పారాయణాలు సాయంత్రం చండీహోమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయపాలకమండలి అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య,కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.విశేషంగా పాల్గొన్న భక్తులకు,అతిధులకు తీర్ధప్రసాదాలు అన్నప్రసాద వితరణ జరిగింది.

## వినోదాన్ని పంచుతున్న నంది నాటకోత్సవాలు

గుంటూరు కల చ్రరల్,డిసెంబర్ 26,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రా ష్ట్ర చలనచిత్ర,టివి,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞానమందిరంలోని బలిజేపల్లి లక్ష్మీకాంతం కళావేదికపై జరుగుతున్న నంది నాటకోత్సవాలు విజా ్ఞనంతోపాటు వినోదాన్ని పంచుకుంటూ



నాటకాభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ప్రేక్షకులు అధికసంఖ్యలో హాజరై ఈ ఉత్సవాలను తిలకించి కళాకారులను అభినందిస్తున్నారు.మంగళవారం సీతాకల్యాణం పద్యనాటకంతోపాటు తథాబాల్యం బాలల నాటిక,ఇంపోస్టర్స్ సాంఘీక నాటకం,ఇంకానా కళాశాల విద్యార్థుల నాటిక,గంగోత్రి వారి ఆస్థి ్థకలు నాటిక,కరూ ్నలువారి శ్రీకృష్ణ కమలపాలిక పద్యనాటకం ప్రదర్శితమైయ్యాయి.ప్రతి నాటిక ప్రదర్శనానంతరం పారితోషికాన్ని కళాకారులకు అందిస్తున్నారు.దూరప్రాంతాల నుండి వచ్చిన కళాకారులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారు.

## రంగాకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే శివకుమార్



తెనాలి, డిసెంబర్ 26, ప్రభాత వార్త : వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక నందులపేటలోని రంగా విగ్రహం సెంటర్‌లో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొని రంగా విగ్రహానికి పూలదండవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ప్రజల శ్రేయస్సు కోసం వంగవీటి మోహనరంగా చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. పేదల ప్రయోజనమే లక్ష్యంగా వంగవీటి మోహనరంగా పని చేశారని ఆయనకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా రామలింగేశ్వరపేట ఆర్‌టివో ఆఫీసు సెంటర్‌లో ఉన్న వంగవీటి రంగా విగ్రహానికి ఎమ్మెల్యే శివకుమార్ పూలదండ వేసి నివాళి అర్పించారు.

## దత్త జయంతి వేళ అలరించిన ఆధ్యాత్మిక సేవలు







తెనాలి, డిసెంబర్ 26, ప్రభాత వార్త : గురుదత్త నామస్మరణతో స్థానిక రామలింగేశ్వరపేటలోని ముల్పూరు సుబ్రమణ్యశాస్త్రి కళ్యాణ మండపంలో శ్రీగురుదత్త సేవా సమితి ఆధ్వర్యంలో దత్త జయంతి ఆధ్యాత్మిక వేడుకలను మంగళవారం విశేషంగా నిర్వహించారు. తొలుత మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజలు, అనంతరం దత్త హోమములు, మహిళా భక్తులు దత్తాత్రేయ వ్రతపూజలు నిర్వహించారు. మైలవరపు కామేశ్వరశర్మ పర్యవేక్షణలో ఈ విశేష పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ములుకుట్ల విశ్వనాథశర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విశేష పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటుగా అన్న సంతర్పణ చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని నందివెలుగు గ్రామంలో వేంచేసియున్న షిర్డిసాయిబాబా మందిరంలో దత్త జయంతి పర్వదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించి భక్తులకు అన్న సంతర్పణ చేశారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ ఎం.వి.హరిప్రసాదరావు, తదితర సభ్యులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అదే విధంగా మారీసుపేట షిర్డిసాయిబాబా మందిరంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మందిర వ్యవస్థాపకులు సీదా రామకృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విశేషంగా నిర్వహించారు. ఆలయ అర్చకస్వామి జంధ్యాల రఘునాథ్ ఆధ్వర్యంలో బాబావారికి విశేష అలంకార పూజలు నిర్వహించారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

కొల్లూరు, డిసెంబర్ 26, ప్రభాత వార్త : కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక గ్రామంలో మంగళవారం వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి మాజీ మండల ఎంపిపి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్ వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దోనేపూడి బుజ్జి, రాఘవరావు, పోతార్లంక కుటుంబరావు, కోగంటి వెంకటేశ్వరరావు, మత్తి నరేంద్ర, తోట సాంబయ్య, తుమ్మల వీరప్రతాప్, అంకమ్మరావు, జనసేన నాయకులు సమ్మెట దుర్గప్రసాద్, వెలివల రత్తయ్య, గాజుల నరేష్, గుమ్మడి సుధీర్, మాదల రవీంద్రబాబు, తెలుగుదేశం, మరియు జనసేన నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.





వీఎం రంగా విగ్రహానికి పూలదండ వేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్
తెనాలి-ప్రభాతవార్త

## రాష్ట్రప్రజానీకాన్ని మోసం చేసిన సిఎం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: నమ్మించి వంచించడం, వాడుకొని వదిలివేయడంలో సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఎవరూ సాటిరాలేరని మాజీమంత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నిప్పులు చెరిగారు. మంగళవారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన స్వార్ధ ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడానికి వెనుకాడని క్రూరుడు జగన్ అని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. చెప్పేమాటలకు చేసే చేష్టలకు ఎటువంటి పొంతనలేని జగన్‌లాంటి ముఖ్యమంత్రిని రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ చూడలేదని ప్రత్తిపాటి తెలిపారు. 57నెలల పాలనలో చెప్పిన అబద్దాలు, చేసిన మోసాల నమ్మక ద్రోహానికి నిదర్శనాలని ప్రత్తిపాటి విమర్శించారు. ఒక్క ఛాన్స్ అన్నమాటలు నమ్మి ఓట్లేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు అందరిని మోసం చేసిన ఘనుడు అని అన్నారు. చేతులలో ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను చంపిన వారిని కూడా కాపాడుతూ కేవలం సిఎం కుర్చీకోసం జగన్ ఆడుతున్న నాటకాలు యావగింపు కలిగిస్తున్నాయన్నారు. జన్మనిచ్చిన జమ్మలమడుగు రుణం తీర్చుకుంటానని చెప్పి ఐదేళ్లు గడిచినా కడప ఉక్కుని గాలికి వదిలిపెట్టడం వంచన కాక మరేంటి అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. 30 మందికి పైగా యంపిలను, 151 మంది ఎమ్మెల్యేలను ఇచ్చినరాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తన కేసులకోసం, తన కమీషన్ల కోసం తాకట్టు పెట్టడాన్ని వైకాపా భాషలో ఏం అంటారో చెప్పాలని నిలదీసారు. కృష్ణ, తుంగభద్ర జలాల్లో రాష్ట్రం నీటి వాటాలను పరిరక్షించలేని, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరాన్ని పూర్తిచేయలేని వాడిని అసమర్దుడు, దద్దమ్మ అని కాక ఇంకేమని అనాలో కూడా వాళ్లే చెప్పాలని అన్నారు. స్వంత తల్లికి, చెల్లికి కూడా ద్రోహం చేసిన జగన్‌లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటమే అతిపెద్ద విషాదంగా కనిపిస్తుందని వాపోయారు. నమ్మి ఓట్లేసిన దళితులు, మైనారాటీలు, బీసిలు అందరికి సంక్షేమపథకాలలో కోతలు పెట్టి కేసులు, అరెస్టలతో వేదించి జగన్ తన నిజస్వరూపం ఎప్పుడు బయటపెట్టుకున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

## 'బలహీనవర్గాలకు బలంగా నిలిచిన వంగవీటి మోహనరంగా'

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: రాష్ట్రంలో బలహీనవర్గాల బలంగా నిబడిన గొప్పవ్యక్తి వంగవీటి మోహనరంగా అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రంగా ఒక సామాజిన వర్గానికే చెందిన వ్యక్తి కాదని, బడుగు, బలహీనవర్గాల అందరివాడుగా నిలిచిపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో టిడిపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం వంగవీటి వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ప్రత్తిపాటి, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త తోట రాజారమేష్‌లు రంగా చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ పెత్తందారి పోకడలకు ఎదురొడ్డి నిలిచి పేదల సమస్యల పరిష్కారానికి పోరాడిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ఆ నిజాలు దాచి ఈ రోజుకి రంగా మరణాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్న వైసిపికి పుట్టగతులు ఉండవని ప్రత్తిపాటి హెచ్చరికలు చేశారు. రంగా తనయుడు మాజీ ఎమ్మెల్యే రాధాకి గత ఎన్నికలలో సీటు ఇవ్వకుండా మోసం చేసిన వైసిపికి కనీసం ఆయన పేరెత్తే అర్హతలేదన్నారు. రాజారమేష్ మాట్లాడుతూ రంగా బడుగు, బలహీనవర్గాలకు వెన్నంటూ ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడిన వ్యక్తి అని కొనియడారు. రంగాకు కాపు వర్గంలోనే కాకుండా అన్నివర్గాలలోనూ అభిమానులు ఉన్నారని తెలిపారు. పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి రంగా ఎనలేని కృషిచేశారని తెలిపారు.

## ప్రత్తిపాటిని కలిసిన రాష్ట్ర నాయీబ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: తెలుగదేశం పార్టీతోనే బీసిలకు అండ, అభివృద్ది సాధ్యం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం నాయిబ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు పెనుబాపల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఓ అనిల్‌కుమార్, రాష్ట్ర సంఘనాయకులు ఉప్పుటూరి బాలగురుస్వామి, గుంటుపల్లి వెంకట సత్యనారాయణ, పట్టణ



అధ్యక్షులు నాదెండ్ల సుందరబాబులు మర్యాదపూర్వకంగా ప్రత్తిపాటిని కలిశారు. ఈ సందర్బంగా వారిని ప్రత్తిపాటి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసిల సంక్షేమం విషయంలో సిఎం జగన్‌రెడ్డికి ఎలాంటి చిత్తశుద్దిలేదని అన్నారు. బిసిలకు ఉన్న సంక్షేమపథకాలు రద్దు చేశారని, 56 బిసి కార్పోరేషన్లు పెట్టి వాటిని ఉత్సవ విగ్రహాలుగా మార్చారుతప్ప ఎలాంటి లబ్ది చేకూర్చలేదని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో టిడిపి తిరిగి అధికారంలోకి వస్తేనే బీసిలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. టిడిపితోనే బీసిల అభివృద్ది సాధ్యం అని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. అందుకోసం రానున్న ఎన్నికలలో టిడిపికి మద్దతు ఇస్తున్నట్లు వివరించారు. వచ్చే ఎన్నికలలో టిడిపితో పాటు ప్రత్తిపాటి విజయానికి తమ సంపూర్ణమద్దతు ఇవ్వడంతోపాటు కృషిచేస్తామని వారు వివరించారు.

## తెదేపా నేత వంజాబాబు మృతికి ప్రత్తిపాటి సంతాపం

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: పట్టణంలోని 17వ వార్డుకు చెందిన టిడిపి నాయకుడు వంజాబాబు మంగళవారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న ప్రత్తిపాటి వారి నివాసానికి వెళ్లి బాబు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, షేక్ ముల్లా కరిముల్లా, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సిఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ 'మర్రి'



చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: గుంటూరు నల్లపాడులో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సభ్యులు, గుంటూరు, కృష్ణ,ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ కలిసి అభినందనలు తెలియచేశారు.

## పలు పార్టీల ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: పట్టణంలో పలుపార్టీల ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వైసిపి ఆధ్వర్యంలోపార్టీ కార్యాలయంలో వంగవీటి మోహనరంగా చిత్రపటానికి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లెల రాజేష్‌నాయుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. రాజేష్‌నాయుడు ద్విచక్ర వాహనంపై పార్టీ శ్రేణులతో కలిసి ముందుకుసాగుతూ పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్, కృష్ణమహల్ సెంటర్, భాస్కర్ సెంటర్ వద్దనున్న వంగవీటి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఆదేవిధంగా భాస్కర్ సెంటర్‌వద్దనున్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు కూడా రాజేష్‌నాయుడు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, చిలకలూరిపేట యంపిపి



దేవినేని శంకరరావు, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, వైసిపి నాయకులు షేక్ దరియావలి, కొండవీటి ఆంజనేయులు, పఠాన్‌తలహాఖాన్, విడదల కమలేంద్ర, గుత్తా వేమలయ్య, బేరింగ్ మౌలాలి, తాళ్ల అంజిరెడ్డి, గుంజి వీరాంజనేయులు, బాలకోటి నాయక్, అంజిబాబు నాయక్, ఆదిబాబు, రామమంటి చింతారావు, అల్లడి రవికుమార్, నాగేశ్వరరావు, శ్రీకాంత్, శివప్రసాద్, ఎడుకొండలు, తులం సుధాకర్, సాపా సైదావలి, కోటానాయక్, తోట సురేష్, యూసప్ ఆలీ, కరిముల్లా, యడ్ల ఇందిర, చెవిటిగంటి వెంకట్రావు, రమణీబాయి, బాబు, సిరాజ్, పోలిశెట్టి మస్తాన్‌రావు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో : జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ ఆధ్వర్యంలో విశ్వనాథ్‌సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, ఎన్‌ఆర్‌టి సెంటర్ వద్దనున్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు షేక్ సుభాని, బ్రహస్వాములు, నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్‌హసన్, పఠాన్ ఖాదర్‌భాషా, లీలాకిషోర్, సివి రామన్, కరిముల్లా, ప్రసాద్, వెంకటస్వామి,టైలర్ శ్రీను, స్టీల్ అంజి, జానీభాష, అయ్యప్పస్వామి, శంకర్, జి గణపతి, పెద్దింటి సుమలత, కోటేశ్వరమ్మ, లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం సమీపంలో ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహనికి పిసిసి కార్యాదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ



సందర్బంగా రాధాకృష్ణ మాట్లాడుతూ జీవితకాలం పాటు కాంగ్రెస్‌పార్టీ విజయంకోసం, కాంగ్రెస్‌పార్టీ ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం కోసం అవిరళ కృషిచేసిన కాంగ్రెస్ మాత ముద్దుబిడ్డ వంగవీటి రంగా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుయం వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, నసిరుద్దిన్, జాష్టి నాగాంజనేయులు, నటరాజ్ వెంకటేష్ తేవర్, కె రాజ, కె శ్రీహరి, కె స్వప్నకుమార్, షేక్ భాషా, షేక్ ఇమ్రాన్, షేక్‌ఖాజాబుడే, షేక్ ఉమర్‌ఆలి, షేక్ కరిముల్లా, నదీం, ఆలి, జి గోపి, రామాంజనేయ సింగ్, పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి : బిజెపి

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాలకు ధీటుగా అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రాజ్యసభసభ్యులు అజయ్‌ప్రతాప్‌సింగ్ అన్నారు. బుధవారం స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్య రంగాలతో పాటు రక్షణ రంగంలోనూ ఆయన ఎన్నో మార్పులను తీసుకువచ్చారని తెలిపారు. వికాసిత్‌భారత్ సంకల్పయాత్ర పల్నాడు జిల్లాలో నిర్వహించినట్లు తెలియజేశారు. పేదలు, బలహీన వర్గాలు, రైతులు, మహిళలకు పెద్దపీత వేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నట్లు ఎం.పి.ప్రతాప్‌సింగ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లెపు కృపారావు, ఆలోకం సుధాకర్‌బాబు, కామినేని హనుమంతరావు, చిరుమామిళ్ళ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి లేదు...సంక్షేమం కనిపించడం లేదు : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో అభివృద్ధి లేదు...సంక్షేమం కనిపించడం లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి అమరావతి రాజధానిగా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తే వైకాపా ప్రభుత్వం దానిని కనిపించకుండా చేసిందన్నారు. ఒక్క రాజధానిని అభివృద్ధి చేయలేనివారు మూడు రాజధానులను ఎలా నిర్మిస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ వైఫల్యం వలనే రాష్ట్ర ప్రజలు కష్టాలు పడుతున్నారని తెలిపారు. పోలవరాన్ని 70 శాతం పూర్తి చేసినా దానిని ప్రజలకు అందించడంలోనూ ప్రభుత్వం పూర్తిగా



విఫలమైందన్నారు. కనీసం 25 శాతం కూడా పూర్తి చేయకపోవడంతో కాపర్‌డ్యామ్ కొట్టుకుపోయిందన్నారు. ఐదు మండలాల నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు. క్రిస్మస్, రంజాన్, సంక్రాంతి పండుగలకు ప్రభుత్వం ఎటువంటి కానుకలు ప్రజలకు ఇవ్వడం లేదన్నారు. ఇసుకను చంద్రబాబునాయుడు ఉచితంగా ఇస్తే వైకాపా ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. ప్రతి ఏడాది ఆరు లక్షల మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టల్ కారిడార్‌ను ప్రభుత్వం ఆదానికి అమ్ముతుందని ఆరోపించారు. అధికారులకు నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి నిర్మూలన కమిటీ మెంబర్‌గా పంగులూరి విజయ్‌కుమార్

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : వెట్టిచాకిరి నిర్మూలన కమిటీ మెంబర్‌గా నరసరావుపేటకు చెందిన పంగులూరి విజయ్‌కుమార్ నియమితులయ్యారు. విజయ్‌కుమార్ రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు



జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేస్తానని తెలిపారు. తనకు గౌరవ ప్రదమైన పదవిని కేటాయించేందుకు సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి సన్మానం చేశారు. అదే విధంగా జిల్లాలో వ్యాపార సంస్థలలో చిన్నారులను పని చేయిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మైనార్టీ తీరని పిల్లలచే పని చేయించడం దారుణమన్నారు. ఖచ్చితంగా అందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పంగులూరి విజయ్‌కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## వంగవీటి మోహన్‌రంగాకు రాధా రంగా మిత్రమండలి నివాళి

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో బుధవారం వంగవీటి మోహన్‌రంగా 35వ వర్ధంతిని నిర్వహించారు. స్థానిక కోట సెంటర్‌లో, గుంటూరు రోడ్డు, పల్నాడు రోడ్డులోనూ, బరంపేటలోనూ రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. మిత్రమండలి నాయకులు రాయల శ్రీనివాసరావు, ఏలూరి ప్రసాద్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, నారాయణ, బొబ్బిలి నాయుడు, బెల్లంకొండ అనీల్, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాలవారికి ఆయన అండగా నిలిచారని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరించి ధర్మం కోసం వంగవీటి మోహన్‌రంగా తన ప్రణాలను సైతం త్యాగం చేశారని రాధా రంగా మిత్రమండలి నాయకులు తెలిపారు

## వంగవీటి రంగా గొప్ప నాయకుడు : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : వంగవీటి మోహన్‌రంగా గొప్ప నాయకుడు అని, ఆయన చూపిన మార్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ముందుకు పోతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గుంటూరురోడ్డులోని వంగవీటిమోహన్‌రంగా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కాపు విభాగం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి




మాట్లాడారు. విజయవాడలో పెత్తందారులకు వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారని తెలిపారు. ప్రజలకు అండగా రంగా నిలిచారనే ఆలోచనతో అప్పటి టిడిపి ప్రభుత్వం ఆయనను దుర్మార్గంగా హత్య చేయించిందన్నారు. దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డితో వ్యక్తిగతంగానూ, కుటుంబపరంగానూ వంగవీటి రంగాకు ఎంతో సాన్నిహిత్యం ఉండేదన్నారు. దీంతో పాటు వంగవీటి రాధ కుటుంబాన్ని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంతో గౌరవిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాపు నాయకులు ఎన్.కె.ఆంజనేయులు, బొబ్బిలినాయుడు, రామిశెట్టి కొండా, యర్రంశెట్టి రాము తదితరులు బరంపేట, పల్నాడురోడ్డు తదితర ప్రాంతాల్లో రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## 'ఆడుదాం ఆంధ్రా' క్రీడలను ప్రారంభించిన మల్లెల రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: ఆటలు ఆడటం వలన విద్యార్దులు ఆరోగ్యంగా ఉండటంతోపాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని ఈ నేపద్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను



ప్రోత్సహిస్తూ ఆడుదాం ఆంధ్రా పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ఉత్సవాన్ని నిర్వహిస్తుందని వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో ఈ కార్యక్రమంలో ముఖ్య అతధిగా పాల్గొని ఆటలను ప్రారంభించారు. ఈ సందర్బంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఓట్లకోసం చూసేది కాదని, పిల్లల సంక్షేమం ముఖ్యంగా ఆడబిడ్డల సంక్షేమం చూసే ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం విద్యాభి వృద్ధికి వేలకోట్ల రూపాయిలు ఖర్చుచేస్తుందని తెలిపారు. ఈ సందర్బంగా క్రీడా ప్రాంగణంలో ఉన్న విద్యాదాత సాదినేని చౌదరయ్య విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, డిప్యూటి డిఈఓ కె వేణుగోపాల్, అధికార భాషా సంఘం సభ్యుడు కత్తి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పఠాన్ తలహఖాన్, బేరింగ్ మౌలాలి,గుంజి వీరాంజనేయులు, వైసిపి కౌన్సిలర్లు, స్కూల్‌డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు చీరలు పంపిణీ

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 40మంది ట్రాన్స్‌జెండర్లకు చీరలు పంపిణీచేశారు. వీటిని డాక్టర్ గట్టు రంగారావు, గట్టు



సరోజనిల సహకారంతో అందచ సినట్లు ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్యక్షురాలు మారెళ్ల ఇందిర తెలిపారు. ఈ సందర్బంగా ఇందిర మాట్లాడుతూ భగవంతుడు ప్రసాదించిన మానవ జన్మతో నలుగురికి సహయపడుతూ సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి రాయని హరిత, చార్లెస్‌కాన్వెంట్ ఉపాధ్యాయునిలు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించుకున్నారంటూ తహశీల్దార్‌కు ఫిర్యాదు

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: పురుషోత్తమపట్నం స్మశానవాటిక స్దలాన్ని ఆక్రమించుకున్నారంటూ మంగళవారం ఆ స్దలాన్ని దానంగా ఇచ్చిన విడదల కుటుంబీకులు



తహసిల్దార్ జి సుజాతకు పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్వేనెంబర్ 325-3ఈలో 20 సెంట్లు స్దలాన్ని విడదల నరసింహరావు స్మశాన వాటికకు అందచేశారన్నారు. కాగా ఈ స్మశాన స్దలం గ్రామ స్మశానానికి సర్వేనెంబర్ 320కి ఆనుకొని ఉన్నదని వివరించారు. దానం ఇచ్చిన స్మశాన వాటికలో విడదల వారి కుటుంబంలోని సభ్యులు మరణించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించుకోవడం కోసం వారి పూర్వికులు ఆస్దలాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా దానిని కొందరు వ్యక్తులు దానిలో గ్రావెల్ తోలి ఆక్రమించుకోవడం కోసం చూస్తున్నారని వారు తెలిపారు. పిర్యాదుచేసిన వారిలో విడదల శ్రీనివాసరావు, విడదల రాధాకృష్ణ, పట్టణ వైసిపి అధ్యక్షులు విడదల కమలేంద్ర, విడదల శంకరరావు, విడదల రాధాకృష్ణమూర్తి, విడదల విష్ణు, విడదల కోటయ్య, విడదల కొండయ్య, విడదల వెంకట శ్రీనివాసరావు, విడదల సురేష్‌బాబు, కూనపరెడ్డి బలరాంలు ఉన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా వారు తహసిల్దార్‌ను కోరారు.

## గ్రామాలలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం

నాదెండ్ల,డిసెంబర్26,ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా నాదెండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నాదెండ్ల ఎంపిపి తలతోటి రాణి, నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిడిఓ షేక్ జాకీర్‌హుస్సేన్,యంఈఓ ఆంజనేయుల, హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు మండల పరిధిలోని అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్దులకు వాలిబాల్, కబడ్డీ, బాడ్మింటన్‌పోటీలను నిర్వహించారు. అదేవిధంగా సంకురాత్రిపాడు, ఎండుగుంబాలెం, కనపర్రు గ్రామాలలోని హైస్కూల్స్‌నందు కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## అంగన్‌వాడీల మానవహారం

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: తమ సమస్యల పరిష్కారం కోసం గత 15రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మెచేస్తున్న సంగతి విదితమే. కాగా మంగళవారం చిలకలూరిపేటలో



కూడా సిఐటియు, అంగన్‌వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో అంగన్‌వాడీలు, తమ పిల్లలతో కలసి భోజనం ప్లేట్లును గంటెలతో మోగించుకుంటూ పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మానవహరంగా ఎర్పడి నిరసన వ్యక్తం చేశారు. దీనిలో పాల్గొన్న నాయకులు ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే ఈ సమ్మె కొనసాగుతుందని వారు హెచ్చరించారు.

## రాజకీయపార్టీ నేతలతో ఓటరు నమోదు అధికారి సమావేశం

చిలకలూరిపేట,డిసెంబర్26,ప్రభాతవార్త: స్దానిక తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నేతలతో మంగళవారం ఓటరు నమోదు అధికారి జి



వసంతబాబు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసెంబర్19 తేదీనుండి డిసెంబర్ 25వతేది వరకు జరిగిన ఓటరు జాబితా ధరఖాస్తులు, మరియు అభ్యంతరములు, చేర్పులు, తొలగింపులు, సవరణల గురించి సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీ నేతలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు తహసిల్దార్‌లు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, వివిధ రాజకీయపార్టీల తరుపున పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జనసేన, టిడిపి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి

నరసరావుపేట, డిసెంబర్ 26 ప్రభాతవార్త : జనసేన, టిడిపి ఆధ్వర్యంలో బుధవారం వంగవీటి మోహన్‌రంగా వర్ధంతిని నిర్వహించారు. జనసేన, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జిలు సయ్యద్ జిలానీ, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర రాజకీయాలలో ఆయనకు ప్రత్యేక



స్థానం ఉందన్నారు. బలహీనవర్గాల ఆశాజ్యోతిగా ఆయన నిలిచారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో జనసేన, తెలుగుదేశంపార్టీలు ముందుకు వెళ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు షేక్.అబ్రూఫ్, అద్దేపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పారదర్శకంగా ఓటర్ల జాబితా

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితాను తయారు చేయడం జరిగిందని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీన ఓటర్ల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు వచ్చిన వివిధ రకాల క్లెయిములను పరిశీలించి జాబితాను తయారు చేయడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా తయారీలో బిఎల్వో నుంచి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు చెప్పారు. అదే విధంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా తమ సహకారాన్ని అందించారన్నారు. రాజకీయ నాయకులు ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాకు సంబంధించిన సూచనలు, సలహాలు, ఫిర్యాదులు చేశారని వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని, వచ్చిన ఫిర్యాదులను విచారణ చేసి ఓటర్ల జాబితాకు తుది రూపం ఇచ్చినట్లు చెప్పారు. సమావేశంలో చేబ్రోలు తహశీల్దార్ కోటంరాజు వెంకట గోపాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కంప్యూటర్ ఆపరేట్లు లాల్, సిరాజ్, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, మొగిలిపువ్వ సాంబశివరావు, బొద్దులూరి రంగారావు, రుద్రపాటి ఆదిశేషు, గోపిశెట్టి వాసు తదితరులున్నారు.



## వంగవీటి మోహనరంగా ఆశయసాధనకు కృషి చేయాలి

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం స్వర్గీయ వంగవీటి మోహనరంగా ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక తెలగపాలెం జీబిసి రోడ్డుపై ఉన్న రంగా సర్కిల్‌లో జరిగిన వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వంగవీటి మోహనరంగా పేదల, బడుగుల హక్కుల సాధన కోసం దీక్ష చేస్తూ ఆశువులు బాయడం పేదలకు తీరని లోటన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన ఏకైక నాయకుడు వంగవీటి మోహనరంగా అని చెప్పారు. రంగా ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు. తొలుత రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వట్టి ప్రోలు రంగారావు, అంబటి వెంకటేశ్వరరావు, ఎంఎ మహమ్మద్, బొద్దులూరి రంగారావు,అమిరినేని సాంబశివరావు, పల్లికల శ్యామ్ తదితరులున్నారు.



## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకుడ నిమ్మకూరి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక ఆచార్య ఎన్జీ రంగా విగ్రహం వద్ద మునిసిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ మన ప్రభుత్వం రాగానే ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆయన ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అయినప్పటికీ ఇంత వరకు మునిసిపల్ కార్మికులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## ఒక్క ఛాన్స్‌తో ప్రజాధనాన్ని లూఠీ చేసిన ఘనత జగన్‌దే

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ మైనింగ్ పేరుతో కోట్లాది రూపాయల ప్రధానాన్ని లూఠీ చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చేబ్రోలు మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమ మైనింగ్ వల్ల తీవ్రంగా దెబ్బతిన్న పంటలను మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమమహేశ్వరరావు మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దల అండదండలతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అక్రమాలకు పాల్పడుతున్నాడన్నారు. కిలారి వెంకట రోశయ్య గతంలో మిర్చి రైతులను దోచుకున్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి కళ్ళలో ఆనందం కోసం కొంత మంది పోలీసు అధికారులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై తప్పుడు కేసులు బనాయించారన్నారు. చేబ్రోలు మండలంలో అక్రమమైనింగ్ వల్ల ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. అక్రమ మైనింగ్ ద్వారా నియోజకవర్గంలో 2,200కోట్లు రూపాయలు దోపిడి జరిగిందన్నారు. ఈదోపిడీలో తాడేపల్లి పెద్దల ప్యాలెస్ వాటా ఎంతో తేలాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి సామంతరాజు కిలారి వెంకట రోశయ్య అని చెప్పారు. జగన్, కిలారి కో కలసి చేబ్రోలు మండల పరిధిలో 700ఎకరాల్లో అక్రమ మైనింగ్ చేశారన్నారు. అక్రమ మైనింగ్‌పై టిడిపి పోరాటం చేసిన ప్రతిసారి ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు క్యాంప్ ఆఫీస్ నుండి పిలుపు వస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కిలారి రోశయ్య అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, పోరాటాలు చేసినా ప్రభుత్వం కానీ, ప్రభుత్వాధికారులు కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.



## రైతులను ఆదుకోవడంలో విఫలమైన ప్రభుత్వం

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: ఇటీవల తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఇంత వరకు నష్టపరిహారం అందించలేని దిక్కుమాలిన ప్రభుత్వం జగన్మోహనరెడ్డిదని టిడిపి జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని శలపాడు, వడ్లమూడి, తదితర గ్రామాల్లో టిడిపి బృందం సభ్యులు మంగళవారం పర్యటించారు. రైతుల సమస్యలను తెలుసుకొన్నారు. రైతులు తడిసిన ధాన్యాన్ని కళ్ళాల్లో ఆరబెడుతున్న దృశ్యాలను నాయకులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తుఫాను వచ్చి రైతులు ఇబ్బందుల్లో ఉంటే వారి సమస్యలను వినడానికి కూడా ఈ ప్రభుత్వానికచేత కాలేదన్నారు. తమది రైతు ప్రభుత్వమని చెప్పుకొంటున్న వైకాపా చేతల్లో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పంట నష్టపోయిన అంచానలను తయారు చేయడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకొనేందుకు నిబంధనలను పూర్తిగా సడలించాలని, నాణ్యతతో సంబంధం లేకుండా రైతుల వద్ద ఉన్న తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపరిహారం కాలక్షేపం చేయకుండా అందించాలన్నారు. ముఖ్యమంత్రి ప్యాలెస్ నుండి బయటకు వచ్చి రైతుల బాధలను స్వయంగా తెలుసుకోవాలన్నారు. ఇలాంటి దద్దమ్మ ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో వరి పంటతో పాటు ఉద్యాన పంటల రైతులు కూడా పూర్తిగా నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులందరినీ ప్రత్యేక దృష్టితో చూసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరగని పక్షంలో టిడిపి తరపున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వైకాపా నాయకులు ప్రగల్భాలు పలకడం మానుకొని మేలు చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, శాసనసమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జిజూలకంటి బ్రహ్మారెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు కళ్ళం రాజశేఖరరెడ్డి, వడ్రాణం మార్కండేయబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం

కొల్లిపర, డిసెంబరు 26,ప్రభాతవార్త: రైతాంగం ఐక్యంగా ఉద్యమించడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్నవరం లంక గౌడపాలెం రామాలయం వద్ద జన్ను సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శివసాంబిరెడ్డి మాట్లాడుతూ 15సంవత్సరాల క్రితం పెట్టిన నిబంధనల ప్రకారం తుఫాన్ కారణంగా నష్టపోయిన ఎకరానికి రూ.6,800లు ఇవ్వజూపడం దుర్మార్గమైన చర్యఅన్నారు. ఈ క్రాప్, సీసీఆర్‌సి కార్డులు నిబంధనలు పెట్టి కౌలు రైతులకు మొండి చేయి చూపించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. దుర్గా రైతు మిత్ర కన్వీనర్ తాతా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తూములూరు బ్యాంక్ మేనేజర్ కౌలు కార్డులు తీసుకువచ్చి, అసలు వడ్డీ చెల్లించితే తిరిగి రుణంగా ఇస్తామని చెప్పి నాలుగు నెలలు తిప్పించుకొని రుణంగా ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మండల నాయకులు జిలుగు ముక్కంటి, యేమినేని గోవిందు, టి.కోటేశ్వరరావు, నరసింహారావు, టి.వెంకయ్య, కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## ఎస్సీ.ఎస్టీ అత్యాచారకేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

బాపట్ల,డిసెంబర్26,ప్రభాతవార్త : జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార కేసులలో బాధితులకు సత్వరమే న్యాయంచేయడానికి అధికారులు చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోనిస్పందన సమావేశపు మందిరంలో మంగళవారం జిల్లా స్థాయిలో ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటిసమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జిల్లాలో ఎసీ స,ఎస్టీ అత్యాచార బాధితులకు అవసరమైన కులదృవీకరణ పత్రాలు నాల్గు రోజుల్లో అధికారులు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార బాధితులకు 75 మందికి గానూ 72 మందికి నష్ట పరిహారం ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లాలో ఎస్సీ,ఎస్టీ ప్రజలకు అవరసరమైన స్మశానభూములు కేటాయించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములు ఉంటే ప్రతిపాదనలుసిద్ధం చేయాలని లేకుంటే భూసేకరణ చేపట్టాలని అధికారులను సూచించారు.ప్రతి నెలా పౌరహక్కుల దినాన్ని తప్పని సరిగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,జిల్లా పంచాయితి అధికారి రాంబాబు,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జునరావు,పంచాయితీ రాజ్ ఎస్సీ హరినారాయణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,సాంఘీక సంక్షేమశాఖ డీడీరాజదిబోరా,రెవిన్యూ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బాపట్ల,డిసెంబర్26,ప్రభాతవార్త : జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష క్రీడాకారులకు పిలుపునిచ్చారు.స్థానిక మున్సిపల్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి



లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రం కార్యక్రమంలో జిల్లాలో అన్ని గ్రామలు,మండలాలు,నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో క్రీడలు జరుగుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో కోకో కబ్బడ్డీ,వాలీబాల్,షటిల్,క్రికెట్ ఆటలునిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,యువకులల్లో శారీరక,మానసిక దృఢత్వం కోసం క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 45 రోజుల పాటు ఈ క్రీడా పోటీలునిర్వహించడం జరుగుతుందన్నారు. అడుదాం ఆంధ్ర కార్యక్రమంలో 1లక్షా34వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో 11వేల700 టీమ్‌లు పాల్గొటున్నాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో 1కోటి20లక్షల మందిని బాగస్వాములుగా చేయడం జరిగిందన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అంబాడిజర్స్ రాహుల్,వరుణ్,శివనాగిరెడ్డి,డిఎస్‌డిఓ పాల్,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్అర్జున్‌రావు,డిఈవో రామారావు,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి

తాడేపల్లి,డిసెంబర్ 26,ప్రభాతవార్త : వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ



బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అభివృద్ధికి బడుగు,బలహీన వర్గాలకు చేయూత నిచ్చిన నేతగా వంగవీటి మోహనరంగా గుర్తింపు పొందారని కొనియాడారు.విజయవాడ తూర్పు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రాష్ట్రమంతా సుడిగాలి పర్యటన చేసి యువతకు చేయూత నిచ్చారు.వంగవీటి మోహనరంగా అడుగుజాడల్లో నడిచి 2024లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసే వరకు సైనికుల్లా పోరాడాలని యువతకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో చిలకా కార్తీక్,గోలి సాంబశివరావు,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం

తాడేపల్లి,డిసెంబర్ 26,ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వార్షికోత్సవం సందర్భంగా తాడేపల్లిలో సిపిఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంపై సిపిఐ సీనియర్ నాయకులు మానికొండ డాంగే జెండాను ఆవిష్కరించారు.గేటు వద్దనున్న సిపిఐ స్థూపం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు మునగాల రామారావు జెండాను ఆవిష్కరించారు.నెహ్రుబొమ్మ సెంటర్‌లో కర్రి సీతారామయ్య స్థూపం వద్ద సిపిఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.నులకపేటలో రామారావు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925లో మన దేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో ఆవిర్భవించడం జరిగిందన్నారు.భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కోసం పెద్దఎత్తున ఉద్యమంలో పాల్గొని దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు నిర్వహించి స్వాతంత్ర్యం కోసం ఉద్యమించామన్నారు.దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజలందరికీ సమాన రాజకీయ,ఆర్థిక అవకాశం కోసం పోరాటాలు చేసిందన్నారు.భూసంస్కరణల అమలుకోసం పెద్దఎత్తున ఉద్యమించిందని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఖాశీం,శీలం శ్యామ్,కర్రి సురేష్,బోసు, ప్రశాంత్,తులసీరామ్,ప్రసన్న కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రేపు అక్షతలు పంపిణీ

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: అయోధ్య రాముని అభిషేకించిన అక్షతల స్పర్శ పంపిణీ కార్యక్రమం ఈ నెల 28వ తేదీని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ చెప్పారు. జిల్లెళ్ళమూడి అమ్మ జన్మించిన మన్నవ గ్రామంలో మండలంలోని రామభక్తులందరి సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన్నవ గ్రామంలో 28వ తేదీన కమిటి సభ్యులకు అందజేస్తామని, వారు మండలంలోని ప్రతి ఇంటికి వీటిని చేరవేస్తారన్నారు. వివరాలకు సెల్, వాట్సాప్ నెం:9346465846 సంప్రదించవచ్చని చెప్పారు.

## జిల్లాలో సమర్ధవంతంగా నేరాల కట్టడి

బాపట్లరూరల్,డిసెంబర్26,ప్రభాతవార్త : నిస్పక్షపాతకంగా,పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడూ జిల్లా పోలీస్ శాఖ ముందుంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వార్షిక నేర నివేధిక క్యాక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాదిగణనీయంగా తగ్గిందన్నారు. కిడ్నాప్ ,మర్డర్‌లు 23 శాతం తగ్గిందన్నారు.దొంగతనాల నియంత్రణ చేశామన్నారు.రాత్రిసమయాల్లో పోలీస్ సిబ్బ ంది బీట్లు పెంచడం కోసంపాతనేరస్తులపై



నిఘా పెంచడం వలన దొంగతనాల శాతం తగ్గిందన్నారు. 2023లో 70 శాతం డిస్పోజ్ చేశామన్నారు. దిశ యాప్ వినియోగం వలన నేరాల సంఖ్య బాగా తగ్గిందన్నారు. మహిళా పోలీసుల చేత దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ 44 శాతం ఎక్కువగా కేసులునమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని కట్టడి చేసి ఇతర నేరాలను అదుపుచేయవచ్చునని బావించి మొత్తం 12219 కేసులునమోదు చేయడం జరిగిందన్నారు దాని ద్వారా నేరాలు బాగాతగ్గాయన్నారు. యువత మాదక ద్రవ్యాల ఊబిలోకూరుకు పోకుండా అన్ని విద్యా సంస్థల్లో సంకల్పం కార్యక్రమానికి శ్రీకారంచుట్టామన్నారు.రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచి ప్రతి వారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్ళే విధంగా చేయడమే కాకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కోర్టు కేసులను ఎప్పటి కప్పుడు సమీక్షలు జరిపి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయగలిగామన్నారు. నాటుసారా తయారి ,విక్రయాలు అదుపు చేసి వారికి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీస్ సిబ్బ ంది సమిష్టి బాగస్వామ్యంతో నేరాల సంఖ్య తగ్గించకలిగామన్నారు. అనంతరం జిల్లా పోలీస్ క్యాలెండర్ అవిష్కరణ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,రేపల్లె డిఎస్పీ మురళీకృష్ణ,బాపట్ల డిఎస్పీ వెంకటేశ్వర్లు,చీరాల డిఎస్పీ ప్రసాదరావు,ఎఆర్ డిఎస్పీ ప్రేమ్‌కుమార్,ఎస్బీఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ,సిబ్బ ంది తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేకుండా పనిచేస్తా

బాపట్ల,డిసెంబర్26,ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని స్టువార్టుపురంలో మీ మాట నా బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఇంటింటికి



చేరువ చేయాలనే లక్ష్యంతోనే మీ మాట నా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనీ గెలిపిస్తే అవినీతి లేకుండా పనిచేస్తానన్నారు.తెలుగుదేశం పార్టీ పాలనలో స్టువార్టుపురంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. వైసిపి ప్రభుత్వంలో దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. వైసిపిప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిని మ్యానిఫెస్టోలోని ఆరు పథకాలను అమలు చేస్తామన్నారు. అనంతరం టిడిపి నాయకులు చుక్కా పాల్,గాజుల కేశవ గాంధీ అధ్వర్యంలో 20 మంది వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్ధంపుచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల శివ,నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే నిత్యావసరాలు పంపిణీ



కొల్లిపర, డిసెంబరు 26,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారలకు ఉచితంగా బియ్యం, సబ్సిడీపై చక్కెర, కందిపప్పు, గోధుమపిండి ప్రతి నెలా పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ నాంచారయ్య తెలిపారు. ప్రతి నెలా ఎండియు వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఇంటి వద్దకు వచ్చినపుపడు తీసుకోని పరిస్థితిలో ప్రతి నెలా 17వ తేదీన సంబంధిత సచివాలయం వద్ద ఎండియు వాహనం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ఏమైనా సమస్యలున్నట్లయితే ట్రోల్ ఫ్రీ నెం:1967కు తెలియజేయాలన్నారు. సమావేశంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎఎస్ఓ మనోహరరెడ్డి,ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులున్నారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలి

కొల్లిపర, డిసెంబరు 26,ప్రభాతవార్త: సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని సిపిఎం నాయకుడు భావనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొల్లిపరలో అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శిబిరానిన మంగళవారం పరిశీలించిన భావనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడనాడి సమస్యలకు అంగన్‌వాడీలను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలజ్యోతి, సీతమ్మ, శివపార్వతి, ఆదిలక్ష్మి, దీప్తి, శ్రీలక్ష్మి, సువర్ణలత, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి వర్ధంతి వేడుకలు

కొల్లిపర, డిసెంబరు 26,ప్రభాతవార్త: వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలను మండల పరిధిలోని అత్తోటచ, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన యూత్‌నాయకులు యర్రు వెంకయ్యానాయుడు, చందు సత్యనారాయణ, బొద్దులూరు అశోక్‌నాయుడు, టిడిపి నాయకులు కొఠారు ఆంజనేయులు, దాసరి నరసయ్య, అల్లాబక్షులు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన నాయకుడు రంగా అని చెప్పారు. ఆనాటి పరిస్థితులను ఒకసారి మననం చేసుకొన్నారు. వంగవీటి మోహనరంగా ప్రజానాయకుడిగా ఎదిగిన తీరును వివరించారు.



## క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత

కొల్లిపర, డిసెంబరు 26,ప్రభాతవార్త: క్రీడల ద్వారా మానసిన ప్రశాంతత పొందవచ్చని ఎంపిపి భీమవరపు పద్మావతి చెప్పారు. స్థానిక ఎఆర్ఆర్ కళాశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలపెట్టుకొని ఇలాంటి పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీల ద్వారా ఎవరి సత్తా ఏమిటో తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. క్రీడాకారుల్లో దిగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. ఎఆర్ఆర్ కళాశాల కార్యదర్శి అవుతు కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమండల ఉపాధ్యక్షుడు కళ్లం వెంకటప్పారెడ్డి, మాజీ సర్పంచి చంద్రశేఖరరెడ్డి, పరిపాలనాధికారి చంద్రమోహన్, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

పొన్నూరు, డిసెంబరు 26,ప్రభాతవార్త: యువత క్రీడల్లో రాణించాలని, తద్వారా ప్రతిష్టను పెంచుకోవచ్చని ఎంపిపి భవనం పద్మలీల సూచించారు. ఆడుదాం ఆంధ్రా పోటీలను మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తాయన్నారు. క్రీడలు మనస్సు చురుగ్గా పనిచేసేందుకు దోహదపడతాయన్నారు. క్రీడల్లో రాణించిని విద్యార్థులకు ఉద్యోగాల్లో కూడా ప్రధాన్యత ఉంటుందన్నారు. యువతలో నిబిడీకృతమై ఉన్న సామర్థ్యాన్ని వెలికితీసేందుకు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభించారన్నారు. గ్రామస్థాయి, మండలస్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిల్లో రాణించిన క్రీడాకారులకు మంచి నగదు పారితోషికాలను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారన్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: శ్రీలీల

**రవికాంత్ పేరపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్ గమ్.. మానస చౌదరి హీరోయిన్.. ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తున్న ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ మానస చౌదరి మీడియాతో మాట్లాడారు...**

**బబుల్‌గమ్‌తో జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది.? మీ నేపథ్యం గురించి చెప్పండి?**

నేనుచిత్తూరు జిల్లా పుత్తూరులోపుట్టాను... చెన్నైలో పెరిగాను.. నాన్న బిజినెస్ చేస్తారు. నాకుఎలాంటి సినిమా నేపథ్యం లేదు.. పరిశ్రమలోకి వెళ్తానని చెప్పినపుడు ఫ్యామిలీ చాలా సపోర్ట్ చేసింది.. చదువు పూర్తయ్యాక తర్వాత మోడలింగ్ స్టార్ట్ చేశాను.. ఒక స్నేహితుడి ద్వారా దర్శకుడు రవికాంత్ గారికి నా ప్రొఫైల్ సెండ్ చేశాను.. ఆయనకు నచ్చి టీం నుంచి నాకు కాల్ వచ్చింది.. తర్వాత ఫొటో షూట్ చేశాం... అలా జర్నీ స్టార్ట్ అయ్యింది.

**ఇది మీ మొదటి సినిమా కదా.. ఈ అనుభవం గురించి చెప్పండి?**

రవికాంత్ అండ్ టీం చాలా సరదాగా ఉంటారు.. బబుల్‌గమ్ కథ లవ్, రెస్పెక్ట్ గురించి ఉంటుందఇ.. సినిమా యూనిట్ కూడ నాపై ఎంతో ఆప్యాయత, గౌరవాన్ని చూపించింది.. సెట్‌లో చాలా కంఫర్టబుల్‌గా చూసుకున్నారు.. మోడలింగ్ వలన నాకు కెమెరా ఫియర్ లేదు.. సినిమా విషయానికొస్తే దర్శకుడి విజన్ న్యాయం చేస్తున్నానా లేదా అనే దానిపైనే దృష్టిపెట్టాను..

**బబుల్‌గమ్ కథ విన్నపుడు ఎలా అన్పించింది?**

రవికాంత్ ఈ కథ చెప్పినుడు చాలా నచ్చింది.. 22 ఏళ్ల ఏజ్ గ్రూప్ వాళ్లు ఎలా ఉంటారో అలానే అన్పించింది. చాలా రియలిస్టిక్‌గా ఉండే కథ. అందులో ఉండే సన్నివేశాలను బోల్‌నడ అనటం కంటేచాలా బ్యూటిఫుల్‌గా ప్రజెంట్ చేశారని చెప్పాలి.



## నా పాత్ర అందరికీ నచ్చేలా ఉంటుంది

**ఇందులో హీరో సుమగారి అబ్బాయి అనగానే మీ ఫీలింగ్ ఏంటి?**

భవిష్యత్ చాలా బావుంటుందని అన్పించింది.. మరో ఆలోచన లేకుండా సినిమా చేశాను.

**మీరు మోడల్ కదా.. ఈ పాత్ర కోసం మీరు ఇచ్చిన ఇన్‌పుట్ ఏంటి?**

ఇందులో జాన్వీ పాత్రలో కన్పిస్తా.. తను ఫ్యాషన్ డిజైనర్.. దర్శకుడు ఈపాత్రకు సహజంగా కన్పించే నటులనే ఎంపిక చేసుకున్నారు.. ఇందులో రియల్ లైఫ్‌కి దగ్గరగా ఉన్న పాత్రలనే తీసుకున్నారు.. ఫొటోషూట్ జరిగినపుడు నా లైఫ్‌కి సంబం ధించి కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాత్ర సహజంగా దగ్గరగా తీర్చిదిద్దటానికి వాటిని ఊడా మౌల్‌నడ చేశారని అన్పించింది.. గతంలో ఏమోజీ అనే వెబ్‌సిరీస్ చేశాను. అయితే అప్పటికీ నటన నాకు కొత్త. బబుల్‌గమ్ విషయానికొస్తే చాలా మెరుగయ్యాను.. పాత్రస్వరూపాన్ని అర్థం చేసుకుని చేశాను. జాన్వీపాత్ర ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.. అలాగే రోషన్ నుంచి కూడ చాలా నేర్చుకున్నాను.

# సినీపాత్రికేయంలో ఆరు దశాబ్దాలుగా వాశిరాజు

అరవై సంవత్సరాల విజయవంతమైన , నిర్వివాదమైన పాత్రికేయ జీవనం పూర్తిచేసుకున్న సీనియర్ జర్నలిస్టు వాశిరాజు ప్రకాశం.. ఈ సుదీర్ఘ కాలంలో ఎన్నో విజయాలు, గౌరవాలు అందుకున్నారు. జర్నలిజమే తన జీవిత పరమావధిగా, అంకితం అయిన వాశిరాజు పాత్రికేయ జీవనంతోపాటు చలన చిత్ర నిరానమతగా తనదైన ముద్ర వేసుకున్న సవ్యసాచి.. తెలుగు పాత్రికేయుడిగా రెండుసార్లు భారత రాష్ట్రపతి పురస్కారం అందుకోవటం ఆయన చేసిన కృషి, పరిమళించిన రచనా ప్రతిభకు చక్కటి నిదర్శనం.. 2001, 2005 సంవత్సరాల ఈ జాతీయ పురస్కారాలను న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో అప్పటి రాష్ట్రపతుల చేతులమీదుగా అందుకున్నారు. జర్నలిస్టుగా హైదరాబాద్‌కు చెందిన 'గోలకొండ పత్రిక'లో విలేకరిగా, సహాయ సంపాదకునిగా పనిచేసిన వాశిరాజు తనకు 18 ఏటనే తొలి అవకాశం ఇచ్చిన నూకల సర్వోత్తమరెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞత తెలియజేశారు.. ఆ తర్వాత దశలో చెన్నై పయనించి అక్కడే కొంత కాలం ఆంధ్రపత్రిక వారపత్రికలో ఉప సంపాదకునిగా, తదనంతరం ఇంగ్లీషు పత్రికలు ఫిల్మ్‌ఫేర్, స్టార్ అండ్ స్టైల్ , కన్నడ, తమిళ, మలయాళ పత్రికల చెన్నై సినిమా విలేకరిగా పనిచేస్తూ, అదే కాలంలో చలనచిత్ర నిర్మాతగా బంగారు నంది, మరెన్నో



నందులు అందుకున్న ప్రసిద్ధ తెలుగు చిత్రం 'కాలం మారిందఇ' అగ్రశ్రేణి దర్శకుడు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో నిర్మించారు. అదే ప్రయాణం లో చలనచిత్ర రంగానికి సన్నిహితులవుతూ, మరోవైపు 'వార్త' ఆదివారం సంచికలో 25 సంవత్సరాల కాలం నిర్వరామంగా 'చిత్రభారతి' శీర్షికలో పాఠకుల అభిమానం సంపాదించుకున్నారు. ఢిల్లీ చలనచిత్ర పురస్కారాలతో పాటు మూడు సార్లు జ్యూరీ సభ్యులుగా సినీ పరిశ్రమకు ఆత్మీయులయ్యారు..

**దళిత వైభవం ఆయన కలల పంట:**

దళిత పరిమళం.. ప్రధాన లక్ష్యంగా 1972లో కాలం మారింది.. అనే సినిమా నిర్మించిన వాశిరాజు ఏభై సంవత్సరాల తర్వాత అదే దళిత మానవతా ప్రగతి లక్షనయంగా ఇటీవలే మానవతా పరిమళం నిర్మించారు.. ఒకటే కులం, ఒకటే మతం ఆదర్శంతో తయారైన ఈ విద్యా విషయ చిత్రం నేటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అందరి అభిమానం అందుకుంది. మరో జాతీయ సమైక్యతా చిత్రం నిర్మించి, ఆస్కార్ అవార్డు అందుకో వాలని ఆయన నిర్విరామ కృషిచేస్తున్నారు. కథ, దర్శకత్వం శ్రీమతి గెడ్డం పద్మ స్థానికంగా ప్రముఖ న్యాయవాది.. కావటంతో తెలుగు సినిమాకు తొలి మహిళా దర్శకురాలిగా పరిశ్రమ విరబూసింది.. మరోవైపు జర్నలిస్టుగా కృషి, రచనలు సాగుతున్నాయి.

**పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌టైటిల్ పాత్రలోనటించిన భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ 1 సీజ్ ఫైరన.. హోంబలే ఫిల్మ్ బ్యానర్‌లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈసినిమాను రూపొందించారు. మోస్ట్ అవెయిటెడ్ మూవీగా అనౌన్స్‌మెంట్ రోజు నుంచి ఈచిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా డిసెంబర్ 27న విడుదల కానుంది.. సలార్ సీజ్‌ఫైర్ చిత్రంలో రాధా రమ పాత్ర చేసిన శ్రియారెడ్డి సినిమా గురించి విషయాలను వెల్లడించారు.**

ప్రశాంత్‌నీల్ సింపుల్‌గా సలార్ గురించి చెప్పినపుడు ముందు వద్దన్నానుజ కానీ ఆ సమయంలో నేను సినిమాలు చేయకూడదని అనుకున్నాను.. అయితే నీల్ మాత్రం తన పట్టు వదల్లేదు.. నన్ను నటించాలని అన్నారు.. ఓసారి స్క్రిప్టు విని నిర్ణయం తీసుకోమని అన్నారు. హీరో ఎవరైనా పర్లేదు. నా క్యారెక్టర్‌కు ప్రాధాన్యత ఉండాలని చెప్పాను.. .లేదు నీ రోల్ చాలా బావుందని నన్ను నమ్మి అన్నారు. నిజానికి ఒరిజినల్ స్క్రిప్టు నా క్యారెక్టర్ లేదు.. అయితే ప్రశాంత్ సలార్ మీద వర్క్‌చేసున్ననపుడు లేడీ విలన్ ఉంటే బావుంటుందని భావించారు. నీల్ గారికి నాపాత్రను ఏదో విలనీగా, అరుస్తున్నట్టు చూపించాలనే ఉద్దేశ్యం లేదు.. విలనిజం టచ్ ఉంటూనే అందంగా కన్పించేలా నా పాత్రను డిజైన్ చేసుకున్నారు.. ముందు నుంచి అదే విషయానిన ఆయన చెబుతూవచ్చారు. రాధా రమ పాత్రను డిజైన్ చేస్తున్నపుడు లుక్ పరంగా చాలా డిస్కషన్స్ చేసుకున్నాం.. వెండితో నా ఆభరణాలు

## సలార్ సీజ్ ఫైర్..ను మించి సలార్ పార్ట్ 2 ఉంటుంది



చేయించారు.. టాటూ కూడ ఉండాలని అనుకున్నాం. కానీ మళ్లీ లుక్ పూర్తి విలనీగా అన్పిస్తుంది.. అలా ఉండకూడదు కదా.. అని టాటూ కూడ వద్దనుకున్నాం.. సినిమా ఆసాంతం నేను, నీల్ ఎపుడూ గట్టిగా డిస్కస్ చేసుకుంటూ ఉండేవాళ్లం పొగరు సినిమా చూసిన తర్వాత ప్రశాంత్ నీల్ నన్ను రాధా రమ పాత్రకు ఎంపిక చేసుకున్నారు.. ప్రభాస్ చాలా స్వీట్ పర్సన్.. చాలా కూల్‌గా ఉంటారు.. తన పని తాను చేసుకుంటూ పోతారు.. పృధ్వీరాజ్ సుకుమార్ విషయానికొస్తే.. తను కూడా ఎక్కువగా మాట్లాడరు.. తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతుంటారు.. గేమ్ ఆఫ్ థ్రోన్స్, కేజీఎఫ్, బాహుబలి సినిమాలను గమనిస్తే వాటి మొదటి భాగాలు ఎవరికీ అర్థంకావు.. సలార్ కూడ అంతే.. సలార్ సీజ్ ఫైర్ మేం అసలు కథేంటి అనే విషయాన్ని ఎస్టాబ్లిష్ చేయటానికి ప్రయత్నించాం.. ఇక సెకండ్ పార్ట్ చూస్తే నెక్ట్స్ లెవల్‌లో ఉంటుంది... దాని కోసం వెయిట్ చేయాల్సిందే.. రాధా రమ పాత్రను చూసిన తర్వాత ఇండ్రస్టీ నుంచి చాలా మంది ఫోన్‌చేశారు. అభినందించారు. సాలార్ సీజ్ ఫైర్‌లో నా పాత్ర పెద్దగా కన్పించదు. సెకండాఫ్ పార్ట్‌లోఎక్కువగా కన్పిస్తాను. సలార్ సీజ్‌ఫైర్‌ను మించేలా సెకండ్ పార్ట్ ఉంటుంది.. పవన్‌కళ్యాణ్ ఓజీ సినిమా విషయానికొస్తే.. అద్భుతమైన స్క్రిప్ట్ అనే చెబుతాను.. ఎమోషనల్ రోలర్ కోస్టర్ మూవీ.. యాక్షన్ ఎలిమెంట్స్‌తోపాటు బలమైన ఎమోషన్స్ ఉంటాయి.. ప్రకాష్‌రాజ్, అర్జున్ దాస్, ఇమ్రాన్ హాష్మి వంటి గొప్ప నటీనటులు అలరించ బోతున్నారు.. ఓజీ చిత్రంలో నేను నెగటివ్ రోల్ చేయటం లేదు... సినిమాలో నాకు, కళ్యాణ్‌గారికి ఉన్న రిలేషన్‌పాత్ర గురించి చెప్పను..ఇపుడు ఎక్కువ వివరాలు చెప్పలేను.. సలార్, ఓజీల్లో చాలా డిఫరెంట్ పాత్రల్లో కన్పించబోతున్నా.. ఓజీ తర్వాత రిటైర్ అయిపోతానేమో (నవ్వుతూ). నారోల్ అంత గొప్పగా ఉంటుంది.

# కమర్షియల్ అంశాలున్న 'డెవిల్': నందమూరి కళ్యాణ్‌రామ్

**డిఫరెండ్ పాత్రలను,.చిత్రాలను ఎంపిక చేసుకుంటూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్ ... అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈసినిమాను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

2021లో శ్రీకాంత్ విస్తా నచ్చి నాకు డెవిల్ కథను నెరేట్ చేశారు... అపుడు 1940 బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథలో హీరో క్యారెక్టర్ డిఫరెంట్‌గా అన్పించిది.. ఈ తరహా సినిమా డెవిల్.. కథ వినగానే నన్ను దృష్టిలోపెట్టుకునే ఈ కథనుచేశారా? అని అడిగాను.. అపుడాయన నేను దీన్ని కథగానే చేశాను... అభిషేక్ మీకు నెరేట్ చేయటమంటే కమర్షియల్ హీరో కదా.. ఆయన ఒప్పుకుంటారి అని అనున్నానని అన్నారు.అపుడు నేను శ్రీకాంత్‌కు రెండు విషయాలు చెప్పాను.. హీరో క్యారెక్టర్ బ్యాక్‌డ్రాప్ అలాగే ఉండనిచ్చి కమర్షియల్ పంథాలో స్క్రిప్టు మార్పులుచేస్తే సినిమా చేద్దామని చెప్పా... అప్పటికే బింబిసార సినిమా సగం పూర్తయింది.. ఆ తర్వాత దీనికి ఏడాది సమయం పట్టింది.. మేకింగ్ కోసం ఏడాది సమయం తీసుకోవటం జరిగింది. ప్రేక్షకులకు కొత్త సినిమాలను అందిం చాలని నేను ఎపుడూ ప్రయత్నిసుంటాను..ఒక్కసారి కమర్షియల్ ఎలిమెంట్స్ మిస్ అవుతుంటాను.. ఉదాహరణకు ఎమిగోస్ సినిమా విషయానికొస్తే.. అందులోడాపల్ గ్యాంగర్ అనే కొత్త కాన్సెప్ట్ ఉంటుంది.. దాన్ని చెప్పేక్రమంలో ఎక్కడో ఇంకొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ చేయాలనే ఆలోచన నాకు ఆరోజు రాలేదు.. డైరెక్టర్‌తో కూర్చొన మాట్లాడే ఆ పని చేసుండాల్సింది. ఆ తప్పు నాదే. అందువల్ల మిస్ అయ్యిందని అనుకుంటున్నాను.. ఈ సినిమా విషయంలో కమర్షియల్ అంశాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను.. ఇన్వెస్టిగేషన్ మూవీలో కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ అయ్యి ఉండటం నాకు కొత్తగా అన్పించింది. ఇది పాక్క ఫిక్షనల్ మూవీ.. మేంచేసిన సినిమాలు గొప్పగా ఉండాలని అనుకుంటాం... అందుకనే అవుట్‌పుట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటాం.. నేను, తారక్ దేవర విషయంలో క్లియర్‌గా ఉన్నాం.. ఇద్దరికీ మాకొక క్లారిటీ వచ్చి క్లియర్‌గా లేకపోతే ఓ న్యూస్ గురించి స్పందించకూడదని నిర్ణయించుకున్నాం. నటుడిగా 20 ఏళ్ల జర్నీ పూర్తయింది.. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నా.తండ్రిగా, భర్తగా, సినిమాల పరంగా చాలా విషాలు నేర్చుకున్నాను.



# అక్కినేని నాగచైతన్య 'తండేల్' ముచ్చట్లు

అక్కినేని నాగచైతన్య, చందూమొండేటి , గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్నచిత్రం తండేల్.. రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితం ఉడిపిలోప్రారంభమైంది... అల్లు అరవింద్ సమర్పణలో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుగుతున్న ఈ మూవీ షెడ్యూల్‌లో టీం కొన్ని సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌నుషూట్ చేస్తోంది.. ప్రస్తుతం సముద్రం మధ్యలో అడ్రినలిన్



పంపింగ్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు.టీం షేర్ చేసినఫొటోలోనాగచైతన్య,సముద్రం వైపు నడుస్తూ ఆనందంగా కన్పిస్తునాననరు. మేకర్స్ త్వరలోన కొన్ని ఎక్సయిటింగ్ ఆప్‌డేట్స్‌తో రానుంది.. కంప్లీట్ మేకోవర్ అయిన నాగచైతన్య ఈసినిమాలో మునుప్నెడూ లేని గెటప్‌లో కన్పించను న్నారు.. షూట్ ప్రారంభించటానికి ముందు ఇంటెన్స్ ట్రైనింగ్ హోంవర్క్‌చేశారు యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతునన ఈచిత్రంలో నాగచైతన్య సరసన సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. తండేల్ చిత్రం పూర్తి భిన్నమైన నేపథ్యలోసాగే ప్రేమకథగా రాబోతోంది.

# కొత్త రవితేజను చూస్తారు: రవితేజ



మాస్ మహారాజు రవితేజ చిత్రం ధమాకా విడుదలై ఏడాది పూర్తిచేసుకుంది.. మరోవైపు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలోన రవితేజ తాజా చిత్రం ఈగల్... ఈచిత్రం సంక్రాంతి కానుకగా రానుంది.. జనవరి 13న విడుదల కానుందని తెలిపారు. ఈనేపథ్యంలో ఈగల్ అండ్ ధమాకా సెలబ్రేషన్స్ నునిర్వహించారు.. రవితేజమాట్లాడుతూ, నిర్మాత విశ్వప్రసాద్ గారికి అభినందలు అని తెలిపారు. ధమాకా నిన్నో, మొన్నో విడుదల అయినట్టు ఉందన్నారు. ఈగల్ సినిమా విషయానికొస్తే.. కార్తీక్‌ని కెమెరామెన్‌గా చూశామన్నారు.. ఇపుడు దర్శకుడిగా చూడబోతున్నామని తెలిపారు. ఈసినిమాతో కార్తీక్‌ను చాలా బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందని నా బలమైన నమ్మకం అన్నారు. ఇందులో ప్రేక్షకులకు ఒక కొత్త రవితేజను చూపించబోతున్నారని అన్నారు.. అది నాకు చాలా తృప్తిని ఇచ్చిందన్నారు.. ఈసినిమాలో కొత్త కావ్యాథాపర్ కన్పిస్తుందన్నారు. ఆపాత్ర నాకు చాలా నచ్చిందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కావ్యా థాపర్, శ్రీలీల, హైపర్ ఆది, శ్రీనివాస్ అవసరాల తదతరులు మాట్లాడారు.

# రామమందిర ప్రారంభోత్సవానికి వామపక్షాలు దూరం

## స్పష్టత లేని కాంగ్రెస్ ధోరణి
## అద్వానీ, జోషిల హాజరుపై సందేహాలు




**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** అయోధ్యలోప్రతిష్టాత్మకంగా నిర్మించిన రామమందిరం ప్రారంబోత్సవ కార్యక్రమానికి పలువురు నేతలు వెళ్లకూడదన్న నిర్ణయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా వామపక్షాలకు చెందిన నాయకులు అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికలకోసం అధికార బిజెపి వాడుకుంటున్నదని మతాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం వీలుకాదని అన్నారు. వీరంతా కూడా రామమందిర ప్రారంభోత్సవ ఆహ్వానాలను తిరసనకరించారు. సిపిఎం నాయకురాలు బృందాకారత్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాను సారం ఈ కార్యక్రమానికి వెళ్లకూడదని నిర్ణయిం చినట్లు తెలిపారు. మతపరమైన విశ్వాసాలు ఎవరికైనా ఉంటాయని అయితే రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె పేరొనకన్నారురు. మతాన్ని రాజకీయాఆలకు ఆయుధంగా వాడుకోవడాన్ని తమ పార్టీ వనయతిరేకిస్తుందని కారత్ తెలిపారు. ఈవిమర్శలపై కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాట్లాడుతూ ఆహ్వానాలు అందరికీ పంపిం చామని, అయితే రాముడి నుంచి పిలుపు వచ్చిన వారంతా వస్తారని అన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కపిల్‌సిబాల్‌మాట్లాడుతూ రాముడు తన గుండెల్లో ఉన్నాడని, అందువల్ల తాను ఈ వేడుకకు అత్యవసరంగా వెళ్లాలని భావించడంలేదని, ఎన్నికలకు ముందు బీజేపి తన బలప్రదర్శనకోసమే ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిందన్నారు. రాముడు ప్రవచించిన సత్యాన్వేషణ, సర్వమత సహనం, త్యాగం, పరస్పర గౌరవం బోధించాడని, అయితే ఆచరణలో ప్రస్తుతం వాటికి విరుద్ధంగా నడుస్తున్నారని ఎద్దేవాచేసారు. సిపిఐ పార్టీ కూడా రామమందిర కార్యక్రమానికి హాజరుకావడంలేదని ప్రకటించింది. మతపరమైన కార్యక్రమాలను రాజకీయాలకు ముడిపెట్టడం, ఎన్నికలకోసం బలప్రదర్శనగా ఉందని అందుకే తమ పార్టీ హాజరుకావడంలేదని ప్రకటించారు. దీనిపై మహారాష్ట్ర డిపూనయటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ మీకు ధైర్యం ఉంటే అయోధ్యకు రావాలని వస్తే మేం మందిర ప్రాశస్త్యాన్ని స్వయంగా చూపిస్తామని అన్నారు. అయితే ఈకార్యక్రమానికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, ఆధిర్‌రంజన్‌చౌదరి వంటిసీనియర్లు వస్తారా లేదా అన్నదే ఇపుడు చర్చ నడుస్తోంది. రామమందిర ట్రస్టు మాత్రం అందరికీ ఆహ్వానాలు పంపించింది. ఆధిర్‌రంజన్ చౌదరి, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌లకు ఆహ్వా నాలు వెళ్లాయి. అయితే రాహుల్ గాంధీకి ఆహ్వా నం ఉందా అన్నది తెలియరాలేదు. ఒకవేళ పార్టీ కనుక హాజరయితే పార్టీకి పట్టుకొమ్మలుగా ఉన్న మైనార్టీలు దూరం అవుతారన్న భయం కూడా ఉంది. ప్రత్యేకంచి ముస్లిం ఓటుబ్యాంకు దెబ్బతిం టుందని, 80 ఎంపిస్థానాలున్న రాష్ట్రంలో తీవ్రప్ర ్భావం చూపిస్తుందని భావిస్తున్నారు. దేశ జనాభాలో 20శాతం వరకూ వారే ఉన్నారు. ఆహ్వానాలు అయితే వచ్చాయని అయితే పార్టీ వైఖరి ఏమిటన్నది జనవరి 22వ తేదీనే స్పష్టం అవుతుందని సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ అన్నారు. సీనియర్‌నాయకుడు దిగ్వి జయ్‌సింగ్ మాట్లాడుతూ అభ్యంతరం ఏముం టుందని, సోనియా వెళతారు లేదా ఒక ప్రతినిధి బృందం వెళుతుందనిఅన్నారు. ఆనాడు అయోధ్య రామమందిర నిరానమణంకోసం అవిరళంగా కృషిచేసిన ఎల్‌కె అద్వానీ, మురలీమనోహర్ జోషి లకు ఆహ్వానాలు వెళ్లాయా లేదా అన్నది ట్రస్టు కూడా ధృవీకరించడంలేదు. ఈ ఇద్దరు వృద్ధనే తలను బిజెపి తీవ్రస్థాయిలో అవమానిస్తోందన్న వాదన కూడా లేవనెత్తారు. అయితే విశ్వహిందూ పరిషత్ నేతలు మాత్రం స్పందించారు. ఆహ్వా నాలు పంపించామని వారు వస్తారా లేదా అన్నది స్పష్టత లేదని వెల్లడించింది. విహెచ్‌పి తన ప్రకటనలో ఇద్దరు సీనియర్లు తప్పక వచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారని వెల్లడించింది. మొత్తంగా చూస్తే అయోధ్యరామమందిర ప్రారంబోత్సవం వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఓటుబ్యాంకు మైలేజి కోసమేనన్నది ప్రతిపక్షాల విమర్శగా ఉంది.

## ఒకదానితో ఒకటి ఢీ కొని ఆరు వాహనాలు దగ్ధం
## ముగ్గురు సజీవ దహనం

**భోపాల్, డిసెంబరు 26:** మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకొంది. ఓ ట్రక్కు అదుపు తప్పి ముందున్న వాహనాల పైకి దూసు కెళ్లింది. దీంతో ఒకదానితో ఒకటి ఢీకొన్ని వాహనాల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ట్రక్కుతోపాటు మరో ఐదు వాహనాలు దగ్ధమ య్యాయి. ముగ్గురు సజీవ దహనమయ్యారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, థార్ జిల్లాలోని ఆగ్రా–ముంబై జాతీయ రహదారిపై ఓ ట్రక్కు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పింది. ముందున్న ఐదు వాహనాలపైకి దూసు కెళ్లింది. వెంటనే మంటలు వ్యాపించడంతో ఆరు వాహ నాలు కాలి బూడిదయ్యాయి. మంటల్లో చిక్కుకుని ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచా రం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షత గాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నెతన్యాహుకు చేదు అనుభవం



**టెల్‌అవీవ్, డిసెంబరు 26:** ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం మొదలై 80 రోజులు దాటింది. ఇప్పటికీ హమాస్ చెరలో ఉన్న బందీలు ఇంకా విడుదల కాలేదు. మరోపక్క ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేక పార్లమెంటరీ సెషన్‌లో మాట్లాడారు. అయితే బందీల కుటుంబాల నుంచి ఆయన వ్యతిరేకత ఎదుర్కొన్నారు. నెతన్యాహు మాట్లాడుతున్న సమయంలో పార్లమెంట్ గ్యాలరీలో ఉన్న బందీల బంధువులు ఆందోళనకు దిగారు. బందీల ఫోటోలు, పేర్లు ఉన్న పోస్టర్లు, ప్లకార్డులను ప్రదర్శించారు. బందీలను విడిపించేందుకు మరింత సమయం కావాలని నెతన్యాహు చెప్పగా, వారంతా సమయం లేదని కేకలు వేశారు. ఇప్పుడే! ఇప్పుడే! అంటూ నినాదాలు చేశారు. 'మీరు వారిని తిరిగి తీసుకువస్తారని మేం నమ్ముతున్నాం', 'అక్కడ మీ బిడ్డలే ఉంటే ఏం చేసేవారు?' 'ఇప్పటికే 80 రోజులు గడిచాయి. ఒక్కో నిమిషం నరకంలా అనిపిస్తుంది' అని ప్లకార్డుల ద్వారా ఆ కుటుంబాలు తమ ఆవేదనను వెళ్లగక్కాయి. వారిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నిరంతర చర్యలు చేపడుతూనే ఉందని ఈ సందర్భంగా నెతన్యాహు వెల్లడించారు. 'నేను ఇప్పటికే బందీల కుటుంబాలతో సమావేశం అయ్యాను. వారి బాధలు విన్నాను. ఈ పవిత్ర మిషన్ మనల్ని ఏకం చేసింది' అని అన్నారు. మధ్యలో యుద్ధానికి స్వలనవ విరామాలు ఇవ్వడంతో కొంతమంది బందీలు విడుదలైన విషయం విదితమే. ఇప్పటికే 129 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఈ ప్రసంగానికి ముందునెతన్యాహు గాజాలో పర్యటించారు. యుద్ధానికి విరామం ఇస్తారంటూ మీడియాలో వస్తోన్న ఊహాగానాలను కొట్టిపా రేశారు. తాము యుద్ధాన్ని ముగించడం లేదని స్పష్టం చేశారు. సైనికపరంగా ఒత్తిడి ఉంటేనే, బందీల విడుదల సాధ్యమవుతుందన్నారు. హమాస్ అంతంకాకుండా శాంతి ఉండదని వ్యాఖ్యానించారు.

# పాక్ ఎన్నికల్లో తొలిసారి హిందూ మహిళ





**ఇస్లామాబాద్, డిసెంబరు 26:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నిక లకు సిద్ధమవుతోంది. వచ్చే యేడాది ఫిబ్రవరిలో అక్కడ జాతీయ అసెంబ్లీతో పాటు ప్రావిన్షియల్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓ హిందూ మహిళ పోటీ చేస్తుండడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి డాక్టర్ సవీరా పర్కాశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె–25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలుచేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్య ర్థులు ఉండాలంటూ పాకిస్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లాలోని జనరల్ స్థానం నుంచి డాక్టర్ సవీరా పరానకశ్ ఎన్నికల బరిలోకి దిగారు. పికె–25 స్థానానికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. జనరల్ స్థానాల్లో తప్పనిసరిగా ఐదు శాతం మహిళా అభ్యర్థులు ఉండాలంటూ పాకి స్థాన్ ఎన్నికల సంఘం ఇటీవల కీలక సవరణలు చేసింది. ఈ క్రమంలోనే బునేర్ జిల్లా లోని జనరల్ స్థానం నుంచి పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ టిక్కెట్‌పై సవీరా పోటీ చేస్తున్నారు. బునేర్ నుంచి సార్వత్రిక ఎన్నికలకు పోటీ చేస్తున్న తొలి మహిళ కూడా ఈమే కావడం విశేషం. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీ నుంచి సవీరా పర్కాశ్ 2022లో ఎంబిబిఎస్ పూర్తిచేశారు. ఆమె తండ్రి ఓం పర్కాశ్ రిటైర్డ్ డాక్టర్. గత 35 యేళ్లుగా ఓం పర్కాశ్, బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్న పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సభ్యుడిగా వ్యవ హరిస్తున్నారు. తండ్రి అడుగుజాడల్లోనే సవీరా కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆమె, బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 8న పాక్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 28,600 మంది పోటీ చేస్తుండగా, ఇందులో దాదాపు 3వేల మంది మహిళలున్నారు. అయితే హిందూ కమ్యూనిటీకి చెందిన ఏకైక మహిళ సవీరానే. ముస్లిం ప్రాబల్యం ఎక్కువగా ఉన్న బునేర్ నుంచి ఆమె పోటీ చేస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఆమెకు పలువురు హక్కుల కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మద్దతు ప్రకటిస్తున్నారు.

## ఉత్తరాఖండ్‌లో కూలిన ఇటుకబట్టీ గోడ
## ఆరుగురు కూలీలు దుర్మరణం మరికొందరికి గాయాలు

**రూర్కీ, డిసెంబరు 26:** ఉత్తరాఖండ్ లోని రూర్కీలో మంగళవారం ఘోర విషాదం జరిగింది. లహబోలి గ్రామంలో ఇటు కబట్టీ గోడ కూలి బట్టీ కార్మికులు ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. పలువురు గాయపడ్డారు. గోడ శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం బట్టీలో ఇటుకలు నింపుతుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే స్థానిక యంత్రాంగం, పోలీసులు రంగంలోకి దిగారు. జెసిబి సాయంతో శిథిలాలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలి పారు. వైద్య సహాయక బృందం కూడా ఘట నాస్థలికి చేరుకుంది.



## జెడియులో కీలక పరిణామం
# అధ్యక్షపదవికి లలన్‌సింగ్ గుడ్‌బై!

**పాట్నా,డిసెంబర్ 26:** బీహార్‌లోని అధికార పార్టీ జనతాదళ్–యునైటెడ్ కీలక రాజకీయ పరిణామం చోటు చేసుకుంది. పార్టీ అధ్యక్షపదవికి లలన్ సింగ్ మంగళవారం రాజీనామా చేశారు. జేడీయూలో కీలక వ్యక్తిగా పేరున్న లలన్‌సింగ్ తన రాజీనామా పత్రాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌కు పంపినట్టు పార్టీ వర్గాల సమాచారం. పార్టీ కార్యాచరణపై రాజకీయ చర్చలు జరగనున్నట్టు ఉహాగాలు వినిపిస్తున్న నేపథ్యంలో పార్టీ పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రాజీనామాను నితీశ్ వెంటనే ఆమోదించలేదని తెలుస్తోంది. దీనివెనక ఇతమిత్థమైన కారణం ఏమిటనేది కూడా ఇంకా తెలియలేదు. పార్టీలో అంతర్గతంగా చిక్కులు తలెత్తి ఉండవచ్చని, ఈ పరిణామంతో బీహార్ రాజకీయ ముఖచిత్రంలో అస్థిరత తలెత్తే అవకాశాలు ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనావేస్తున్నారు. ఈ నెల 29న జేడియూ కీలక సమావేశం జరుగనున్నందున లలన్‌సింగ్ ఆమోదంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్‌ను పార్టీ చీఫ్ పదవినుంచి తప్పించే అవకాశం ఉందని వినిపించింది. అతని స్థానంలో స్వయంగా ఆ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. పార్టీలో అంతర్గత వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు లలన్‌ను తప్పించాలని నితీష్ సన్నిహితులు ఆయనకు సూచించారని కూడా చెబుతున్నారు. కాగా, లలన్ ప్రవర్తనపై నితీష్‌కుమార్ కొద్దికాలంగా అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్, ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు లలన్ సింగ్ దగ్గరవుతుండటం నితీష్ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్జేడీ టికెట్‌పై ముంగెర్ నుంచి పోటీ చేసే విషయాన్ని ఆయన పరిశీలిస్తున్నారనే సంకేతాలువెలువడటం మరోకారణమని అంటున్నారు. పార్టీ జాతీయ స్థాయి ఆకాంక్షలకు అనుగుణంగా 'ఇండియా'కూటమి సభ్యులను సమన్వయ పరచడంలో లలన్ సింగ్ విఫలమ య్యారనే ఆరోపణలపై నితీష్ అసంతృప్తితో ఉన్నారు. కాగా, నాయకత్వంలో మార్పులు జరుగనున్నాయనే ఊహాగానాలే నిజమైన పక్షంలో లలన్ సింగ్ ఇతర పార్టీల నేతలతో చేతులు కలిపే అవకాశం లేకపోలేదని అంటున్నారు. జార్జి ఫెర్నాండెజ్, శరత్‌యాదవ్, ఆర్సీపీ సింగ్, ఉపేంద్ర కుష్వాహ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వంటి నేతలతో ఆయన చేతులు కలిపే అవకాశం ఉంది. అదే జరిగితే బీహార్ రాజకీయ ముఖచిత్రంలో కీలకమార్పులు జరిగే అవకాశాలున్నాయని రాజకీయ పండితులు చెబుతున్నారు.

# రూ. 200 కోట్లు దాటిన శబరిమల ఆదాయం

## 39 రోజుల్లో 31 లక్షల మంది అయ్యప్ప దర్శనం



**తిరువనంతపురం, డిసెంబరు 26:** కేరళలో అయ్య ప్పనెలవైన శబరిమలకు భక్తులు పోటెత్తు తు న్నారు. గత కొన్ని రోజుల నుంచి శబరిగిరులు మొత్తం అయ్యప్ప భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. అంచనాలకు మించి వస్తున్న భక్తులతో అక్కడి పోలీసులు, దేవస్థానం అధికారులు కూడా వారిని నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. అయితే ఈ యేడాది అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన వారితో శబరిమల ఆదాయం రూ. 200 కోట్లు దాటింది. 39 రోజుల క్రితం ప్రారంభమైన అయ్యప్ప దర్శ నాల్లో భాగంగా ఇప్పటివరకు 31 లక్షల మంది శబరిమల అయ్యప్పను దర్శించు కున్నట్లు ఆలయ బోర్డు వెల్లడించింది. ఈసారి మండల విరక్కు సందర్భంగా అయ్యప్పను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో శబరిమల ఆలయ ఆదాయం రూ. 200 కోట్లు దాటినట్లు ఆలయ వ్యవహారాలు చూసుకునే ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు తాజాగా వెల్లడించారు. గత 39 రోజుల్లో రూ. 204.30 కోట్ల ఆదాయం వచ్చి నట్లు తెలిపింది. ఇందులో కానుకల రూపంలో రూ. 63.89 కోట్లు రాగా.. అరవన ప్రసాదం ద్వారా రూ. 96.32 కోట్ల ఆదాయం ఆలయానికి వచ్చిందని తెలిపింది. అయితే కానుకల రూపంలో వచ్చిన ఆదాయం లెక్కింపు ఇంకా పూర్తి కాలేదని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పిఎస్ ప్రశాంత్ వెల్లడించారు. అయితే లెక్కింపు ఇంకా కొనసాగుతోందని.. అది పూర్తయితే ఆదాయం మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇక అప్పం ప్రసాదం ద్వారా రూ. 12.38 కోట్లు వచ్చినట్లు ప్రశాంత్ తెలిపారు. ఇక ఈ మండల విరక్కు పూజ కాలంలో డిసెం బరు 25వ తేదీనాటికి 39 రోజుల్లో 31,43,163 మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు వెల్లడించింది. ఆదివారం ఒక్కరోజే 1.12 లక్షల మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారని తెలిపింది. ఇక ఇప్పటివరకు 7,25,049 మందికి ఉచిత భోజనం పెట్టినట్లు తెలిపారు. ఇక బుధవారం రాత్రి 11 గంటలకు ఆలయాన్ని మూసివేయనున్నట్లు ట్రావెన్‌కోర్ బోర్డు తెలిపింది. ఆ తర్వాత మరకవిలక్కు పండుగ కోసం మళ్లీ ఈ నెల 30న శబరిమల ఆలయాన్ని తెరవనున్నట్లు స్పష్టం చేసింది. ఇక జనవరి 15వ తేదీ మరక జ్యోతి పూర్తయ్యే వరకు ఆలయాన్ని తెరిచి ఉంచనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు రోజురోజుకూ శబరి మలలో భక్తుల రద్దీ పెరుగు తుండటంతో కేరళ హైకోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డుకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అయ్యప్పను దర్శిం చుకు నేందుకు వచ్చే భక్తులకు తాగునీరు సహా ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని కేరళ డిజిపిని ఆదేశించింది.

## పుల్వామా సెక్టార్‌లో భారీ ఎత్తున పేలుడు సామగ్రి స్వాధీనం
### ముగ్గురు ఉగ్ర సానుభూతిపరుల అరెస్టు

**శ్రీనగర్, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో ఆర్మీ జమ్ము పోలీస్‌ల సంయుక్త ఆపరేషన్‌లో భారీ ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గురిని అరెస్టుచేసారు. పంజు, గామిరాజ్ ప్రాంతాల్లో జరిపిన సోదాలు, తనిఖీల్లో పెద్ద ఎత్తున బుల్లెట్లు ఇతర పేలుడు సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. నిర్దిష్టమైన సమాచారం రావడంతో కాసో ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆర్మీ ట్వీట్‌చేసింది. పంజు, గామిరాజ్‌లలో ఈ సామగ్రి లభించిందని అన్నారు. శ్రీనగర్ కేంద్రంగా ఉన్న చినార్ కార్ప్స్ ఈ దాడుల్లో పాల్గొన్నాయి. ఆర్మీ, పోలీసులు ఇద్దరూ కూడా అనుమానితులను ప్రశ్నిస్తున్నట్లు తేలింది.

## అరేబియా సముద్రంలో దాడికి గురైై భారత్ చేరుకున్న నౌక



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** అరేబియా సముద్రంలో దాడికి గురైన ఇండియన్ షిప్ భారత్‌కు చేరుకుంది. దాడికి గురైన వ్యాపార నౌక ఎంవిలో విచారణ చేపట్టారు. భారత నౌకాదళానికి చెందిన పేలుడు పదార్థాలపై విస్తృత విచారణ చేపట్టిన అధికారులు తాజాగా మరింత సమాచారం కోసం ఫోరెన్సిక్, సాంకేతిక విశ్లేషణ చేపట్టామని నౌకాదళా ధికారులు వివరించారు. ఇండియన్ కోస్ట్ గార్డ్ షిప్ ఐసిజిఎస్ విక్రమ్ రక్షణలో, ఎంవి కెమ్ ఫ్లూటో ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. ఓడపై దాడి ఎలా జరిగిందనే దానిపై భారత కోస్టగార్డ్, ఇండియన్ నేవీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. నౌకపై దాడి చేసేందుకు ఉపయోగించిన క్షిపణినా లేక డ్రోనా అనే విషయాన్ని గుర్తించేందుకు ఏజెన్సీలు ప్రయత్నిస్తాయి. నౌకలో లభ్యమైన పేలుడు పదార్థాలు, శకలాలను బట్టి ఇది ఖచ్చితంగా డ్రోన్ దాడేనని భావిస్తున్నారు. నౌకాదళానికి చెందిన నేవల్ ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ స్పెషలిస్ట్ నౌకను క్షుణ్ణంగా పరిశీలించారని, తదుపరి విచారణ కొనసాగుతోందని నౌకాదళం తెలిపింది. డిసెంబర్ 24న పోర్‌బందర్‌కు 217 నాటికల్ మైళ్ల దూరంలో ఈ నౌకపై దాడి జరిగింది. ఈ దాడి కారణంగా నౌకలో పేలుడు, మంటలు సంభవించాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ సమయంలో ఓడలో 21 మంది ఇండియన్ స్టాఫ్ ఉన్నారని తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన సమాచారమందుకున్న భారత నౌకాదళం, యుద్ధనౌకలు ఆ ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టి నౌకను ఇండియాకు తీసుకొచ్చారు. ఈ ప్రాంతంలో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు ఇండియన్ కోస్టగార్డ్ ఈ ప్రాంతంలో పెట్రోలింగ్‌ను పెంచిందని రక్షణ అధికారులు తెలిపారు. నావికాదళం మూడు యుద్ధనౌకలు ఐఎన్‌ఎస్ మోర్మ్ముగావ్, ఐఎన్‌ఎస్ కొచ్చి, ఐఎన్‌ఎస్ కోల్‌కతాను కూడా మోహరించింది. పి 81 లాంగ్ రేంజ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను కూడా సేవలో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## ప్రధానిగా ఖర్గే పేరుతో ఇండియా కూటమిలో చీలిక!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఇండియా కూటమి తరఫున పిఎం అభ్యర్థిపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1977 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిపై పేరు ఖరారు చేయకుండానే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థి ఎవరనే అంశంపై శరద్ పవార్ స్పం దించారు. 1977 ఎన్నికల్లో విజయం సాధిం చిన తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానిగా అయ్యారు. ప్రధాని అభ్యర్థి పేరును ముందే ప్రకటించకున్నా ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రజలు మార్పును కోరుకున్నారు. కొత్త వ్యక్తులు ప్రధానిగా అయ్యారు అని పవార్ తెలిపారు. అయితే ఇండియా కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జునఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా కొన్ని పార్టీలు ఇప్పటికే సూచించాయి. శరద్ పవార్ వ్యాఖ్యలపై బిజెపి అధికార ప్రతి నిధి షెహబాద్ పూనావాల స్పందించారు. దీదీ పేర్కొన్న ప్రధాని అభ్యర్థిపై కాంగ్రెస్ కూడా సం తోషంగా లేదని అన్నారు. ఇండియా కూటమిలో చీలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.

# కర్ణాటకలో 5.30లక్షల మంది నిరుద్యోగులకు యువనిధి

## పథకాన్ని ప్రారంభించిన సిఎం సిద్దరామయ్య



బెంగళూరు విధానసౌధలో యువనిధి పథకాన్ని ప్రారంభిస్తున్న సిఎం సిద్దరామయ్య

**బెంగళూరు,డిసెంబర్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో యువ పట్టభద్రులకు నిరుద్యోగ భృతిని ఇచ్చే యువనిధి పథకాన్ని ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రారంభించారు. బెంగళూరు విధానసౌధ బ్యాంక్వెట్ హాల్లో రాష్ట్ర కౌశల్యఅభివృద్ధి, జీవనోపాయ శాఖ ఏర్పాటుచేసిన సభలో సిఎం మాట్లాడారు. ఏటా 5లక్షల37వేలమందికి నిరుద్యోగ భృతిని ఇచ్చేందుకు ప్రభుత్వం యువనిధి పథకాన్ని జారీచేస్తోందని తెలిపారు. 2023మార్చిలో వివిధ కాలేజీలనుంచి బయటకు వచ్చిన 3లక్షల 20వేలమంది పట్టభద్రులు 1.17లక్షలమంది డిప్లమోదార్లకు ఈ పథకం అన్వయిస్తుంది. వీరికి తలా 3వేలరూపాయలు, 1500 రూపాయలు భృతిగా వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తామని సిఎం చెప్పారు. కళాశాలల నుంచి బయటకు వచ్చి ఆరునెలలు గడిపి నిరుద్యో గులుగా ఉన్న యువతీ యువకులు రెండు సంవత్సరాల పాటు భృతిని పొందుతారని చెప్పారు. ఈమధ్యలో సదరు రిజిస్టర్ చేసిన యువతీ యువకులకు ప్రభుత్వం వివిధ ట్రేడ్లలో ట్రయనింగ్ ఇప్పించి ఉద్యోగాలు కూడా కల్పించనుందని సిఎం ప్రకటించారు. యువనిధి పథకం ద్వారా ప్రభుత్వం నెలకు 356కోట్ల రూపాయలను యువకుల బ్యాంకు ఖాతాల్లో వేస్తుందని చెప్పారు. రెండు సంవత్సరాల్లో దీనిద్వారా 10లక్షలమంది లబ్ది పొందనున్నారని చెప్పారు. యువనిధి పథకం జారీతో తమ ప్రభుత్వం 5గ్యారంటీ స్కీంలను విజయవంతంగా అమల్లోకి తెచ్చిందన్నారు. కర్ణాటక సర్కారు వివిధ గ్యారంటీ పథకాలను ప్రకటించి అమలుచేస్తే రాజ్య ఖజనా దివాలా తీస్తుందని ప్రధాని మోడీ ఇటీవల ఛత్తీస్‌ఘడ్, రాజస్తాన్ ఎన్నికల సభలో ఆరోపించారు. మా ప్రభుత్వం వీటికి 39వేలకోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించి అమలుచేసింది. ఎక్కడ మా ప్రభుత్వం దివాలా తీసిందో ప్రధాని చెప్పాలని నిలదీశారు. మీరు గత పది సంవత్సరాల్లో ఏటా 2కోట్ల ఉద్యోగాలు అన్నారు. ఏదీ ఎక్కడా జారీ కాలేదని సిఎం విమర్శించారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి డికె. శివకుమార్, కౌశల్యఅభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్, మంత్రులు ప్రియాంక్ ఖర్గే, డాక్టర్ ఎంసి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌నేతలతో కాంగ్రెస్ హైకమాండ్ సమీక్షలు
### ఖర్గే, రాహుల్‌ను కలిసిన పార్టీ నాయకులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** జమ్ముకాశ్మీర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీలను కలిసి చర్చలుజరిపారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం చేసే కార్యాచరణతోపాటు జమ్ము కాశ్మీర్‌లో పార్టీ పరిస్థితి అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చలుజరిపారు. రాహుల్, ఖర్గేలతోపాటు సంస్థాగత వ్యవహారాల కారనయదర్శి కెసి వేణుగోపాల్‌కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారని సమాచారం. 370వ అధికరణం రద్దు తీరును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నేతలు స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన ప్రత్యేక పరిస్థితులే అక్కడ ఉన్నాయన్నారు.

జమ్ముకాశ్మీర్‌ను రెండు కేంద్రపా లితప్రాంతాలుగా విభజించి వాటికి వచ్చే ఏడాది సెప్టెం బరులో ఎన్నికలునిర్వహించాలని చూస్తోంది. ఈలోపు ఎన్నికల వ్యూహాలు, నియోజకవర్గాల పునర్విభజన, రిజ ర్వేషన్ల వంటివాటిపైనా కాంగ్రెస్ హైకమాండ్ జమ్ము కాశ్మీర్ నేతలతో చర్చలు జరిపింది.

# పోర్టు నిర్మాణంతో శ్రీకాకుళం స్వరూపమే మారిపోతుంది

## 24 నెలల్లోనే పోర్టు పూర్తి
## 16 వేల కోట్లతో
## 4 మేజర్ పోర్టులు నిర్మాణం
## కాయల వెంకటరెడ్డి



**విశాఖసిటీ డిసెంబర్ 26, ప్రభాతవార్త** పోర్టు నిర్మాణం అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తరువాత శ్రీకాకుళం జిల్లా స్వరూపమే మారిపోతుందని మారీటైమ్‌బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. ఒక పోర్టు రవాటం అంటే సామాన్యమైన విషయంకాదని శ్రీకాకుళం వాసులకు 75 సంత్సరాల కళా పోర్టునిర్మాణం అనేది అని అటువంటి వాటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి వలన అది సహకారం అయిందిని తెలిపారు. ఒక పోర్టు రావటం అంటే మట్టిని బంగారం చేయటమని పోర్టు రావటం అంటే నాలుగు పడవలు వచ్చి ఆగటం కాదని ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించడం అని ఉద్యోగావకాశాలు, వ్యాపార అవకాశాలు అనేక రకాలమైన పోర్టు పరిశ్రమలు వస్తాయని చెప్పారు. దానిపై వచ్చే ట్యాక్స్ వలన ప్రభుత్వానికి ఆదాయమని వస్తూందని దాని వలన రాష్ట్రం తోపాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేసారు. ఇప్పుడు ఎకరా 20 లక్షలు ఉన్నాదని పోర్టు ప్రారంభమైన తరువాత ఎకరా 3 కోట్లు అయిపోతుందని ఇది జగన్‌మోహన్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనం అని ఆయన చెప్పారు. 2025 తరువాత ఎటువంటి వలసలు ఉండవని ఇతర ప్రాంతాలనుండి అప్పుడు శ్రీకాకుళం జిల్లా వచ్చి స్థిరపడటానికి ప్రయత్నిస్తారని ఆయన స్పష్టం చేసారు. అందు వలన జగన్ శ్రీకాకుళం జిల్లా కాదు అని సిరులజిల్లా తయారు చేయడానికి ఆయన కృషి చేస్తూన్నారని గత పాలకులకు ఒక విజన్‌లేక శ్రీకాకుళం వెనుకపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. 974 కిలోమీటర్లు తీరప్రాంతం ఉందని ఈ తీర ప్రాంతాని ఉపయోగించుకొని ప్రతీ 50 కిలోమీటర్లుకు పోర్టు ఏర్పాటు అయితే బాగుంటుందని అన్నారు. అన్ని రవాణాల కంటే సముద్ర రవాణా తక్కువ ఖర్చు అవుతుందని యవనాయకులు జగన్ మోహన్‌రెడ్డి ధైర్యం చేసి 16 వేల కోట్లు తో 4 పోర్టులు ఒకే సారి ప్రారంభించం సాహసమే అని చెప్పావచ్చు అని తెలిజేసారు.



# యాగంటి ఉమా మహేశ్వరస్వామిని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి

**బనగానపల్లెరూరల్,డిసెంబర్26,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను మద్రాస్ హైకోర్టు జడ్జి సి.వి.కార్తీకేయన్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు.ముందుగా జడ్జి దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.అదే విధంగా వారిచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను,అభిషేకాలను నిర్వహింపజేశారు. అనంతరం జడ్జి దంపతులను ఆలయ ప్రాంగణం లో గల నందిమండపం నందు శాలువ,పూలమాల లతో ఘనంగా సత్కరించి శ్రీ ఉమామహేశ్వం స్వామి జ్ఞాపికను వారికి అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు జడ్జి దంపతులకు వేద ఆశీర్వ చనం చేసి శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అంద జేశారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి,ఎస్ఐ పి.రామిరెడ్డి, బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాథ్, దేవుడు, రాఘవేంద్రశర్మ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించినా జీవించే ఉండే వ్యక్తి ఆడారి తులసిరావు

**- విశాఖ డైరీ లో విశాఖ డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు**



**విశాఖపట్నం, డిసెంబర్ 26, ప్రభాతవార్త** విశాఖ డైరీలో విశాఖ డైరీ మాజీ చైర్మన్ ఉత్తరాంధ్ర జిల్లాల పాడి పరిశ్రమల రైతులు ప్రజలు ఆరాధ్య దైవం అయినటువంటి స్వర్గీయ ఆడారి తులసిరావు విగ్రహం ఏర్పాటు చేశారు. ఈమేరకు కేంద్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమల మత్స్య శాఖ సహాయ మంత్రి పుర్షోత్తమ్ రూపాలతో కలిసి ఆడారి తులసిరావు తనయుడు విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కుటుంబసభ్యులతో కలిసి వేద పండితుల మంత్రాల మధ్య ప్రత్యేక పూజలు చేసి స్వర్గీయ ఆడారి తులసిరావు 15అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పుర్షోత్తమ్ రూపాల మాట్లాడుతూ మరణించిన జీవించి ఉండే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని వివరించారు. రైతుల సంక్షేమం కోసం వారి ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని ఆయన కొనియాడారు. పాడి...పాల ఉత్పత్తుల్లో నూతన ఒరవడని సృష్టించి రైతుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి స్వర్గీయ ఆడారి తులసిరావు ని అన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత విశాఖ డైరీ చైర్మన్ వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాలతో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ ని ఆయన కొనియాడారు. రాజకీయాలతోపాటు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా విస్మరించకుండా పనిచేసు న్నా వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ ని ఆయన కొనియాడారు. డైరీని సందర్శించి డైరీ ఉత్పత్తులను పరిశీలించారు ఈకార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మంత్రులు గుడివాడ అమర్నాధ్ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు లోక్‌సభ సభ్యులు సత్యవతి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, డిప్యూటీ మేయర్లు ఎమ్మెల్యేలు విశాఖ డైరీ బోర్డు డైరెక్టర్లు విశాఖ డైరీ అధికారులు ఉద్యోగులు సిబ్బంది, వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు

**- విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్త జనం**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంలో మంగళవారం శ్రీ దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు అత్యంత శాస్రోక్తంగా నిర్వహించారు. స్వామి ఉత్సవాలకు వివిధ రాష్ట్రాల, ఇతర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడి కిక్కిరిసి పోయింది. ఆలయ ప్రవేశాన భక్తితో భక్తులందరూ శ్రీ పాద వల్లభుడిని స్మరించుకుంటూ దర్శించుకున్నారు. దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు సందర్భంగా 7వరోజు దత్త స్వామికి ఆలయ కమిటీ, వేద పండితులచే పూలంగి సేవ, బిల్వార్చన, పూర్ణాహుతి జరిపించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా కాణిపాకం దేవస్థానం నుంచి ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి వేదపండితులు శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానంకు విచ్చేసి శ్రీ దత్తాత్రేయుల, శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి, శ్రీ నృహసింహ సరస్వతి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు, మహా సంస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డెం జనార్ధనరావు, నాయకులు మొగలి వీర వెంకట సత్యనారాయణ, గండేపల్లి రామారావు, కొత్తపల్లి సత్యనారాయణ, బత్తిన రాజశేఖర్, మఠం లోవరాజు, కార్యనిర్వహణాధికారి ఆర్.సౌజన్య, మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కలశజ్యోతులు పట్టుకుని శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్

# అంగరంగ వైభవంగా కలశజ్యోతి ఉత్సవం

**- జై దుర్గా నామస్మరణతో పులకించిన బెజవాడ**

**- తరలి వస్తున్న భక్తజనం**

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 26, ప్రభాతువార్త' :** దుర్గమ్మను భక్తులు కలశజ్యోతులతో ఆరాధించారు. మంగళవారం మార్గశిర పున్నమి సందర్భంగా సత్యనారాయణపురం జగద్గురు శ్రీ శృంగేరి పీఠ పరిపాలిత శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి భక్తులు జ్యోతులతో దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ భక్తులు ఊరేగింపుగా తీసుకువచ్చిన జ్యోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి ఊరేగింపు బయల్దేరి నగరవీధులగుండా శ్రీ స్వామి అమ్మవార్లను దుర్గమ్మఆలయానికి ప్రత్యేక రథంలో భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకొచ్చారు. శ్రీ స్వామి అమ్మవార్ల వెంట తరలివచ్చే భక్తజనంతో పాటు గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, భూత, ప్రేత, పిశాచ వేషధారణలతో పాటు కోలాహలంగా నగరవీధులు అపరకైలాసంలా గోచరించాయి. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇఒ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ అధికారులు, వైదిక పండితులు, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో అసెంబ్లీ స్పీకర్ :** దుర్గమ్మను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించు కున్నారు. సాయం సంధ్యాకాలంలో జరిగే పంచహారతుల కార్యక్రమంలో పాల్గొని దుర్గమ్మకు మొక్కారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# రాష్ట్రంలో ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

**- గంగానదిలో రంగాకు తర్పణాలు విడిచిన వంగవీటి రాధా, మాజీమంత్రి కొడాలినాని**

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా దివంగత శాసనసభ్యుడు,కీలక కాంగ్రెస్ నేత వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.రాజకీయాలకతీతంగా రాధా-రంగా మిత్రమండలి,వైకాంగ్రెస్‌పార్టీ,జనసేన పార్టీ ,టీడీపీ నాయకులు,కార్యకర్తలు రంగాకు నివాళుల ర్పించారు. ఆయా నగరాలు,పట్టణాలు, గ్రామాల్లో రంగా వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.పలు చోట్ల రంగా విగ్రహాలను నూతనంగా ఆవిష్కరించారు. దివంగత వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) కలిసి పుణ్య క్షేత్రం కాశీ వెళ్ళారు.అక్కడ గంగానదిలో రంగా ఆత్మశాంతి కోసం పుణ్యతర్పణాలను విడిచారు.కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసారు.అక్కడే భారీ అన్నదానం చేసారు. రంగా వర్ధంతి సందర్భంగా విజయవాడ బందరు రోడ్డులో ఉన్న రంగా విగ్రహానికి పూలమాల వేసి రంగా కుమార్తె ఆశ,వంగవీటి రాధా భార్య పుష్పవల్లి నివాళులు అర్పించారు. మోహనరంగా కుమార్తె వంగవీటి ఆశ మాటాడుతూ. వంగవీటి రాధ కాశీలో రంగావర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. రంగా అభిమానులందరు తమ కుటుంబ సభ్యులే నన్నారు. వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రంగా వర్ధంతి కాబట్టి. రాజకీయాలు మాట్లాడడం సరికాదని ఆశ పేర్కొన్నారు. తనతండ్రి ఆశయాలకు కోసం నిలిచిన వారిలో ఇతర రాజకీయ పార్టీల్లో ఉన్నారన్నారు.

# దేవాదాయ శాఖలో 70 ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖలో 70 ఇంజినీరింగ్ పోస్టుల భర్తీ కార్యక్రమం ఆరంభమైంది.ఇప్పటికే దేవదాయ శాఖ 35 ఏఈఈ (సివిల్), 5 ఏఈఈ (ఎలక్ట్రికల్), మరో 30 టెక్నికల్ అసిస్టెంట్ (సివిల్) పోస్టులు కాంట్రాక్టు విధానంలో భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 30 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నియామక ప్రక్రియ మొత్తాన్ని ప్రభుత్వం ప్రముఖ సంస్థ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియాకు అప్పగించింది. ఏఈఈ పోస్టులకు సంబంధిత కేటగిరిలో బీఈ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి. టెక్నికల్ అసిస్టెంట్లు పోస్టులకు ఇంజనీరింగ్ డిప్లొమా పాసైన వారు అర్హులు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ కేటగిరి రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు రాత పరీక్ష ద్వారా ఈ పోస్టులు భర్తీ చేస్తారు. రాత పరీక్ష వంద మార్కులకు ఉంటుంది. 80 మార్కులకు సంబంధిత ఇంజనీరింగ్ అంశాలపైన పది మార్కులకు ఇంగ్లిష్ ప్రావీణ్యం, మరో పది మార్కులకు జనరల్ నాలెడ్జ్‌తో కూడిన మల్టీపుల్ ఛాయిస్ విధానంలో ప్రశలు ఉంటాయిన దేవదాయశాఖ ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. దేవదాయ శాఖ పరిధిలో గతంలో ఎప్పుడూ లేని విధంగా కొత్త ఆలయాల నిర్మాణంతో పాటు పురాతన ఆలయాల పునర్ నిర్మాణం పనులు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) పథకం ద్వారా ప్రభుత్వం ఈ పనులు చేపడుతోంది. రూ.450 కోట్లకు పైగా పనులకు అనుమతులు తెలిపింది.

అందులో రూ.250 కోట్లకు పైగా పనులు జరుగుతున్నాయి. వీటికి తోడు విజయవాడ దుర్గగుడి, శ్రీశైలం, కాణిపాకం తదితర ఆలయాల్లో దాదాపు రూ.350 కోట్ల విలువైన అభివృద్ధి పనులు సాగుతున్నాయి. మరోపక్క టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవదాయ శాఖ ఆధ్వర్యంలోనే రాష్ట్రమంతటా

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో రూ.300 కోట్ల ఖర్చుతో 3 వేల ఆలయాల నిర్మాణం జరుగుతోంది.

మరో రూ.50 కోట్ల టీటీడీ ఆర్థిక సహాయంతో రాష్ట్రమంతటా 120కి పైగా కొత్త ఆలయాల నిర్మాణం సాగుతోంది.

# సాధారణ ప్రజలకూ సొంత ఇళ్లు : సిఎం జగన్మోహన్‌రెడ్డి

**- ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరణ**

**- ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు**

**- ఎంఐజీ-2లో 200గజాలు,ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయింపు**



**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పట్టణ,నగర ప్రాంతాల సామాన్య,మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటిస్థలం,ఇళ్ళు ఉండే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్ ప్రాంతాల్లోను అందరికి ఇళ్ళు అనే దిశలో ప్రభుత్వ క్యాచరణ ఉంటుందన్నారు.సీఎం జగన్ అధికార యంత్రాంగానికి ఇచ్చిన ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలోని పట్టణ నగర ప్రాంతాలకు చెందిన ప్రతి పేద,సామాన్య మధ్యతరగతి వర్గాల కుటుంబాలకు సొంత నివేశన స్థలం,ఇంటి సదుపాయాన్ని కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలను చేపట్టింది.పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళు కేటాయిస్తారు.ఈ క్రమంలో ఇళ్ళ నిర్మాణం,స్థలాల కేటాయింపుపై ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు.ఎంఐజీ-2లో 200గజాలు,ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు.గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు,వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్,ప్రజా దర్బార్లు ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇళ్ళ పట్టాలతో సహా అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్దిదారులకు అందించే కార్యక్రమం నిరంతర ప్రక్రియ కావాలన్నారు.ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అయినప్పటికి ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు.తరువాత నెలల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు.వాటిని వెంటనే పరిష్కరించి,మూడు నెలల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు.అప్పటితో ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు.నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు.,దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు.ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు.ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతో వ్యవహరించాలన్నారు.పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళు కేటాయిస్తామన్నారు.వార్డు/గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు,వెబ్ అప్లికేషన్,మొబైల్ యాప్ ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌చేసి లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు.

నాడు,నేడు పనులకు సంబందించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# మంగళగిరి తటస్థ ప్రముఖులతో లోకేష్ భేటీ

**-11నెలల తర్వాత తొలిసారి మంగళగిరిలో పర్యటన**

**- అడుగడుగునా ఆత్మీయ స్వాగతం**


**- నేడు తాడేపల్లిలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**



**అమరావతి, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా పాలనపై సమరభేరి మోగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 226రోజులుపాటు 3132 కిమీ మేర పాదయాత్ర పూర్తిచేసిన్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 11 నెలల తర్వాత సొంత గడ్డపై పర్యటించారు. తాజాగా ఆయన మంగళగిరిలో పర్యటనలో ఆత్మీయ స్వాగతం లభించింది.. ఈ సందర్భంగా పలువురు తటస్థ ప్రముఖులు కలిసి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలపై వారితో చర్చించారు.. తొలుత ఆత్మకూరులో మంగళగిరి వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మంగళగిరి పట్టణంలో అతిపెద్ద మాస్టర్ వీవర్ జొన్నాదుల వరప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. మంగళగిరిలో చేనేతలు, నేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే రోజుల్లో వారి కోసం చేపట్టాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు.. **కనకయ్య, అల్మాన్‌లతో ఆత్మీయ సమావేశ:** అనంతరం పద్మశాలీయ బహోత్తమ సేవా సంఘం అధ్యక్షుడు చింతకింది కనకయ్యను మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు., పద్మశాలీయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలికంగా పోరాడుతున్న కనకయ్య పలు సమబస్యలను ఈ సందర్భంగా లోకేష్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ పాదయాత్రలో ధర్మవరం, వెంకటగిరి, వంటి ప్రంతాల్లో పద్మశాలీయులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూశానని, మరో 3 నెలల్లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని అన్నారు.. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ విస్తృత సానతయి సమావేశం బుధవారంసాయంత్రం 4 గంటలకు తాడేపల్లిలోని సిఎస్ఆర్ కళ్యాణన మండపంలో జరగనుంది.. ఈ సమావేశానికి లోకేష్ హాజరుకానున్నారని పార్టీ శ్రేణులు తెలిపారు.. నియోజకవర్గ సమన్వయకర్త అబద్దయ్య, సీనియర్ నాయకలు పోతినేని శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, మండల పార్టీ అధ్యక్షలతోపాటు నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల బాధ్యులు హాజరుకానున్నారన్నారు.

# 2024లో మరోసారి వైఎస్సార్సీదే అధికారం - సామాజిక సాధికార బస్సుయాత్రలో నేతలు

**కొడవలూరు(నెల్లూరు) డిసెంబర్ 26 ప్రభాతవార్త** వైఎస్ఆర్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని నార్తు రాజుపాళెం నందు మంగళవారం కోటి 75 లక్షలతో సెంట్రల్‌లైటింగ్,దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంసి విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి,జ్యోతిరావు పూలే, అబ్దుల్‌కలాం ,చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో ముందుగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మ్యానిపెస్టులో చెప్పిన దానికంటే మించి చేశారని ప్రశంసించారు. పేద ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం సంక్షేమపథకాలను అందించిన ఆదర్శముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఎస్‌సి, ఎస్‌టి,బిసి



విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి

మైనార్టీల కుటుంబాల ఖాతాలలో నేరుగా బటన్ నొక్కి 981 కోట్ల రూపాయాలు వేయడం జరిగిందని అన్నారు. ఉపముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతు భారత రాజ్యాంగంలో చెప్పిన విధంగా అంబేద్కర్‌కి నచ్చిన విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నారని అన్నారు.భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల అవసరాలు తీర్చే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. దళితులు గిరిజనులు మైనార్టీలు అగ్రవర్ణ పేదలకు ఎంతో దగ్గర అయ్యారని తెలిపారు. గతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్క అడుగు వేస్తే అదే బాటలో జగన్‌మోహన్‌రెడ్డి కులాలకు,మతాలకు అతీతంగా అందరికి దగ్గరగా ఉంటున్నాడని తెలియజేశారు.ప్రత్యేక్షంగా ఎవ్వరి ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా లక్షల కోట్లు రాష్ట్ర ప్రజల ఖాతాలలో వేస్తున్నారని వెల్లడించారు. అనంతరం మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతు మరోసారి రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యేలు గెలవనున్నారని,2024లో వైసిపి అధికారంలోకి వస్తుందని అన్నారు.ప్రజలందరు కూడా మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

# జాతీయ పోలీసు అకాడెమీలో ఘనంగా ఆశ్విక క్రీడలు ప్రారంభం



హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: నగర శివార్లలోని శివరాంపల్లిలోని సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో 42వ అఖల భారత పో లీసు ఆశ్విక క్రీడలు (ఈక్వెస్ట్రియన్) పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ పోటీలను సరిహద్దు భద్రత దళం (బిఎస్ఎఫ్) అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ ప్రారం భించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా 22 జట్లు ఈ పోటీలలో పాల్గొంటు న్నాయి. అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యం లో ఈ పోటీ లు జరుగుతుండగా మొదటి రోజైన మంగళవారం నాడు పలు రౌండ్లలో మ్యాచ్‌లు జరిగాయి. 22 జట్ల తరపున 610 అశ్వారోహకులు, 340 గుర్రాలు ఇందులో పా ల్గొంటుండడం విశేషం. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ మాట్లా డుతూ పోలీసు ఆశ్వికక్రీడలు ప్రతీ యేడాది కొన సాగుతుండడం మంచి పరిణామని అన్నారు. పోలీసులు క్రీడల్లో రాణిస్తుండడం, ఇందులో అనేక మంది జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందుతుండడం సంతోషానిస్తోందని తెలి పారు. గత ఏడాది బిఎస్ఎఫ్ ప్రధాన కేంద్రం టెకాన్‌పూర్‌లో ఈ పోటీలు జరిగాయని, ఈసారి హైదరాబాద్‌లోని జాతీయ పోలీసు అకాడమి ఇందుకు వేదికగా నిలిచింద ని ఆయన తెలిపారు. జాతీయ పోలీసు అకాడమిలో ఇంతకు ముందు కూడా అఖల భారత పోలీసు అశ్విక క్రీడలు జరిగాయని, ఈ సంస్థకు జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించే సత్తా వుందని ఆయన కితాబునిచ్చారు. ఈ పోటీలలో జాతీయ పోలీసు అకాడమి క్రీడాకారులు కూడా పాల్గొంటుండడం శుభసూచకమని ఆయన తెలిపారు. ఈ క్రీడలు జనవరి ఐదవ తేదీ వరకు జరుగుతాయని ఆయన అన్నారు. వాస్తవానికి ఈ పోటీలు ఉదయమే మొదలు కాగా ప్రధాన అంశాలైన క్వాడ్రిల్లే, మిడ్‌లే రిలే, మెంటల్ హజార్డ్స్, సైస్ ఫరియర్ తదితర అంశాలను బిఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ అనురాగ్ గార్గ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 22 జట్లకు చెందిన అ శ్వారోహకులు తమ తమ గుర్రాలపై ఠీవిగా కూర్చొని పరేడ్ నిర్వహించడం ఆహుతులను అలరించింది. అనంతరం పలు చట్ల క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడి ఆ హుతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రయంలో పోలీసు అకాడమి జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వ్యతిరేకంగా తీసిన వ్యూహం చిత్రం

## సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయండి

### హైకోర్టులో లోకేష్ తరపు న్యాయవాది వాదనలు.. విచారణ 28కి వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: వ్యూహం చిత్రానికి జారీ చేసిన సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ మొదలైంది. లోకేష్ తరపున న్యాయవాది మురళీధర్ రావు వాదనలు వినిపించారు.

ఈ సినిమాను చిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ కేవలం రాజకీయ ఎజెండాతోనే నిర్మించారని, ముఖ్యంగా తెదేపా అధ్యక్షుడు ఎన్ చంద్రబాబును కించపర్చి ఎపి సిఎం జగన్‌కు లబ్ధి చేకూరేందుకే నిర్మించారని మురళీధరరావు కోర్టుకు నివేదించారు. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ పరువు ప్రతిష్టలను మంటగలిపే సన్నివేశాలు కూడా చిత్రంలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక ఇంటర్వ్యూలలో స్వయంగా రాంగోపాల్ వర్మ మీడియాకు వెల్లడించారని విన్నవించారు.

అందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను పెన్ డ్రైవ్‌లో కోర్టుకు సమర్పించారు. భావప్రకటన స్వేచ్ఛకు కూడా హద్దు ఉంటుందని. లక్ష్మణ రేఖను దాటడం సరికాదని కోర్టుకు చెప్పారు. సినిమా ప్రొడ్యూసర్ రామదూత క్రియేషన్ ్స అనీ, సంస్థ చిరునామా కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరు మీదే ఉందని తెలిపారు. సినిమా పాటల విడుదలకు ఎపి మంత్రులు హాజర య్యారని నివేదించారు. వాదనలు విన్న న్యాయ స్థానం తదుపరి విచారణను 28కి వాయిదా వేసింది. ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కావాల్సి ఉంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

## ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

## మాతా, శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి

## వైద్య, ఆరోగ్య సమీక్షలో శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ల (పీహెచ్‌సీ)ను బలోపేతం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హెల్త్ మిషన్‌పై మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సైతం మంత్రి సమీక్షించారు. సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్, జేడీలు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్య లక్ష్మి, డాక్టర్ రాజేశం, డాక్టర్ జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని మంత్రి దామోదర తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా ఉండి వారి ఆరోగ్యగనికి ముఖ్యంగా గర్భిణీలకు అవసరమైన పోషకా హారంపై అవగాహన కల్పిస్తూ, వారికి సరైన మందులు అందిస్తూ, బాలింత, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే తీసుకుంటున్న చర్యలను మంత్రి అభినం దించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అర్హులైన నర్సులకు మిడ్‌వైఫరీ ట్రయినింగ్‌ను ఇచ్చి ప్రభుత్వం ఆసుపత్రుల్లో సహజంగా డెలివరీలు జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని, చైల్డ్‌హెల్త్‌లో భాగంగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులను వేగవంతం చేయాలని మంత్రి దామోర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. పల్లె, బస్తీదవాఖాన, పీహెచ్‌సీల పనితీరును మెరుగుపర్చడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఇతర వైరల్ ఇన్ఫెక్షన్‌ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలని, టీబీ, కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు.

# నేడు కోరల పౌర్ణమి.. చంద్రుడితోపాటు యమధర్మరాజు, కోరల అమ్మవారికి పూజలు



కోరల పౌర్ణమి నాడు ఆకాశంలో నిండు చంద్రుడు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: హైందవ పురాణాల్లో మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. కార్తిక పౌర్ణమి మహా విష్ణువు, పరమ శివుడికి ఎంత ఇష్టమైనదో తెలిసిందే. శివ కేశవులకు ఇష్టమైన మాసం కార్తికం అవడంతో ఆ నెలలో వైష్ణవ, శివాలయాలలో నెలంతా ప్రత్యేక పూజలు కొనసాగుతుండం తెలిసిందే. దీని తరువాత వచ్చే మార్గశిర మాస పౌర్ణమికి మరో విశిష్టత వుంది. హిందూ పురాణాల ప్రకారం కార్తిక పౌర్ణమి నుంచి మార్గశిర పౌర్ణమి వరకు యమ ధర్మరాజు కోరలు తెరచుకుని వుండడం వల్ల మానవులకు సోకే అనేక రకాల వ్యాధులు తొలగి పోతాయని విశ్వసిస్తారు. దీనికి కృతజ్ఞతగా మార్గశిర పౌర్ణమి నాడు యమ ధర్మరా జును ఆరాధించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే మార్గశిర పౌర్ణమిని కోరల పౌర్ణమి లేదా నరక పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇదే రోజున కోరల అమ్మవారిని పూజించడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలోనే మార్గశిర పౌర్ణమికి కోరల పౌర్ణమిగా పిలుస్తుంటారు. ఇక కోరల అమ్మవారు ఎవరంటే యమ ధర్మరాజు వద్ద చిట్టాలు రాసే చిత్ర గుప్తుడికి స్వయానా చెల్లెలు. తన చెల్లెలిని పూజించే వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు వుండవని, నరక బాధలు, మృత్యు భయం వుం డవని చిత్ర గుప్తుడు ఆశీర్వదించాడని పురాణాల్లో వుంది. ఇక చిత్ర గుప్తుడి మీద గల అభిమానంతో యమ ధర్మరాజు కూడా కోరల అమ్మవారిని పూజించే వారికి శు భాలు కలుగుతాయని వరమిచ్చాడని పురాణాల్లో వుంది. కోరల పౌర్ణమి నాడు యమ ధర్మరాజు, చంద్రుడితో పాటు కోరల అమ్మవారిని కూడా పూజించాలని పురాణాలు చెబుతున్నాయి. ఇక పాతబస్తీలోని ఛత్రినాకలో గల పురాతన చిత్రగుప్తుడి ఆలయంలో మార్గశిర పౌర్ణమి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి.

# రేపటి నుండి గిరిజన గురుకుల రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: గిరిజన సంక్షేమ గురుకులాల 7వ రాష్ట్ర స్థాయి ఆటల పోటీలు ఈ నెల 28వ తేదీ నుండి జరగనున్నాయి. దీనికి సంబంధించి ఖమ్మం జిల్లా సుదిమళ్ల గిరిజన గురుకుల కళాశాలలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకులాలను నాలుగు జోన్లుగా విభజించారు. జోన్ 1లో ఆదిలాబాద్, జోన్ 2లో కరీంనగర్, భూపాలపల్లి, జోన్ 3లో ఖమ్మం, నల్లగొండ, జోన్ 4లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి వారీగా ఏర్పాటు చేశారు. ప్రతీ జోన్ నుండి 300 మంది విద్యార్థుల చొప్పు న 1,200 మంది అండర్ 14, అండర్ 17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర ఆటలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు అక్టోబరు నెలలో నల్లగొండలో జరిగిన జోన్ స్థాయి క్రీడల్లో గెలుపొందిన వారు ఈ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# జిఓ 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించాలి

## హైకోర్టులో పిటిషన్ దాఖలు.. ప్రభుత్వానికి నోటీసులు

### విచారణ 4 వారాలు వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలు కేటాయించకపోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. దుకాణాలు ఎందుకు కేటాయించ లేదో సవివరంగా తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆబ్కారి శాఖ ముఖ్యకార్యదర్శి, కమీషనర్, గిరిజన సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. గిరిజన నేత భూక్యానాయక్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున న్యాయవాది మంగీలాల్ నాయక్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 86 ప్రకారం గిరిజనులకు 5 శాతం మద్యం దుకాణాలను కేటాయించాల్సి ఉందని, అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తు న్నారని మంగీలాల్ నాయక్ కోర్టుకు విన్నవిం చారు. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయా లని, లేకపోతే జీవోను రద్దు చేయాల్సి వస్తుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యా నించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.



సమావేశంలో అభివాదం చేస్తున్న వివిధ రాష్ట్రాల రైతుసంఘం నేతలు

# ప్రధాని రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతు సంఘాల నేతల డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: నల్ల చట్టాలను రద్దుచేస్తూ ప్రధాని నరేంద్రమోడీ రైతులకు ఇచ్చిన కనీస మద్దతు ధర, ఇతర హామీలను తక్షణమే నెరవేర్చాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిం చారు. తెలంగాణ టర్మరిక్ ఫార్మర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు కె.ఎన్.నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా రైతు సంఘాల నేతలు శాంతి కుమార్, జగ్జీత్‌సింగ్ దలేవాల్, లక్ష్మీందర్‌సింగ్, కె.వి.బిజ్జు, అభిమాను కోర్, సచిన్‌మల్హోత్రా తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్రం తీసువచ్చిన నల్లచట్టాల రద్దుకోసం రోజుల తరబడి సాగిన ఉద్యమంతో వెనక్కి తగ్గిన కేంద్రం చట్టాలను రద్దు చేసిందని అన్నారు. ఆ సమయంలో రైతులకు కనీస మద్ధతుధర తప్పకుండా కల్పిస్తామని, ఇతర సమస్యలను సైతం పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారన్నారు. అప్పటినుంచి ప్రధాని మాటలు హామీగానే మిలిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో అసువులు బాసిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలల్లో రైతు కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్‌కార్డుల జారీకి ఖరారుకాని విధివిధానాలు

- జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజాపాలనపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్ష

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త:రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారికి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజాపాలన నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో 150 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజాపాలనలో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేస్తామన్నారు. రేషన్ కార్డులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కొత్తవి చేర్చడం, పాతవి తీసేయడం జరగలేదన్నారు. కొత్త రేషన్ కార్డుల జారికి విధి విధానాలు ఇంకా ఖరారు కాలేదన్నారు. లబ్దిదారుల ఎంపికకు నిబంధనలు రూపొందించాల్సి ఉందన్నారు. ఆశావాహుల డేటా సేకరణ కోసమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఇప్పటికే ఫించన్ తీసుకుంటున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరురి చేస్తామన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు 25వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని మంత్రి పొన్నాం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో హైదరాబాద్ నగర కాంగ్రెస్ నాయకులతో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ అయిన మంత్రి రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు హనుమంతరావు, అంజన్‌కుమార్‌యాదవ్‌తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. అన్ని పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 28వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ కేడర్ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ప్రభుత్వం 28వ తేదిన వచ్చే నెల 6వ తేది వరకు ప్రజాపాలన కారన్యరకమాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పనిచేయాలన్నారు.

# యాక్సెస్ బ్యాంకులో ఇంటి దొంగలు

## సత్తుపల్లిలో రూ. 1 కోటి లూటీ..

## నలుగురిపై కేసు నమోదు

సత్తుపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త: ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాల్సి న సిబ్బందే చేతివాటం ప్రదర్శించి వినియోగదారుల ఖాతా నుండి కోటి రూపాయల మేర లూటీ చేసిన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని యాక్సెస్ బ్యాంకులో వెలుగు చూసింది. స్థానిక సిఐ జె.మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌విఆర్ కాంప్లెక్స్‌లోని యాక్సెస్ బ్యాంకులో వినియోగ దారులు డిపాజిట్ల రూపేణా కరంట్ ఎకౌంట్స్, ఓడీల రూనేణా, జనరల్ అకౌంట్స్ రూపేణా జమ చేసుకున్న డబ్బులపై బ్యాంకు సిబ్బంది కన్నేసి వీరి పేర్లతోపాటు ఓ ఉద్యోగి భార్య ఎకౌంట్‌లోకి లక్షలాది రూపాయల నిధులు ట్రాన్స్ ఫర్ చేసి ఖాజేశారని ఆ బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. నిధుల స్వాహా జరిగి నెల అవుతున్నా వినియోగదారులు బ్యాంకులో తెలుసుకునే వరకు వారు ఎవరికీ చెప్పకపోయేటప్పటికి బ్యాంకు అధికారులను బాధితులు నిలదీశారు. దాంతో వినియోగ దారులలో భయం, ఆందోళన నెలకొంది.

### మేనేజర్ ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

వినియోగదారులు వివిధ ఎకౌంట్ల పేరుతో దాసుకున్న డబ్బులను అక్రమంగా డ్రా చేసుకున్నారని, యాక్సెస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ మేనేజర్ ప్రశాంత్, అసిస్టెంట్ మేనేజర్ సైదులురెడ్డి, ఈయన భార్య స్వప్న, మరో ఉద్యోగి చెన్నారావు కోటి రూపా యలపైగా డబ్బులు డ్రా చేసి వాడుకున్నారని మేనేజర్ ఫిర్యాదు చేశారు. దాంతో నలుగురిపై 409, 420, 468, 471 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు తెలిపారు.

# మాజీ ప్రియుడిపై 'గంజాయి' కుట్ర

## కేసులో ఇరికించేందుకు యువతి పన్నాగం

## చివరికి పోలీసులకు చిక్కిన నిందితులు

హైదరాబాద్, డిసెంబరు 26, ప్రభాతవార్త: మాజీ ప్రియుడిని గంజాయి కేసులో ఇరికించి జైలుకు పంపించేందుకు ఓ యువతి పన్నిన పన్నాగం పోలీసులను నివ్వెరపోయేలా చేసింది. హైద రాబాద్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనలో అసలు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..రహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న రింకీ.. అమీర్‌పేట్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నది. సరూర్‌నగర్‌కు చెందిన శ్రవణ్ కూడా అదే ప్రాంతంలో పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఆ తర్వాత శ్రవణ్ ఆమెను దూరం పెడుతూ వచ్చాడు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న రింకీ ఎలాగైనా అతడిని జైలుకు పంపి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకుంది. పథకం ప్రకారం ..తన స్నేహితులతో కలిసి మంగళహాట్‌లో రూ.4వేలకు 40గ్రాముల గంజాయి కొనుగోలు చేసింది. 8 గ్రాములు చొప్పున 5 ప్యాకెట్లు తయారుచేసి తన వద్ద పెట్టుకుంది. తన స్నేహితులతో శ్రవణ్‌కు ఫోన్ చేయించి.. అమీర్‌పేట సమీపంలోని ఓ పార్క్ వద్దకు రప్పించింది.

ఆ తర్వాత రింకీ, ఆమె స్నేహితులు శ్రవణ్‌తో కలిసి జూబ్లీహిల్స్‌లోని ఓ పబ్‌కు వెళ్లారు. అందరూ పబ్‌లో ఉన్న సమయంలో రింకీ..తనకు తెలిసిన ఓ కానిస్టేబుల్‌కు ఫోన్‌చేసి..శ్రవణ్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారు. ఫలానా నంబర్ కారులో గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని చెప్పింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారును తనిఖీ చేయగా గంజాయి పొట్లాలు లభ్యమ య్యాయి. వెంటనే శ్రవణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. కారు నాది కాదు.. వేరేవాళ్ల కారులో వచ్చానని చెప్పాడు. దీంతో కారులో వచ్చిన వారందరినీ పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో అసలు విషయం వెలుగు చూసిం ది. తనను దూరం పెట్టాడనే కక్షతోనే మాజీ ప్రియుడు శ్రవణ్‌పై రింకీనే ఇదంతా చేసిందని పోలీసులు తేల్చారు. ఈ కేసులో రింకీతోపాటు ఆమెకు సహకరించిన మరో ఆరురురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# రేపటి నుంచి కాకతీయ వర్సిటీలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్

- విసి ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కెయు, డిసెంబరు 26 ప్రభాతవార్త : ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ 82వ సదస్సు కు కేయూ వేదిక అవుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ వెల్లడించారు. ఈనెల 28నుంచి 30వ తేదీ వరకు కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సందర్భంగా విశ్వవిద్యాలయ సనెట్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ భారతదేశంలోనే కాదు దక్షిణ ఆసియాలోని వృత్తిపరమైన చరిత్రకారుల అతిపెద్ద సంస్థ అని వెల్లడించారు. భారత ఉపఖండంలో 35వేల మంది చరిత్రకారులు, చరిత్ర బోధకులు సభ్యులుగా కలిగి ఉన్న సంస్థ నిర్వహించు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు 30సంవత్సరాల తరువాత కాకతీయ విశ్వవిద్యాలయ వేదిక అవుతుందన్నారు.

గతంలో 1993లో తెలంగాణ సిద్ధాంత కర్త డాక్టర్ కె.జయశంకర్ వైస్ ఛాన్సలర్‌గా, చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య బొబ్బిలి విభాగ అధిపతిగా ఉన్నప్పుడు నిర్వహించడం జరిగిందని ఆచార్య రమేష్ తెలిపారు. మూడురోజులు మొత్తం ఆరు సెషన్‌లలో ప్రాచీన భారతదేశం, మధ్యయుగ భారతదేశం, ఆధునిక బారతదేశం, భారతదేశం ఇతర దేశాల చరినరతతోపాటు అర్కియలజి, సమకాలిన భారత చరిత్రపై సెషన్‌లు ఉంటాయని, వీటితోపాటు రెండు ప్రత్యేక ఉపన్యాసాలు ఆచార్య ఎస్‌సి మిశ్రా మెమోరియల్ లెక్చర్, సనాతన హ్యూమనిజం అనే అంశాలపై, ఒక సింపోసియం రీజియన్ అండ్ ఐడియాలజి ఇన్ ఇండియన్ 'హిస్టరీ' అనే అంశంతో అదేవిధంగా సమాంతర సెషన్‌లు 'రీకన్‌స్ట్రక్టింగ్ ఇండియన్ ఎకనామిక్ హిస్టరీ', డెక్కన్ పాస్ట్ అండ్ ప్రజంట్', 'డెలైట్ హిస్టరీ'పై జరుగుతాయని, మొత్తం 1030 పరిశోధన పత్రాలు సమర్పించ బడుతాయని వెల్లడించారు. ఇండియన్ హిస్టరి కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆచార్య సయ్యద్ అలీ నదీం రేజవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జవరహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య ఆదిత్య ముఖర్జీ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని, చరిత్ర జీవిత సాఫల్య పురస్కారం ఆచార్య రామచంద్రగుహకు అందచేస్తామని, ఆయనకు రూ.50వేల నగదు బహుమతి కూడా అందుతుందని, ఉత్తమ పుస్తకానికి ఇచ్చే అవార్డు ఆచార్య కె.ఎం. శ్రీ



మాలికి అవార్డుతోపాటు నగదు బహుమతి రూ.50వేలు అందచేస్తామని, వివిధ రకాల చరిత్ర పుస్తకాలలో మరో ఆరు అవార్డులకు అందచేస్తామని, 2022లో చెన్నై మద్రాస్, క్రిస్టియన్ కళాశాలలో చివరి సెషన్‌లో సమర్పించిన 11మంది యువ పరిశోధకుల పరిశోధన పాత్రలకు అవార్డులు, బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు.

28వ తేదీన వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన జరుగు ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ విశ్రాంత ఆచార్యులు న్యూఢిల్లీ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం, లైబ్రరీ పూర్వపు సంచాలకులు డాక్టర్ మ్రిదుల ముఖర్జీ విచ్చేస్తారని, అతిథులుగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ఆదిత్య ముఖర్జీ, కార్యదర్శి ఆచార్య ఎస్ఎఎన్ రేజవి, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ పాల్గొంటారని, 30వ తేదీన జరుగు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క విచ్చేసానతరని ఆచార్య రమేష్ తెలిపారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్, విశ్రాంత చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్.శ్రీనాథ్ పాల్గొన్నారు.




BIG SAVINGS

ALTO K10 ₹64 000*
CELERIO ₹64 000*
S-PRESSO ₹59 000*
SWIFT ₹54 000*
WAGONR ₹64 000*

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO SWIFT WAGONR CELERIO

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

*Black glass on the vehicle is due to lighting effect.*

**ARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31ST December 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14